https://teluguislam.net

5 تفهيم السنة

كتاب الجنائز

# ఇస్లాంలో జనాజా ఆదేశాలు


సంకలనం

ముహమ్మద్ ఇఖ్బాల్ కైలానీ

అనువాదం

అబ్దుల్ బాసిత్ ఉమరి



హదీస్ పబ్లికేషన్స్

హైదరాబాద్.



Al-Ather Islamic Center
Purani Haveli Hyderabad-2.
Tel No:+91-40-32901219
E.mail al-athercenter@g-mail.com

https://teluguislam.net

**Islam loo Janaja Aadesalu**

**JANAJA' ka Bayan (Telugu)** كتاب الجنائز


Written by : Muhammad Iqbal Kailani

Translated by : Abdul Basit Umari

Edited by : Hafiz Md. Abdul Rawoof Umari


All Rights Reserved with Publishers


First Edition : February, 1987

Second Edition : September, 2009

Copies : 3000

Price : 30/-

Published by

**HADITH PUBLICATIONS**

S. Abdul Wahid

H.No. 8-4-549/314,Netaji Nagar, Erragadda,

Hyderabad-18. A.P. India Cell : 9908083615


***Copies can be had from*** పుస్తకాలు లభించు చిరునామాలు.


**AZIZUR RAHMAN YUNUS**
S/o.H.MD. ABDUR RAWOOF UMARI
Door No. 80/11-129E-17,
Abbas Nagar,
Kurnool - 518 002 (A.P)
Cell : 9849492445, 9490905549

**NIZAM MOHIUDDIN**
H.No. 51-987 A, Plot No. 17,
SBI Colony, Near Water Works,
Kurnool-518 003 (A.P.)
Phone : 251525

**SYED NOOR**
Al-Ahsaa, Al-Afoo, K.S.A.
Phone : 00966-507947212

**DECCAN TRADERS**
Moghalpura, Near Water Tank,
Hyderabad

**MD. ABDUL MASTAN**
H.No.19-428/30, Z.P. Colony,
Chilakalapudi, Machilipatnam
Krishna Dist. - 521 002
Phone : 08672-250027

**G.K. COMMUNICATIONS**
K.G. Road, Nandikotkur,
Kurnool Dist.
Cell : 9440014224, 9885955981

**HAFIZ MD FAROOQ** Madani
Islamic Guidance Centre,
P.O. Box No. 2843, Hail, KSA
Tel. No. : 00966502985504

**MOHAMMED ALI & SONS**
Bus Stand Road, Nandyal
Kurnool Dist.

https://teluguislam.net

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | తొలిపలుకులు | 4 |
| 2. | ఉపోద్ఘాతము | 11 |
| 3. | హదీస్ వివరాల సంక్షిప్త బోధన | 14 |
| 4. | పారిభాషిక పదాలు | 16 |
| 5. | అనారోగ్యం-రోగుల పరామర్శ | 18 |
| 6. | మరణం-మృతులు | 28 |
| 7. | అనుశోకము - ఊరడింపు | 36 |
| 8. | శవశుభ్రత (శవానికి స్నానం చేయించుట) | 39 |
| 9. | శవ వస్త్రధారణ (కఫన్) | 42 |
| 10. | శవపేటిక (జనాజా) | 45 |
| 11. | నమాజే జనాజా (మృతునికై నమాజ్ ద్వార ప్రార్థించుట) | 48 |
| 12. | ఖనన సంస్కారాలు (దఫన్) | 54 |
| 13. | సమాధులను సందర్శించుట | 62 |
| 14. | ప్రవక్తగారి సమాధిని సందర్శించటం గురించి పేర్కొనబడె కొన్ని బలహీన అసత్య కల్పిత వచనాలు | 74 |
| 15. | మృతులకు పుణ్యం కలగటానికై సత్కార్యాలు చేయుట | 78 |

https://teluguislam.net



بسم الله الرحمن الرحيم

# ముందుమాట

మానవ జీవితంలో జనన మరణాలు అతిప్రాముఖ్యత వహిస్తాయి జననం కంటే మరణం యొక్క ప్రభావం జ్ఞాపకంగా మరియు కాస్త శాశ్వితంగా ఉంటుంది. మరణానికి ముందే, అనారోగ్యస్థితిలోనే బహుదైవారాధక ఆచారాలు, ఇస్లాం వ్యతిరేకకల్పిత కార్యాలు ఆరంభమై మరణం తర్వాత కూడా అవి జరుగుతూనే ఉంటాయి. కాస్త గమనించండి! మానవుడు మరణ శయ్యపై నున్నప్పుడు ఇంటి వారందరూ ఒక వింతైన మానసికాందోళనకు లోనవుతూ ఉంటారు. పరామర్శకుల నిరాశ విధి నిర్ణయం ముందు మానవుని నిస్సహాయతే, తన భార్యా బిడ్డలకు శాశ్వితంగా వీడ్కోలు పలకాలనే వెనుకాడుతుంటారు రోగి కూడా ఈ లోకాన్ని విడనాడి పోవడానికి సిద్ధంకాజాలడు. ఈ ఆశనిరాశల పెనుగులాటలో అటు సంబంధితులు, ఇటు రోగి ప్రాణరక్షణకై డాక్టర్లు హకీములు, జోగులు, పీర్లు సాధువులు జ్ఞానులు, అజ్ఞానులు తెలిపిన సర్వ ప్రయత్నాలు చేయటానికి సిద్ధంగా ఉంటారు. ఇటువంటి మరణ భయంకర సమయంలో షైతాన్ మానవుని వద్దకు చేరుకుని షిర్క్ బిద్అత్‌లు చేయమని ప్రోత్సహిస్తుంటాడు. అనగా షిర్క్‌తో కూడిన మంత్రాల వల్లింపులు తావీదులు, ముడివేసిన దారాలు, సమాధుల ద్వారా స్వస్థత కోరటం, సమాధులపై దారాలు కట్టడం, మృతసజ్జల పేర మొక్కుబడులు చేయటం అర్చనలు, చేయటం, జంతువులను బలిచేయటం, ఈ చెడు కార్యాలపై విశ్వాస బలహీనులు, చెడు నమ్మకాలుగల ముస్లింలు అధిక్యులు అతితేలికగా అమలు చేస్తారు.

మరణం తర్వాత మృతుని బంధువులను పరామర్శించటం ఉంటుంది. తమ వ్యక్తిని కోల్పోయిన ఆవేదనా విచారాల వల్ల మానవుని మనోభావాలు కట్టలు తెంచుకుంటాయి. అతడు తన ఆలోచనాశక్తి కోల్పోతాడు. ఇటువంటి పరీక్షసమయంలో కూడా షైతాన్ మానవుని మతాన్ని, విశ్వాసాన్ని నాశనం చేయప్రయత్నిస్తాడు. బంధుమిత్రులు సత్కార్యాలు చేయకుండా దుష్టాచారాలు చేయ ప్రోత్సహిస్తాడు. అనగా ఏడ్చి బొబ్బలు పెట్టడం, తలబాదుకోవటం, జుట్టుపీక్కోవటం, బట్టలుచింపుకోవటం, ఒళ్ళు గాయంచేసుకోవటం, నల్లని దుస్తులు ధరించటం, చేస్తుంటారు. అలాగే మృతులస్మరణ బంధువుల పరామర్శల పేర ప్రత్యేక సమావేశాలేర్పాటు చేయటం వంటి అజ్ఞానాచారాలననుసరిస్తుంటారు.

తర్వాతి కార్యక్రమం "ఈసాలెసవాబ్" అనగా మృతులపేర పుణ్యకార్యాలు చేసి పంపటం. ప్రతి ముస్లిం పురుషుడైన స్త్రీయైనా అజ్ఞానియైన తప్పక విశ్వసించేదేమిటంటె ప్రతిమానవుడు తన మరణం తర్వాత తన కార్యాల ప్రకారం సత్ఫలం లేదా దుష్ఫలం తప్పక పొందుతాడు. కావున ప్రతి మానవుడు మరణించిన తన బంధువులకు ఎలాగైన పుణ్యం చేకూర్చుట తప్పని సరియని భావిస్తాడు. అనేక ముస్లింలు తమసమాజంలో చూస్తున్న "ఈసాలె సవాబ్" విధానాలు నిజమేనని భావించి వాటి ప్రకారం ఆచరిస్తుంటారు ఉదా: మృతునిపై ఫాతిహాఖుల్‌హు అల్లాహు అహద్, సువ్వం (మూడురోజుల 'జియారత్' ఆచారం వ్యక్తం చేసినట్లు తమ బాధ్యత తీరిపోయినట్లు. కనీసం ఒక సంవత్సరం వరకు తమ భాధ్యత పూర్తయినట్లు భావించి సంతృప్తి పడుతుంటారు.

https://teluguislam.net



చివరిభాగం : సమాధుల సందర్శన సమాధులపై, గోరీలు, గోపురాలు, నిర్మించటం, ఉర్సులు, జాతరలు, తీర్థాలు దీపాలు, పూలదుప్పట్లు పరచటం, సమాధులకు స్నానం చేయించటం, సమాధుల వద్ద గౌరవభావంతో చేతులు కట్టుకొని నిలబడటం, వాటి ఎదురుగా వంగటం, సాష్టాంగం చేయటం, సమాధులను, గోరీలని ముద్దు పెట్టుకోవటం, సమాధులకు ప్రదక్షిణ చేయటం, సమాధుల వద్ద ఖుర్‌ఆన్ పఠించటం, నమాజ్ ఆచరించటం, సమాధుల్లోని మృతుల ఎదుట తమ బాధలు, కష్టాలు, చెప్పుకోవటం, ఇవన్ని నిరాధార నిషిద్ధ కార్యాలు. కావున అనేక ముస్లింలు ఆ తప్పుడు పనులను పుణ్యకార్యాలనుకొని పాటిస్తున్నారు.

సమాధుల సందర్శనావిభాగంలో ఒక విచారకరమైన వాస్తవం పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రంలో లాహోరి ప్రాంతాన ఒకగోరి వద్ద ప్రతియేడు హజ్ జరుగుతుంది. దాని ప్రదక్షిణ తరువాత జంతుబలి (ఖుర్బాని) కూడ జరుగుతుంది. పాకిస్తాన్ ప్రభుత్వం దాన్ని నిషేధించింది గాని ఆ మూర్ఖపు పనుల రక్షకులు, ప్రోత్సాహకులు న్యాయస్థానంలో రిట్ దాఖల్ చేశారు.

ఇస్లాం మతం పేరిట స్థాపించబడిన ఇస్లామియా ప్రజాస్వామ్యరాజ్యం పాకిస్తాన్‌లో ఇటువంటి మరొక పాపకార్యంకూడ జరుగుతుంది. సాహివాల్ జిల్లా పాక్‌పటన్ పట్టణంలో ఒక సత్పురుషుని సమాధి వుంది. దానిపై గోరితో పాటు దాని సమీపాన స్వర్గద్వారం పేరిట ఒక ద్వారం కూడ నిర్మించబడింది. అదిప్రతియేటా సందర్శకులకై తెరువబడుతుంది. మరొకవైపు స్వర్గప్రవేశ హామీలివ్వ బడుతుంటాయి. సామాన్యులేకాక మంత్రులు అధికారులు కూడా అంధత్వంతో ఆ ద్వారం గుండ నడిచి దానివల్ల స్వయంగా అల్లాహ్ యొక్క స్వర్గం లభించినదని విశ్వసిస్తూ తమ విశ్వాసం, నమ్మకం, ధనం సర్వం పోగొట్టుకుంటున్నారు.

మరొక బాధాకర విషయం: ఏ సజ్జనులైతే తమ జీవితాంతం సద్బోధనలు చేస్తూ, ఇస్లాం ఆదేశాల ప్రకారం జీవితం గడపమని తెలుపుతూ ప్రజలకు మానాభిమానాలు సౌశీల్యత సద్ప్రవర్తనము నేర్పినారో ఆ సజ్జనుల సమాధులను, గోరీలనే మత్తు ఫానీయాల వ్యాపార కేంద్రాలు, సిగ్గులేని అవమానకర పాపకార్యాల మూల ప్రదేశాలుగా తయారు చేశారు. సమాధులు (మజార్లు) గోరీలు దొంగభక్తుల మఠాలు (ఖాన్ ఖాహ్), వాటియందు జరిగే దుష్టకార్యాల గురించి వింటుంటే బాధతో గుండె పిండినట్లవుతుంది. ప్రజలందరూ తమ కళ్ళతో చూస్తున్నారు, చెవులతో వింటున్నారు, కాని విశ్వాస బలహీనత, భక్తిరాహిత్యం వల్ల పుణ్యం పురుషార్థం పేరుతో ఆ ప్రాంతాలను విడువలేకున్నారు.

పాఠకులారా కాస్త గమనించండి: జనాజా గురించి మత సిద్ధాంతాల్లో మతం పేరిట ప్రారంభమైన దురాచారాలు కల్పిత పాడుకార్యాలు, షిర్క్‌తో కూడిన పనులన్ని కలిసి చిన్నచిన్న సందులు రాజమార్గమైనట్లు – షిర్క్‌ను తయారుచేశాయి. మతం పేరిట జర్గుతున్న షిర్క్ బిద్అత్ కార్యాలు తొంభైశాతం జనాజా గురించిన సిద్ధాంతాలకు సంబంధించినవే లేవని పలికిన అతిశయోక్తి కాజాలదు.

షిర్క్‌ని గూర్చి ఖండించే అనేక వాక్యాలు ఖుర్‌ఆన్‌లో, అనేక ప్రవచనాలు హదీసులో ఉన్నాయి. వాటిలో కొన్ని పేర్కొనబడుచున్నవి.

https://teluguislam.net



﴿ أَنَّهُ مَنْ يُشْرِكْ بِاللهِ فَقَدْ حَرَّمَ اللهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَأْوَاهُ النَّارُ ﴾ (٥:٧٢)

1. ఎవరైతే అల్లహ్‌కు సాటి కల్పిస్తాడో అల్లాహ్ అతనికై స్వర్గాన్ని నిషేధించాడు. నరకాగ్ని గుండమే అతని స్థిరనివాసం. 5-72

﴿ إِنَّ اللهَ لَا يَغْفِرُ أَنْ يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ ذَالِكَ لِمَنْ يَشَاءُ ﴾ (٤:١٦)

2. అల్లాహ్ షిర్క్‌ను ఏనాడు క్షమించడు అదికాక ఏపాపం గురించైన యెవరినైన క్షమించాలనుకుంటే క్షమిస్తాడు. 4-16

﴿ لَئِنْ أَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُونَنَّ مِنَ الْخَاسِرِينَ ﴾ (٣٩:٦٥)

3. ఓ ప్రవక్తా! తమరు గనుక షిర్క్ చేస్తే బహుదైవారాధన చేస్తే తమరు స్వర్గం నష్టపోగలరు. 29-65

﴿ فَلَا تَدْعُ مَعَ اللهِ إِلَهًا آخَرَ فَتَكُونَ مِنَ الْمُعَذَّبِينَ ﴾ (٢٦:٢١٣)

4. ఓ ప్రవక్తా! అల్లాహ్‌తోపాటు వేరే ఎవరిని ఆరాధించకండి, లేదా భయంకర శిక్షకు గురికాగలరు. 26-213

﴿ مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِينَ آمَنُوا أَنْ يَسْتَغْفِرُوا لِلْمُشْرِكِينَ وَلَوْ كَانُوا أُولِي قُرْبَى مِنْ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمْ أَنَّهُمْ أَصْحَابُ الْجَحِيمِ ﴾ (٩:١١٣)

5. ముష్రిక్‌లు (బహుదైవోపాసకులు) నరకవాసులవుతారని తెలిసిన పిమ్మట - వారెంత దగ్గరిబంధువులైనా సరే - వారికొరకు క్షమాపణ కోరుకొమనిన ప్రవక్త కోరలేదు. ఇతరవాసులకూ లేదు. 9-113

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : قَالَ رَسُولُ اللهِ ﷺ اِجْتَنِبُوا السَّبْعَ الْمُوبِقَاتِ قَالُوا يَارَسُولَ اللهِ وَمَا هُنَّ ؟ قَالَ أَلشِّرْكُ بِاللهِ وَالسِّحْرُ وَقَتْلُ النَّفْسِ الَّتِي حَرَّمَ اللهُ إِلَّا بِالْحَقِّ وَأَكْلُ الرِّبَوا وَأَكْلُ مَالِ الْيَتِيمِ وَالتَّوَلِّي يَوْمَ الزَّحْفِ وَقَذْفُ الْمُحْصَنَاتِ الْمُؤْمِنَاتِ الْغَافِلَاتِ .

6. సత్యస్వచ్ఛ హదీసు గ్రంధాలైన బుఖారి మరియు ముస్లింలో పేర్కొనబడిన హదీసు గమనించండి.

హజరత్ అబుహురైరా (రఅ) ఇలాతెలిపారు ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా హెచ్చరించారు. ఏడు వినాశకారులకు దూరంగా ఉండడం. ఆ ఏడు ఏమిటని అనుచరులు ప్రశ్నించగా ఇలా జవాబిచ్చారు. 1. షిర్క్ (బహుదైవారాధన) - అల్లాహ్‌కు సాటి కల్పించుట. 2. గారడి కట్టుబోతు పనులు. 3. కారణమానవ హత్య. 4. వడ్డీసొమ్ము తినటం. 5. అనాథుల సొమ్ము తినటం. 6. ధర్మయుద్ధంలో వెనుతిరగటం (పారిపోవటం). 7. విశ్వాసులు పవిత్రులు అమాయకులైన స్త్రీలపై అపనిందలు మోపటం.

7. ముస్నద్అహ్మద్ అనుగ్రంధంలో హజరత్ మాఆజ్ ؓ గారి ఉల్లేఖన ఇలాఉంది. ప్రవక్తగారు నాకిలా బోధించారు. నిన్నెవరైన బలవంతపెట్టిన, చంపిన, కాల్చినా సరే నీవు మాత్రం అల్లాహ్‌కు సాటి కల్పించకు.

https://teluguislam.net



పైన పేర్కొన్న అల్లాహ్ హక్కులు మరియు ప్రవక్తగారి (ﷺ) ప్రవచనాలవల్ల తెలిసేదేమిటంటే షిర్క్ క్షమించరాని నేరం ముష్రిక్‌లకు స్వర్గం నిషేధమని, నరకాగ్ని గుండమే వారి స్థిర నివాసమని అల్లాహ్ ముందు హెచ్చరించాడు. షిర్క్‌ని ఖండిస్తూ పేర్కొన్న కఠిన హెచ్చరిక వేరే యేఇతర పాపం నేరం గురించి పేర్కొనలేదు. స్వయంగా ప్రవక్తకే (ﷺ) ఇలా తెలుపబడింది: ఓ ప్రవక్తా తమరు గనక షిర్క్ చేస్తే తమరి సత్కార్యాలన్నీ వృధాఅయిపోయి మరియు మాడిన శిక్ష నుండి తప్పించుకోలేరు. అంతేకాక ముష్రిక్‌లపై క్షమాపణ వేడుకోరాదని తన ప్రవక్తను మరి ఇతర ముస్లింలను హెచ్చరించాడు.ప్రవక్త ముహమ్మద్ (ﷺ) గారు మానవుని ఇహపర లోకాల్లో సర్వనాశనం చేసేవాటిలో షిర్క్‌ను మొట్టమొదట పేర్కొన్నారు. అలాగే తన అనుచరునికిలా హితబోధ చేశారు: నిన్నెవరైన చంపబోయిన లేదా కాల్చబూనిన దాని సమీపించుకోగాని షిర్క్ మాత్రం చేయకు.

ప్రవక్తగారు (ﷺ) తమ ఆదర్శ జీవితంలో షిర్క్ గురించి ఎవరికీ ఏనాడూ అణువంత కూడ అవకాశమివ్వలేదు. స్వయంగా ప్రవక్తగారు మరియు ఆయన అనుచరులు అత్యంత బాధాకర పరిస్థితుల్లో ఉన్నపుడు అప్పటి ముష్రిక్‌లు ఆయనకు రాచరికం అప్పగిస్తామని ముందుకొచ్చినప్పుడు షిర్క్ సిద్ధాంతాలపై నెలకొల్పబడియున్న అరాచకాన్ని ఆయన కాలదన్నారు. ఆయన షిర్క్ సుముఖంగా ఉంటే అంత పెద్ద రాజ్యం ఆయన హస్తగతం అయ్యేది. కాని ఆయన నిరాకరించారు. పిదప అనేక ప్రతిఘటనలు మరి దీర్ఘకాల ఓర్పు సహనాల అవిరామ కృషి తర్వాత రసూలుల్లాహ్ (ﷺ) గారు తౌహీద్ ఆధారంగా స్వచ్ఛమైన ఇస్లాం పరిపాలన స్థాపించారు దాని తర్వాత ఆయన పూర్తి అధికారంతో హజరత్‌అలీగారినిలా ఆదేశిస్తూ ఇస్లామీయ రాజ్యాన్ని సరిదిద్దటానికి పంపారు. ఎక్కడైనాసరే చిత్రపటం కనబడితే దాన్ని చెరిపి వేయుము. విగ్రహాలు లేదా ప్రతిమలుంటే వాటిని విరగ్గొట్టుము. ఎక్కడైనా ఎత్తైన సమాధులు కనబడితే దాన్ని పగలగొట్టి భూమికి సమానంగా చేయుము.

మక్కా నగరంలో ఉన్నప్పుడు ముష్రిక్‌లు ఆయన సమక్షాన సంధి కోరి ఇలా పలికారు. "ఒకయేడు మీరు మా విగ్రహాలను పూజించండి. మరొకయేడు మేము మీ ఆరాధ్యుడైన అల్లహ్‌ను, పూజిస్తాము". దానిపై అల్లహ్ ఇల ఖండితం, స్పష్టంగా ప్రకటించమని తన ప్రవక్తనాదేశించాడు.

﴿ قُلْ يَا أَيُّهَا الْكَافِرُونَ ۝ لَا أَعْبُدُ مَا تَعْبُدُونَ ۝ وَلَا أَنْتُمْ عَابِدُونَ مَا أَعْبُدُ ۝ وَلَا أَنَا عَابِدٌ مَا عَبَدْتُمْ ۝ وَلَا أَنْتُمْ عَابِدُونَ مَا أَعْبُدُ ۝ لَكُمْ دِينُكُمْ وَلِيَ دِينِ ۝ ﴾

ఓతాహీద్ (ఏకదైవారాధన) తిరస్కారులారా! మీరు ఆరాధించే వాటిని నేను అరాధించను. నేను ఆరాధించే అల్లాహ్‌ను మీరు ఆరాధించరు. మీరు అరాధించిన వాటిని నేను ఆరాధించను. నేను ఆరాధించే అల్లాహ్‌ను మీరు ఆరాధించరు. మీ మతం మీది. నా మతం నాది. (సూరకాఫిరూన్)

హిజ్రీ 9వ శకాన తాయిఫ్ నగరం నుండి బనుసఖీఫ్ వంశం వారు ఇస్లాం స్వీకారానికై ప్రవక్తగారి సమక్షంలో హాజరై ఇలా పలికారు. "మా ఆరాధ్య విగ్రహం - మా కోరికలు తీర్చేవి మమ్ము రక్షించేదియైన "లాత్‌ను విరగ్గొట్టపోతే మేము ఇస్లాం స్వీకరిస్తాము." కాని ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు వారి నిబంధనకంగీకరించలేదు. చివరకు వారు ఇస్లాం స్వీకరించారు. వారి తిరుగు ప్రయాణంలో వారివెంట అబుసుఫ్యాన్ మరియు మొగీరాను పంపుతూ ఇలా

https://teluguislam.net



ఆదేశించారు. "మొట్టమొదట ఆ విగ్రహాన్ని విరగ్గొట్టి రండి." ప్రవక్తగారి ప్రతినిధులు తాయిఫ్ చేరుకున్నారు. విశ్వాస లేమికి, భక్తిరాహిత్యానికి లోనై జాబితాలు గడిపిన ప్రజలు ముసలివారు స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ ఆ విగ్రహాన్ని విరగొట్టి వారిని ఆ విగ్రహం యెలా శిక్షిస్తుందో చూద్దామని గుమిగూడారు. ఒకనాడు పూజింపబడిన మ్రొక్కుబడిన ఆ విగ్రహము వహద్ (ఏక దైవోపాసకుల) దెబ్బలకు తునాతునకలైంది. ఏమిటీ వింత యనుకుంటూ ప్రేక్షకులంతా దిగ్భ్రమ చెందారు. తౌహీద్ ప్రచార ప్రతినిధులు తమ బాధ్యత నెరవేర్చి తిరిగి ప్రవక్తగారి సమక్షానికి ప్రశాంతంగా చేరుకున్నారు. ఇస్లాంతో మూలాధారమైన విశ్వాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. సత్ఫల దుష్ఫలాలు విశ్వాసంపైనే ఆధారపడి ఉంటాయి. విశ్వాసం షిర్క్ బిద్అత్‌ల కల్తి లేకుండా పరిశుద్ధంగా ఉంటే ఇతర కార్యాల్లోని తప్పులు పొరపాట్లు క్షమింపబడతాయి. కాని విశ్వాసంతో పాటు షిర్క్ బిద్అత్‌లు కూడా ఉంటే పర్వతాలను మించిన పుణ్యకార్యాలు కూడా పనికిరావు.

ఎంత విచారకర విషయం! స్వయంగా మన సమాజంలో అనేకమంది ముస్లింలు అజ్ఞానం వల్ల, తప్పుడు మార్గదర్శనం వల్ల షిర్క్ కార్యాలు చేస్తు అవి పుణ్యకార్యాలని భావిస్తున్నారు. మరికొందరు సమాజ సాంప్రదాయాలు తాతముత్తాతల అంధానుకరణ మరియు వంజాచారాల భారీ సంకెళ్ళలో ఇరుక్కుని నిస్సహాయులై వాటినాచరిస్తున్నారు. వారి సంకెళ్ళను విరగ్గొట్టాలని చూస్తున్నారు. కానీ వారికి సరియైన మార్గదర్శనం దొరకటం లేదు. వారు అజ్ఞానాంధకారాల నుండి బయటపడాలని కోరుకుంటున్నారు గానీ వారికి సరైన మార్గం కానరావటం లేదు.

ప్రస్తుత ధార్మిక వ్యవస్థలు మరియు కమిటీల పరిస్థితి కూడ అలాగే ఉంది. వాటి నినాదమేమిటంటే ఇస్లాం ప్రచారం చేయాలి. విప్లవం లేవదీయాలి. ఇస్లాం మత వ్యవస్థను స్థాపించాలి. కాని కొన్ని వ్యవస్థలు తమ తప్పుడు విశ్వాసం వల్ల షిర్క్ బిద్అతలో మునిగి ఉన్నాయి. కొన్ని వ్యవస్థలు తమ రాజకీయ ఆలోచనానుసారం షిర్క్ వ్యతిరేక సిద్ధాంతానికి దూరంగా ఉండటమే గొప్పయని భావిస్తున్నాయి. మరికొన్ని వ్యవస్థలు తమ పరస్పర కలహాల వల్ల ఇస్లామీయ వ్యవస్థను స్థాపించే సామర్థ్యాన్ని కోల్పోయాయి. అత్యంత ధర్మ కార్యశూరతతో కృషిచేసి స్వచ్ఛమైన తౌహీద్ వ్యవస్థ ఆధారంగా విప్లవం లేవదీయగల మహావీర సత్పురుషునికై ఈ భూచరిత్ర ఎదురుచూస్తుంది.

ఇటువంటి అత్యవసర పరిస్థితుల్లో ఖుర్‌ఆన్ మరియు హదీసు బోధనా ప్రచారాల ప్రాతినిధ్యం వహించే, షిర్క్ బిద్అత్‌లను అసహ్యించుకుంటూ వాటిని ఖండించే నవయువకులు తమ బాధ్యతలు తెలుసుకోవాలి. తమ జీవితంలోని ప్రతి విషయంలో ఇంటైనా బయటైనా - వ్యక్తిగతమైనా, సామూహికమైన ప్రవక్త మొహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారి ఆదేశాల ప్రకారమే ఆచరిస్తామని ఆయనాచారాలను సర్వత్రా ప్రచారం చేస్తామని గట్టి శపథం చేసుకోవాలి.

https://teluguislam.net



సమాజంలో అలవడిన సాంప్రదాయాలు వంశ పారంపర్యంగా జరుగుతున్న ఆచారాలు, తాతముత్తాతలు ప్రారంభించిన అజ్ఞానపు అలవాట్లు, మతం పేరు చెప్పుకునే తప్పుడు విద్యావేత్తల బిద్అత్‌లు (కల్పిత కార్యాలు), ముస్లిమేతరుల నుండి నేర్చుకున్న తలంపులు - వాటన్నిటి విడనాడి, వాటిని ఖండిస్తామని కూడ గట్టి వాగ్దానం చేసుకోవాలి.

సున్నత్ (ప్రవక్తగారి జీవిత విధానం) అవసరం గురించి బోధనా ప్రచారాలు చేసేవారు కొన్ని ముఖ్యవిషయాలు గుర్తుంచుకోవాలి. మొట్టమొదట యేమిటంటే కొన్నేళ్ళలోనే ఈ కాలం చాలా మారిపోయింది. విద్యా విజ్ఞానాలు, ప్రజల ఆలోచనా శక్తిని, అవగాహన ధోరణిని మార్చివేశాయి. విశాల హృదయత జనించింది. రెండవదేమిటంటే ఇత్తిభాఎసున్నత్ (సున్నత్ అనుసరణ) యొక్క స్థానం అతిశక్తివంతం, అద్వితీయం. ఆధారాలతో నిరూపించబడి అతి తేలికగా బోధపడే వాస్తవం. పక్షపాతం భేదభావం లేని, విద్యా విజ్ఞానాలు గల ప్రతి ముస్లిం సున్నత్ ను వెంటనే స్వీకరించి మనసులో దాని గౌరవం స్థిరపరచుకొని వెంటనే ఆచరణ ప్రారంభిస్తారు. కావున జీవితంలోని ప్రతి విషయంలో ఇత్తెబాయి సున్నత్ యొక్క ప్రచారం పూర్తి శక్తి ధైర్యం నమ్మకంతో అదొక్కటే మతం వాస్తవికతయంటు చేయాలి. ఇదే మత సన్మార్గం. కాని అనేకమంది ఈ యదార్థాన్ని తెలుసుకొనటం లేదు.

మా ఆంధ్ర ప్రచురణ గురించి ఒక ముఖ్య విషయం గుర్తుంచుకోండి. మా పుస్తకాలు ఎవరైనా ఒక ప్రత్యేక ఇమాముగారు లేదామతోద్ధారకులు లేదా ప్రత్యేక గ్రంధకర్త యొక్క పలుకులు అనుసారం వారిని బలపరుస్తూ వ్రాసిన రచనలు కావు. అలాగే అసత్యవాదాలు చేస్తూ, తప్పుడుగా సమాధానపరుస్తూ వ్రాయబడిన తర్కశాస్త్రం, లేదా తత్వశాస్త్ర పుస్తకాలు కూడా కావు. అలాగే కొన్ని ప్రత్యేక సమస్యల పరిష్కారానికై సిద్ధాంతాలనుపయోగించే భౌతిక, గణిత రసానిక శాస్త్రాల పుస్తకాలు కావు. మా పుస్తకాలు ప్రవక్త మొహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) గారి సత్య ప్రవచనాలు. ఆయన సదాచారాలు మరియు ఆయన అనుచరుల సద్వాక్యాలతో కూడిన కూర్పులు మాత్రమే. ఇందు పేర్కొనబడిన హదీసులను చదివి ఒక సామాన్య విద్యావంతుడు కూడ అతి తేలికగా ఇస్లాం ఆదేశాచారాలు అర్ధం చేసుకోగలడు.

ప్రవక్తగారి పవిత్ర ఆదర్శ జీవితం లేదా ఆయన అనుచరుల కాలం వాటి ఆధారంగా ఏదైనా ఆదేశానుచారం నిరూపించబడి ఉంటే దాన్ని 'మస్నూన్' అంటారు. అలా నిరూపించబడని దాన్ని ఘయర్ మస్నూన్ అంటారు.

సర్వ ముస్లింలు మొట్టమొదటి ప్రవక్త గారి పలుకులు మరియు ఆచారాలనే అసలు ప్రమాణాలుగా స్వీకరించాలి. కావున తర్వాత ఆయన అనుచరుల పలుకులు మరియు ఆచరణాలను స్వీకరించాలి. కావున ఆ రెంటి తరువాత కాలంలో విరుద్ధ వివిధ ఆదేశసూత్రాలు, సమస్యలు వాదోపవాదాలు మా పుస్తకంలో పేర్కొనలేదు. పాఠకుల సౌలభ్య నిమిత్తం ఈ పుస్తకంలో ప్రతి ఆదేశాచారాల విభాగం తర్వాత వాటికి సంబంధించిన నిరాధార విషయాలు పేర్కొనబడినవి.

ఈ పుస్తకంలో స్వచ్ఛమైన సత్యప్రవచనాలే పేర్కొనబడినదనటానికి ఒక నిదర్శనం: హజరత్ ఇబ్నె అబ్బాస్ ؓ ఇలా ఉల్లేఖించారు ప్రవక్త మొహమ్మద్ (ﷺ) గారు సమాధులను

https://teluguislam.net



సందర్శించే స్త్రీలను సమాధులపై ఆరాధనాలయాలను నిర్మించే వారిని మరియు సమాధుల వద్ద దీపాలు వెలిగించే వారిని శపించారు. ఇది అతి ప్రసిద్ధిగాంచిన ప్రవచనం. దీన్ని అనేకమంది ముహద్దీసులు స్వీకరించారు.కాని దీని ఉల్లేఖకుల్లో ఒకరి గురించి అనుమానం ఉంది.కాబట్టి దాన్ని,మా పుస్తకంలో పేర్కొనలేదు. అత్యంత స్వచ్ఛమైన నిజప్రవచనాలే పేర్కొనటానికి పూర్తిగా కృషిచేశాము. అయినప్పటికీ ఏదైనా ప్రవచనోల్లేఖనలో ఏమైనా బలహీనతా సందేహముంటే దయచేసి తెలిపితే తర్వాత ముద్రణలో ఆ తప్పు దూరం కాగలదు.

ఈ పుస్తకంలో హదీసుల వివిధ రకాలు వాటి నిర్వచనాలు క్లుప్తంగా ఇవ్వమని కొందరు శ్రేయోభిలాషులు సలహా ఇచ్చారు. అది మంచిదేననిపించింది. దానివల్ల వాటి వివరాలు అతి క్లుప్తంగా ఒకచోట పేర్కొనబడినవి. దానివల్ల అన్ని హదీసుల సర్వ వివరాలు సంపూర్తిగా తెలిసిపోతాయని చెప్పలేము. అయినా మా సంకల్పమేమిటంటే విడివిడి జ్ఞానం మామూలు విషయం కాదు. అదొక మహాసముద్రం, దాని గురించి ప్రతివాడు మాట్లాడలేడు.

ప్రముఖ ముహద్దీస్‌లు (హదీస్ గ్రంథకర్తలు లేదా హదీసుల సంకలనం చేసినవారు) ఎంత జాగ్రత్తతో హదీసులను స్వీకరించేవారో వారి పరిస్థితి చూస్తే తెలుస్తుంది. వారు హదీసుల స్వీకారానికై కొన్ని నిబంధనలు పెట్టారు. హదీస్‌ను పేర్కొనేవారి జ్ఞాపకశక్తి, భక్తి నిజాయితీ సత్యసంధత మరియు విశ్వాసాలను సంపూర్తిగా పరిశీలించి వాటి ప్రకారం వారు పేర్కొనేటప్పుడు హదీసుల రకాలను విభజించారు. హదీస్ పేర్కొనేటప్పుడు వివిధ విధానాల కనుగుణంగా "హద్దసనా" అఖ్ + బరానా" అంబ అనా మొదలగు పదాలుపయోగింపబడినవి, హదీస్ గ్రంధాలకు వాటి సంకలనా విధానానికనువుగా వేర్వేరు పేర్లు పెట్టారు. అటువంటప్పుడు ఒక సామాన్యుడు ప్రతి మాటను హదీస్ అంటూ పేర్కొనటం లేదా స్వచ్ఛమైన స్వీకారాయోగ్యమైన హదీస్‌ను ధిక్కరించటం చేయరాదు. అల్లాహ్ దయవల్ల ఈ విషయాలు ఈ పుస్తకంలో ఇవ్వబడిన సంక్షిప్త పట్టికద్వారా అర్ధం కాగలవు.

మర్జాంశ విభాగానికి చెందిన సమస్యలు ఆచార విధానాలు అతి సున్నితమైనవి మరియు అతి ముఖ్యమైనవి. అల్లాహ్ తన దయతో నా తప్పులను లోపాలను క్షమించమని ప్రార్థించుచున్నాను ఆమీన్.

గౌరవనీయులైన మత విద్యావేత్తలకు నా మనవి యేమిటంటే ఈ పుస్తకంలో ఎక్కడైనా తప్పులు కనబడితే వెంటనే తెలియజేయగలరు.

ముహమ్మద్ ఇఖ్బాల్ కైలానీ,

రియాద్, సౌదీ అరేబియా. 1430 హిజ్రి

https://teluguislam.net



# ఉపోద్ఘాతము

ఈ పుస్తక సంకలనకర్త ముహమ్మద్ ఇఖ్బాల్ కైలానీగారు. ఆయన లాహోర్ గవర్నమెంట్ కాలేజ్ యందు M.Sc. కెమిస్ట్రీలో పూర్తిచేశారు. ప్రస్తుతం రియాధ్ లోని అల్ మలిక్ సఊద్ యూనివర్శిటీ యందు ఇంజనీరింగ్ కాలేజిలో కెమిస్ట్‌గా పనిచేసి రిటైర్డ్అయినారు. ఆయన ఇప్పటి వరకు ఉర్దూలో 23పుస్తకాలు ప్రచురించారు. వాటిలో 12పుస్తకాలు తెలుగులో అనువాదం చేయబడ్డాయి. మరి కొన్ని ఇతర భాషలలో అనువాదం చేయబడ్డాయి. ఆయన శైలి సాటిలేనిది మరియు అందరికి అర్ధమయ్యేలా ఉంటుంది. అసలు గొప్ప విషయమేమిటంటే సర్వవర్గాల వారికి, వివిధ భేదాభిప్రాయాలు గలవారికి అందరికీ ఇది స్వీకారయోగ్యమైన పుస్తకం. ఎందుకంటే సర్వాచార విషయాలు ఖుర్ఆన్ మరియు హదీసుల ఆధారంగా ఇవ్వబడినవి.

ఇస్లాం ధార్మిక విషయాల గురించి నాకు అతికొద్ది జ్ఞానమే ఉంది. కాలేజి విద్యతోపాటు ఒక సామాన్య ముస్లిం వలే నమాజ్ ఉపవాసాలు పాటించేవాడిని, కాని ఇస్లాం ధార్మిక విద్యపట్ల శ్రద్ధచూపలేకపోయాను. పైన పేర్కొన్న పుస్తకాలు చూసిన తర్వాత ధార్మిక సిద్ధాంతాలను అర్ధంచేసుకోవటం అతి సులభమనిపించింది. అంతేకాక ప్రవక్త ముహమ్మద్ (ﷺ) గారి ప్రవచనాలు చదువుతుంటే ఒక విధమైన సంతృప్తి మరియు మనశ్శాంతి కలుగసాగింది. ఆ పుస్తకాలు నా జీవిత రేయింబవళ్ళను, నా ఆలోచనా సరళిని పూర్తిగా మార్చివేశాయంటే అతిశయోక్తి కాజాలదు. ప్రస్తుత పుస్తకం జనాజెకే మసాయిల్ చదవటం వల్ల మరణాంశ విభాగ విషయాలు తెలియటమే కాక పరలోక చింత కూడ జనిస్తుంది.

ఈ పుస్తకంలో ఇస్లాం ఆదేశాలను వివరించిన విధానం ఇంతకుముందేపుస్తకంలోనూ చూడలేదు. జనాజా ఆదేశాలు ఈ పుస్తకం ఇదివరకే ప్రచురించబడినది. దాని ప్రాముఖ్యతను గాంచి మరల ప్రచురించాలని సంకల్పం కలిగింది. కావున ప్రస్తుతం హదీస్ పబ్లికేషన్స్ హైదరాబాద్-18, ఇండియా దాన్ని ప్రచురించే భాగ్యానికి నోచుకుంది. గౌరవనీయులైన మాతండ్రి హాఫీజ్ ముహమ్మద్ అబ్దుర్‌రవూఫ్ ఉమరి గారు ఈ పుస్తకం పునర్విచారంగావించారు. అల్లాహ్ ఈ పుస్తకాన్ని స్వీకరిస్తూ దాన్ని సర్వదా స్వీకారయోగ్యం చేయుగాక-ఆమీన్. దీని కృషి యొక్క పుణ్యఫలం నా తల్లిదండ్రులకు మరియు వారి తల్లిదండ్రులకు కూడ ప్రసాదించుగాక ఆమీన్. పాఠ్య మహాశయులు మాకొరకు ప్రార్థించ మనవి.

అల్లాహ్ మా ప్రచురణ సంస్థయైన ఇషా అత్ హదీస్‌లో మరొక కృషి సంకల్పశుద్ధితో పూర్తి స్థిరత్వంగా పనిచేయ అనుగ్రహింపుము. మా పుస్తకాలు అందరికీ ఉపయోగపడునట్లును గ్రహింపుము. మరియు మాపుస్తకాలప్రచరణలో సహకరించిన వారందరికీ మోక్షం ప్రసాదించుము ఆమీన్.

ఇండియాలో షిర్క్ ఎక్కువగా ప్రబలి ఉంది. అనేకమంది ముస్లింలు విశ్వాసాలు కార్యకలాపాలు షిర్క్‌తో నిండివున్నాయి. దీనికొక పెద్ద కారణమేమిటంటే మన ముస్లింల సోదరులు ఇతరులు రాతి విగ్రహాల నుండి ఆవుల వరకు అతి చిన్న పెద్ద వస్తువులను పూజించటం వారు చేసేది హీన్యకార్యమని, తాము తమ పెద్దల (చనిపోయినవారి) సమాధులనలంకరిస్తూ, వాటికి మొక్కుబడులు చెల్లిస్తూ వాటికి సేవచేస్తే అదిఘనకార్యమవుతుందని, తప్పుకాజాలదని

https://teluguislam.net



భావిస్తుంటారు. కొందరు యూసఫ్‌బాబాగారి సమాధి వద్ద తమ కోర్కెలు తీర్చమని వేడుకుంటున్నారు. మరికొందరు జహంగీర్ పీఠం గారి సమాధి దగ్గర సాష్టాంగాలు పడుతున్నారు. మరికొందరు యాషేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ " షైఅన్ లిల్లాహ్ " అంటూ జపం చేస్తున్నారు. మరికొందరు ఖాజా గరీబ్ నవాజ్ – అజ్‌మీర్ గారే తమ దాత మరియు రక్షకుడని విశ్వసిస్తున్నారు – కాని అల్లాహ్ దాసులమై మనకందరికి వరాలిచ్చువాడు, రక్షించువాడు, ప్రసాదించువాడు అల్లాహ్ ఒక్కడే. ఆయనకెవరు సాటిలేరు.

పక్షపాతాన్ని విడ్చి ఈ పుస్తకాన్ని చదివేవారు యిందులోని సత్య ప్రవచనాలను చూసి తమ తప్పుడు విశ్వాసాలను సరిదిద్దుకుంటారని మాకు నమ్మకముంది. ఆంధ్రప్రాంతంలో అనేకమంది మాతృభాష ఉర్దూ ఉన్నా ఎక్కువగా మాట్లాడే భాష తెలుగు కాబట్టి దీన్ని తెలుగులో కూడా ప్రచురించ సంకల్పించాము. దీనివల్ల అనేకమంది లాభం పొంది తమ విశ్వాసాలను, కార్యకలాపాలను సరిచేసుకోగలరు. అల్లాహ్ అనుగ్రహం పొందటానికే ఈ ప్రయత్నాలు చెయుచున్నాము. మా ప్రయత్నం వల్ల కొందరైనాసరే షిర్క్ మరియు కుఫ్ర్ యొక్క అంధకారాల నుండి బయటపడి తౌహీద్ మరియు సున్నత్‌ల సన్మార్గాన్ని స్వీకరిస్తే అల్లహ్ సమక్షాన మా ప్రయత్నాలు సఫలం మరియు స్వీకారయోగ్యమయ్యాయని సంతసిస్తాము.

అల్లాహ్ – ముహమ్మద్ ఇఖ్బాల్ కీలానీ గారికి ప్రవక్త ముహమ్మద్ (ﷺ) గారి హదీసులను సులభమైన రీతిలో వివరించి ప్రచురించడానికి సంకల్పశుద్ధితో కూడిన అనుగ్రహం ప్రసాదించు గాక : ఆమీన్.

ఈ ఇషా అతె హదీస్ కార్యక్రమములో మేమే సర్వత్రా సహకరించగలమని ఆయనకు హామీ ఇస్తున్నాం. ఈ పుస్తక ప్రచురణ విషయములో ప్రోత్సహించి సహకరించిన వారందరికి మా కృతజ్ఞతలు. అల్లాహ్ తన దయతో వారినను గ్రహించివారి సహకారానికి సత్ఫలమిచ్చి వారికి మోక్షము ప్రసాదించుగాక ఆమీన్.

గౌరవనీయ పాఠకులార ! అల్లాహ్ మాకు భవిష్యత్తులో కూడా షిర్క్ మరియు కుఫ్ర్ యొక్క అంధకారములను దూరం చేసి ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌ల గొప్పతనాన్ని చాటుతూ వాటి ప్రచారం చేసే ధైర్యం మరియు అనుగ్రహం ప్రసాదించమని అల్లహ్‌ను ప్రార్థించండి.

ఈ పుస్తకం దాదాపు ఇరవై ఐదు సంవత్సరాల ముందు ఉర్దూ మరియు తెలుగులో రచించబడినది. కాని దాంట్లో కొన్ని జయీఫ్ హదీసులు ఉన్నాయి. అల్‌హమ్దులిల్లాహ్ ఇప్పుడు అల్లామా నాసిరుద్దీన్ అల్బానీ (రహ) గారి పరిశోధన ఆధారంగా జయీఫ్ హదీసులు తొలగించబడినవి. మరియు హదీసు నెంబర్లు ఇవ్వటం జరిగినది.

చివరిలో నేను మామొత్తం స్నేహితులందరికి నాహృదయపూర్వకమైన ధన్యవాదములర్పించుచున్నాను. ఎవరైతే ఈ హదీను ప్రకాశన సందర్భములో ఎట్టివిధమైనను సహకరించినారు. అల్లాహ్ మనలనందరిని ఈ సేవా కృషీ స్వీకరించి ప్రళయదినాన పాపముల రక్షణకై సాధనమగు గాక! ఆమీన్.

మొదట నేను ఈ పుస్తకాన్ని శ్రీసయ్యద్ సిరాజుద్దీన్ హిందీ విద్వాన్ అధ్యాపకుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబునగర్ ప్రూఫ్‌రీడింగ్ మరియు సరిదిద్దడంయందుకూడ

https://teluguislam.net



వీరిసహాయంగ్రై కొనబడింది. సంపూర్ణ కావ్యరూపం దాల్చుటయందు వీరి కృషి అత్యంత ప్రశంసనీయం. అల్లాహ్ వీరికి తగు పుణ్యఫలమొసంగి ఈ కార్యంను వీరి మోక్షసాధనం చేయుగాక! ఆమీన్.

వమా తాఫీఖి ఇల్లబిల్లాహి అలైహితవక్కల్తు వఇలైహి ఉనీబ్.

అబ్దుర్ రహమాన్ అనస్,
అజీజుర్ రహ్మాన్ యూనుస్
80/11-129E-17,
అబ్బాస్ నగర్,
కర్నూలు జిల్లా.
1430 హి॥ శ

https://teluguislam.net



## హదీస్ వివరాల సంక్షిప్త బోధన :

హదీస్ : ప్రవక్త మొహమ్మద్ (సల్లలాహు అలైహివసల్లం) గారి పలుకు లేదా ఆయన యెదుట ఆయన అనుమతి పొందిన పలుకు లేదా కార్యం.

హదీసు ఐదు రకాలు : 1. మర్ఫూ 2. ముతవాతిర్ 3. మౌఖూఫ్ 4. మఖ్తూఅ 5. ఆహాద్

1. మర్ఫూఅ: ఏదైన హదీసును ప్రవక్తగారి సహాబీ (అనుచరుడు) స్వయంగా ప్రవక్త గారి పేరుతో సహా తెలిపితే అది మర్ఫూఅ అవుతుంది.

2. ముతవాతిర్ : ఒక హదీస్ యొక్క ఉల్లేఖకుల సంఖ్య ప్రతికాలంలోను అత్యధికంగా ఉండి వారు అసత్యం పలుకలేనంత అధిక్యతలో ఉంటే ఆ హదీస్ ముతవాతిర్ అవుతుంది.

3. మౌఖూఫ్ : ఎవరైన సహాబీ ప్రవక్తగారి ప్రస్తావన లేకుండనే ఏదైన హదీస్ తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది మౌఖూఫ్ అవుతుంది.

4. మఖ్తూఅ : ఎవరైనా తాబీ ఈ (ప్రవక్త గారి అనుచరుని శిష్యుడు) ప్రవక్త మరియు సహాబీసు ప్రస్తావించకుండ ఏదైన హదీస్ తెలిపిన లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది "మఖ్తూఅ" అవుతుంది.

5. ఆహాద్ : ఒక హదీసును పేర్కొనే వారి సంఖ్య ముతవాతిర్‌ను పేర్కొనే వారి సంఖ్యకంటే తక్కువగా ఉంటే అటువంటి హదీస్‌లు ఆహాద్ అనబడతాయి.

ఆహాద్ ఆరురకాలు : 1. మష్‌హూర్, 2. అజీజ్, 3. గరీబ్, 4. మఖ్బూల్, 5. గైర్ మఖ్బూల్, 6. జఈఫ్

1. మష్‌హూర్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారు ప్రతికాలంలోను ఇద్దరికంటె ఎక్కువగా ఉంటే అది మష్‌హూర్ అవుతుంది.
2. అజీజ్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారు ఏకాలంలోనైనా కనీసం ఇద్దరుంటే అది అజీజ్ అవుతుంది.
3. గరీబ్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారు ఏకాలంలోనైనా ఒక్కరే ఉంటే అది గరీబ్ అనబడుతుంది.
4. మఖ్బూల్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారి సత్యసంధత ఆమోదితమై ఉంటే ఆ హదీస్ మక్బూల్ అనబడుతుంది.
5. గైర్‌మఖ్ బూల్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారి సత్యసంధత అనుమానాస్పదంగా ఉంటే ఆ హదీస్ గైర్‌మఖ్బూల్ అనబడుతుంది.

6. జఈఫ్ : ఏదైన హదీస్ సహిహ్ మరియు హసన్ హదీసుల నియమాలకు తగనిదై ఉన్న, హదీస్ పేర్కొనేవారి వరుస నుండి ఏ ఒక్కరైన లోపించినా లేదా హదీస్ పేర్కొనే వారిలో ఎవరైనా నిందితుడు ఉన్నా అటువంటి హదీస్ జఈఫ్ (బలహీనమైనది) అనబడుతుంది.

హదీస్ మఖ్బూల్ : రెండు రకాలు. 1. సహిహ్, 2. హసన్.

1. సహిహ్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారు నమ్మదగినవారు, దైవభక్తి గలవారు, విశ్వసించ దగినవారు, మంచి జ్ఞాపకశక్తి గలవారై ఉంటే ఆ హదీస్‌ను సహిహ్ అనబడుతుంది.

https://teluguislam.net



2. హసన్ : ఏదైన హదీస్‌ను పేర్కొనేవారు నమ్మదగినవారు, దైవభక్తి గలవారు, విశ్వసించిన వారై ఉండి, వారు జ్ఞాపకశక్తిగలవారై ఉండి జ్ఞాపకశక్తి అంత బాగాలేకపోతే ఆ హదీస్ హసన్ అనబడుతుంది.

స్వసిహ్ ఏడు రకాలు :

1. హదీస్ గ్రంధకర్తలైన బుఖారీ మరియు ముస్లిం ఇద్దరు పేర్కొన్న హదీస్ దీన్ని ముత్తఫిఖ్ అలైహ్ అంటారు. ఇది సర్వసత్య ఉత్తమ హదీస్ అవుతుంది.

2. ఒక్క బుఖారీ మాత్రమే పేర్కొన్న హదీస్

3. ఒక్క ముస్లిం (హదీస్ గ్రంధకర్త ముస్లింగారు) మాత్రమే పేర్కొన్న హదీసు.

4. ఒక హదీసు బుఖారీ మరియు ముస్లిం ఇద్దరి నిబంధనల ప్రకారం దాన్ని వారిద్దరు తప్ప ఇతరులు పేర్కొంటే దాని స్థానం నాలుగు.

5. ఒక హదీస్ బుఖారి నిబంధనల ప్రకారం ఉండి, బుఖారీకాక వేరే ముహద్దిస్ ఎవరైనా దాన్ని పేర్కొంటే అది ఐదవ స్థానానికి చెందినదవుతుంది.

6. ఒక హదీస్ ముస్లిం నిబందనల ప్రకారం ఉండి ముస్లిం గాక వేరే ముహద్దిస్ ఎవరైనా దాన్ని పేర్కొంటే అది ఆరవ స్థానానికి చెందినదవుతుంది.

7. బుఖారీ మరియు ముస్లిం తప్ప ఇతర ముహద్దిస్‌లు బలపర్చి పేర్కొన్న హదీస్ గైర్ మఖ్బూల్ మరియు జఈఫ్ ఒకేరకంలో పేర్కొనబడతాయి. అది ఏడు రకాలు.

1. ముఅల్లఖ్ : ఒక హదీసును పేర్కొనేవారి కాల పరంపరలో ప్రారంభదశలోని వారు లుప్తం చేయబడితే అది ముఅల్లఖ్ అనబడుతుంది.

2. మున్‌ఖతె : ఏదైనా ఒక హదీసును పేర్కొనేవారి కాలపరంపరలో ఒకరు లేదా ఒకని కంటె ఎక్కువమంది వివిధ దశల నుండి గుప్తం చేయబడితే ఆ హదీస్ మున్‌ఖతె అనబడుతుంది.

3. ముర్సల్ : ఏదైనా హదీస్‌ను పేర్కొనేవారి కాలపరంపరలో చివరి గుప్తం చేస్తే, అనగా సహాబా గారి ప్రస్తావన లేకుండానే హదీస్ పేర్కొంటే అది ముర్సల్ అవుతుంది.

4. ముఅజల్ : ఏదైన హదీస్‌ను పేర్కొనేవారి కాలపరంపరలో మధ్యనుండి కనీసం ఇద్దరు లేదా ఎక్కువమంది గుప్తం చేయబడితే అది ముఅజల్ అవుతుంది.

5. మౌజూఅ: ఏదైన హదీసును పేర్కొనేవాడు హదీసుల విషయంలో అసత్యం పలుకువాడని నిరూపించబడితే అతను పేర్కొనే వచనం హదీసె మౌజూఅ అనబడుతుంది.

6. మత్రూక్ : ఎవరైనా హదీసులను పేర్కొనేవాడు అసత్యం పలుకువాడని తెలుసుగాన హదీసుల విషయంలో అతను అసత్యం పలకటం నిరూపణ కాకపోతే అతను పేర్కొనే హదీస్ మత్రూక్ అనబడుతుంది.

7. మున్కర్ : ఎవరైనా హదీస్‌కు పేర్కొనేవాడు వెఱ్ఱిగలవాడు లేదా హదీసులను కల్పించి పలికేవాడైతే అతను పేర్కొనే హదీస్ మున్కర్ అవుతుంది.

https://teluguislam.net



# పారిభాషిక పదాలు

**1. సహీహ్ :** స్వచ్ఛ సత్య హదీసులు గల గ్రంథం. ఉదా! బుఖారీ ఖుర్ఆన్ షరీఫ్ తర్వాత స్థానం స్వచ్ఛసత్య ప్రవచనాల్లో బుఖారీకే దక్కుతుంది. తర్వాత ముస్లిం పేరు వస్తుంది. కావున స్వహిహైన్ అనగా స్వచ్ఛ సత్య ఆధారపూరిత హదీసులు గల రెండు గ్రంధాలు బుఖారి మరియు ముస్లిం.

**2. సిహాహెసిత్తా :** సత్య హదీసులు గల ఆరు గ్రంధాలు : సహీబుఖారీ, సహీముస్లిం, అబూదావూద్, తిర్మిజీ, నసాయి, ఇబ్నెమాజా. వాటిలో అధిక హదీసుల సత్యస్వచ్ఛమైనవి. కాబట్టి మొదటి రెంటితోపాటు చివరి నాలుగు కూడా సిహాహ్‌సిత్తా అనబడతాయి.

**3. జామిఅ:** ఇస్లాం యొక్క సర్వాంశాలు (విశ్వస విషయాలు, ఆదేశాలు, తఫ్సీర్, స్వర్గం, నరకం మొ॥) సమకూర్చబడిన గ్రంథం జామియా అనబడుతుంది. ఉదా॥ జామి ఎ తిర్మిజీ.

**4. సునన్ :** ఇస్లాం యొక్క ఆదేశాచారాలు మాత్రమే పేర్కొనబడిన గ్రంథం సునన్ అనబడుతుంది. ఉదా॥ సునన్ – ఏ, అబూదావూద్.

**5. ముస్నద్ :** సహాబీలు పేర్కొన్న హదీసులు వారి పేర్ల వరుసక్రమంగా పేర్కొనబడిన గ్రంథం ముస్నద్ అనబడుతుంది. ఉదా॥ ముస్నద్ అహ్మద్.

**6. ముస్తఖ్రజ్ :** ఒక గ్రంథంలో పేర్కొనబడిన హదీసులను వేరే ఆధారాలతో పేర్కొంటే ఆ వేరే ఆధారాలు గల హదీసుల గ్రంధాన్ని ముస్తఖ్రజ్ అంటారు. ఉదా॥ ముస్తఖ్రజ్ లిల్ ఇస్మాఈల్ అలల్ బుఖారీ.

**7. ముస్తద్రక్ :** ఒక హదీసు గ్రంధకర్త తాను నియమించిన నిబంధనల ప్రకారం ఉన్న కొన్ని హదీసులను తన గ్రంథంలో పేర్కొనకపోయిన వేరే గ్రంధకర్త వాటిని పేర్కొంటే అతని గ్రంథం ముస్తద్రక్ అనబడుతుంది. ఉదా॥ ముస్తద్రక్ హాకిం, అనబడుతుంది.

సత్యప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలికారు : మతంలో ప్రతి కల్పితకార్యం బిద్అత్ అవుతుంది. ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వమవుతుంది. ప్రతి మార్గభ్రష్టత్వం నరకానికే తీసుకుపోతుంది.

గ్రంధకర్త అబూనఈం ఈ హదీసును హిల్యా అను గ్రంధంలో పేర్కొని, అది స్వచ్ఛ సత్య హదీసు అని రూఢి పర్చారు.

అనారోగ్యానికి మునుపు

https://teluguislam.net



قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ:

# كُلُّ مُحْدَثَةٍ بِدْعَةٌ وَكُلُّ بِدْعَةٍ ضَلَالَةٌ وَكُلُّ ضَلَالَةٍ فِي النَّارِ

సత్యప్రవక్త ముహమ్మద్ (ﷺ) ఇలా ఉపదేశించారు : మతంలో ప్రతి కల్పితకార్యం బిద్అత్ అవుతుంది. ప్రతి బిద్అత్ మార్గ భ్రష్టత్వమవుతుంది. ప్రతి మార్గభ్రష్టత్వం నరకానికే తీసుకుపోతుంది.

ఈ హదీసుని ఇమామ్ నసఇ గారు పేర్కొన్నారు.

(اسے نسائی نے روایت کیا ہے۔)

https://teluguislam.net



**1వ అంశం :** అనారోగ్యం రాక ముందు జీవితాన్ని ఎంతో మేలని భావించి సద్వినియోగం చేసుకోవాలి.

హజరత్ ఇబ్నె ఉమర్(రఅ) ఇలా పేర్కొన్నారు. ప్రవక్త మొహమ్మద్ (ﷺ) నా భుజాన్ని పట్టుకొని ఇలా హితవు చేశారు "ఈ లోకంలో ఒక పరదేశి లేదా బాటసారి వలే జీవించుము." ఇబ్నె ఉమర్ యితరులకిలా బోధించేవారు. "సాయంత్రం వస్తే ఉదయం వరకు జీవించగలమని భావించకు." ఉదయం వస్తే సాయంత్రం వరకు జీవించగలమని భావించకు. అనారోగ్యానికి ముందే ఆరోగ్యాన్ని, మరణానికి ముందే జీవితాన్ని సద్వినియోగం చేసుకో! ఈ హదీస్‌ను బుఖారి 2092 (రహ్మతుల్లఅలైహి) పేర్కొన్నారు.

హజరత్ ఇబ్నె అబ్బాస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (ﷺ) ఇలా భోధించారు: అల్లాహ్ ప్రసాదించన రెండు గొప్ప భాగ్యాలు - ఆరోగ్యం తీరిక (అవకాశం), కాని వాటిని దుర్వినియోగం పర్చుకుని అనేకమంది నష్టపోతున్నారు. దీన్ని బుఖారీ 2091 పేర్కొన్నారు.

## అనారోగ్యం - రోగుల పరామర్శ

**2వ అంశం :** రోగులను పరామర్శించే వారిని అల్లాహ్ అంతిమ దినాన ప్రశ్నిస్తాడు.

హజరత్ అబుహురైరా (రఅ) ఇలాపలికారు: ప్రవక్త ముహమ్మద్ (ﷺ) ఇలా తెలిపారు: అల్లాహ్ ప్రతిఫలదినాన ఈవిధంగా ప్రశ్నిస్తాడు. ఓ ఆదం కుమారుడా! నేను అనారోగ్యంగా ఉన్నప్పుడు నీవు నన్నెందుకు పరామర్శించలేదు. అతనిలా విన్నవించుకుంటాడు. ఓ నా ప్రభువా! నీవు సర్వలోకాలకు ప్రభువు, నిన్ను నేనెలా పరామర్శించగలను. అల్లహ్ ఇలా జవాబిస్తాడు! నా దాసుడొకడు అనారోగ్యంగా వున్నాడని నీకు తెలియదా! తెలిసి కూడ నీవతన్ని పరామర్శించలేదు. నీవతన్ని పరామర్శించి ఉంటే అతని వద్ద నన్ను (నా కరుణా కృపలను) కనుగొనెవాడివని నీకు తెలియదా? ఓ ఆదం కుమారుడా! నేను నీవద్ద అన్నం అడిగాను. కాని నీవు నాకు అన్నం పెట్టలేదు. ఆ దాసుడిలా మనవి చేసుకుంటాడు. ఓ నా అల్లాహ్ నీవు సర్వ లోకాలకు ప్రభువు. నీకు నేనెలా అన్నం పెట్టగలను? అల్లాహ్ ఈవిధంగా తెలుపుతాడు! "నా దాసుడొకడు నీవద్ద అన్నమడిగాడని నీకు తెలీదా? తెలిసికూడా నీవతనికన్నం పెట్టలేదు. నీవతనికి అన్నం పెట్టివుంటే దాని పుణ్యఫలం నా వద్ద పొందేవాడివని నీకు తెలియదా? ఓ ఆదం కుమారుడా! నేను నీవద్ద నీళ్ళడిగాను. కాన నీవు, నాకు నీళ్ళు త్రాగించలేదు. ఆ దాసుడిలా మనవిచేసుకుంటాడు. ఓ నా ప్రభువా! నీవు సర్వలోకాలకు ప్రభువు. నీకు నేనెలా నీళ్ళు త్రాగించగలను? అల్లాహ్ ఈవిధంగా తెలుపుతాడు: నా దాసుడొకడు నీవద్ద నీళ్ళడిగాడు, కాన నీవతనికి నీళ్ళు త్రాగించలేదు. నీవతనికి నీళ్ళు త్రాగించి వుంటే ఆ పుణ్యఫలం నావద్ద పొంది ఉండేవాడివని నీకు తెలియదా? (దీన్ని ముస్లిం 1465 పేర్కొన్నారు)

**3వ అంశం :** రోగిని పరామర్శించడం అత్యంత పుణ్యకార్యం

హజరత్ అలీ(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలుకుచుండగా నేను విన్నాను: ఒక ముస్లిం తన ముస్లిం సోదరుని పరామర్శకై ఎంతసేపు నడుస్తాడో అంతసేపు అతను స్వర్గమార్గంలో ఉంటాడు. అతను కూర్చునే వరకు అతని పరిస్థితి అలాగే ఉంటుంది. అతను కూర్చున్న తర్వాత అల్లహ్ కరుణాకృపలు అతనిపై కురుస్తూ ఉంటాయి.

https://teluguislam.net



అతను ఉదయాన పరామర్శిస్తే సాయంత్రం వరకు అతనికై డెబ్బైవేల దేవదూతలు ప్రార్థిస్తూ ఉంటారు. సాయంత్రం పరామర్శిస్తే ఉదయం వరకు డెబ్బైవేల దేవదూతలు అతనికై ప్రార్థిస్తూ ఉంటారు(దీన్ని అహ్మద్ ఇబ్నె మాజహ 1183 సహి, తిర్మిజీ ప్రకటించారు.)

**4వ అంశం :** ముస్లింమేతరులను కూడా పరామర్శించవచ్చు.

హజరత్ అనస్ (ర.అ.) ఇలా తెలిపారు. ఒక యూదపిల్లవాడు ప్రవక్త ముహమ్మద్ (ﷺ) గారి సేవ చేసేవాడు. అతను అనారోగ్యానికి గురైనపుడు ప్రవక్తగారతన్ని పరామర్శించడానికి వెళ్ళి, ఇస్లాం స్వీకరించమని కోరగా అతను ఇస్లాం స్వీకరించాడు. (దీన్ని బుఖారి 679 ప్రకటించారు)

**5వ అంశం :** రోగిని పరామర్శించే సమయాన ఈ క్రింద హదీస్‌లో పేర్కొన్న వాక్యం ఏడుసార్లు పఠించాలి.

హజరత్ ఇబ్నె అబ్బాస్ (ర.అ.) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (ﷺ) ఇలా బోధించారు. ఒక ముస్లిం తన సోదరుని పరామర్శించి ఈ క్రిందివిధంగా "అస్అలుల్లాహల్ అజీమా రబ్బుల్ అర్షిల్ అజీమి అన్యష్ఫీక" ఏడుసార్లు పలికితే మరియు ఆ రోగి మరణ సమీపంలో లేకుంటే అతనికి తప్పక స్వస్థత కలుగుతుంది. (దీన్ని అబుదావూద్ 2663 సహిహ్, తిర్మిజీ పేర్కొన్నారు).

**6వ అంశం :** అనారోగ్యంలో కూడా కృతఘ్నుతతో కూడిన మాటలు పలుకరాదు.

హజరత్ ఇబ్నె అబ్బాస్ رضي الله عنه ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (ﷺ) ఒక రోగిని పరామర్శించ డానికి వెళ్ళి ఇలా పలికారు. విచారపడవద్దు, అల్లాహ్ తలచుకుంటే ఈ రోగం నిన్ను పాపాలనుండి శుభ్రపరుస్తుంది అప్పుడారోగి ఇలా అన్నాడు: లేదు, లేదు, మండుతున్న ఈ జ్వరం ఈ ముసలివాడిని సమాధిలో చేర్చేవరకు ఊరుకోదు. దానికి ప్రవక్తకాగారిలా పలికారు: "అలా అయితే సరే" (దీన్ని బుఖారీ 1511 పేర్కొన్నారు)

**7వ అంశం :** పరామర్శ సమయాన రోగికి మనశ్శాంతి మరియు ధైర్యం కలిగించే మాటలు పలకాలి.

మహాప్రవక్త ముహమ్మద్(ﷺ)గారి భార్య ఉమ్మె సల్మాయిలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (ﷺ) ఇలా బోధించారు. ఎవరైనా రోగి లేదా మృతుని వద్దకు వెళ్ళినప్పుడు మంచి మాటతో పలకండి. ఎందుకంటే మీ పలుకులపై దేవదూతలు ఆమీన్ (ఓ అల్లాహ్ ఈ ప్రార్థనలను స్వీకరింపుము అని పలుకుతారు (దీన్ని ముస్లిం 402 ప్రకటించారు)

**8వ అంశం :** రోగాన్ని దూషించరాదు.

**9వ అంశం :** రోగాలు మరియు బాధలు ముస్లింలను పాపాలనుండి శుభ్రపర్చటానికి, స్వర్గంలో వారి అంతస్తులు పెంచటానికి వస్తాయి.

హజరత్ జాబిర్(రఅ) ఇలా పలికారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఉమ్మెసాయిబ్ అనే ఒక స్త్రీని పరామర్శించడానికి వెళ్ళారు. ఆమె వణుకుతుంటే నీకేమైంది వణుకుతున్నావేమిటని ప్రశ్నించారు. దానికామె ఇలా అంది. జ్వరం వచ్చింది. అల్లాహ్ ఈ జ్వరాన్ని నాశనం చేయుగాక! అప్పుడు ప్రవక్తగారు ఇలా ఉపదేశించారు. జ్వరాన్ని దూషించవద్దు. గాడిపొయ్యి ఇనుములోని మలినాలను

https://teluguislam.net



దూరంచేయునట్లే జ్వరం కూడ మానవుల పాపాలను దూరం చేస్తుంది. (దీన్ని ముస్లిం ప్రకటించారు.)

2) హజ్రత్ అబ్దుల్లాహ్ (రఅ) ఇలా ఉల్లేఖించారు. ఒకసారి ప్రవక్త (సఅసం) గారు తీవ్రమైన జ్వరంతో ఉన్నారు. మరియు నేను ఇలా చెప్పాను. “మీ తీవ్రమైన జ్వరం వల్ల మీకు రెండింతలు పుణ్యం లభిస్తుంది.” అప్పుడు ప్రవక్త (సఅసం) గారు ఇలా తెలిపారు. “ముస్లిములకు ఎలాంటి రోగం గాని బాధలు గాని వచ్చినా, వాటి ద్వారా అల్లాహ్ వారి పాపాలను వారినుండి దూరం చేస్తాడు. ఎండిపోయిన చెట్టునుండి ఆకులు రాలిపోయినట్లు ముస్లిముల రోగాలు, బాధల ద్వారా వారి పాపాలు రాలిపోతాయి”. (ఈ హదీసును బుఖారీ పేర్కొన్నారు)

3. హజరత్ అబూ హురైరా (రఅ) ఇలా ఉల్లేఖించారు: ప్రవక్త (సఅసం) గారు ఇలా తెలిపారు. “ఎవరికైతే అల్లాహ్ మేలు చేయదల్చుకున్నాడో, వారిని కష్టాలపాలు చేస్తాడు”. (బుఖారి)

**10వ అంశం :** రోగ బాధ సమయంలో రోగి యొక్క ప్రార్థన అంగీకరించబడుతుంది.

హజరత్ ఇబ్నె అబ్బాస్ (రఅ) గారు ప్రవక్త (సఅసం) ద్వారా ఉల్లేఖించారు. ప్రవక్త (సఅసం) గారు ఇలా తెలిపారు. “ఐదుగురి ప్రార్థన అంగీకరించబడుతుంది. 1) దౌర్జన్య పీడితుడి ప్రార్థన, తనపై జరిగిన దౌర్జన్యానికి బదులు తీసుకొనేవరకు, (సహాయం పొందేవరకు) 2) హజ్ యాత్ర చేయువారు తిరిగి తన ఇంటికి చేరువరకు 3) ధర్మయుద్ధ విరమణ వరకు ముజాహిద్ యొక్క ప్రార్థన 4) రోగి ప్రార్థన అతను కోలుకునేవరకు 5) ఒక ముస్లిం సోదరుడు తన మరియొక ముస్లిం సోదరుని కోసం పరోక్షంగా చేసే ప్రార్థన. ఈ ప్రార్థనలన్నింటిలో తొందరగా అంగీకరించబడేదేమిటంటే ఒక ముస్లిం సోదరుడు తన మరియొక ముస్లిం సోదరుని కోసం పరోక్షంగా చేసే ప్రార్థన. (బైహఖీ - అల్‌బానీ గారి మిష్కాతుల్ మసాబీహ్ - 2660)

**11వ అంశం :** ఏ రోగమూ అంటు వ్యాధి కాజాలదు.

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. అంటురోగం అనే మూఢనమ్మకం ఉండరాదు. గుడ్లగూబల గురించి మూఢనమ్మకం ఉండరాదు. సఫర్ మాసం యొక్క మూఢాచారం కూడా ఉండరాదు. ఒక వ్యక్తి ఇలా అడిగాడు: ఓ దైవ ప్రవక్తా. ఒంటెలు జింకలు వలె మట్టిలో దొర్లుతూ ఉంటాయి. మరణవ్యాధి గల ఒంటె వాటిలో కలిస్తే వాటికి కూడా ఆ వ్యాధి తగులుతుంది. మరి ఇదేమిటి? అప్పుడు ప్రవక్తగారు ఇలా పలికారు. ఆ దురదగల మొదటి ఒంటెకు ఆ వ్యాధి ఎవరంటించారు? (దీన్ని బుఖారి 2660 పేర్కొన్నారు).

**వివరణ :** అజ్ఞానకాలంలో కొన్ని మూఢవిశ్వాసాలుండేవి. ఎవరైనా హత్య చేయబడితే అతని వారసులు ప్రతీకారం తీర్చుకోనంత వరకు అతని ఆత్మ గుడ్లగూబ శరీరంలో ప్రవేశించి అరుస్తూనే ఉంటుందని భావించేవారు. దీన్నే హమతున్ అంటారు. అలాగే అరబీ నెలల్లో రెండవదైన సఫర్‌ను అపశకున మాసంగా భావించేవారు. అలాగే రోగాలను అంటు వ్యాధులని నమ్మేవారు. కానీ ప్రవక్త గారు ఈ మూడు మూఢ నమ్మకాలనూ ఖండించారు.

**12వ అంశం:** వైద్యం చేయించుట ప్రవక్తగారి సదాచారం. కాని వైద్యానికై నిషేధిస్త వస్తువులు వాడరాదు.

https://teluguislam.net



హజరత్ ఉసామా బిన్ షరీక్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారి అనుచరులిలా ప్రశ్నించారు: ఓ దైవప్రవక్తా! మేము వైద్యం చేయించుకోవచ్చా? ప్రవక్తగారిలా జవాబిచ్చారు: ఓ అల్లాహ్ దాసులారా వైద్యం చేయించుకోండి. అల్లాహ్ ఎన్నిరోగాలు సృష్టించాడో అన్నిటికి చికిత్సలు, వైద్యం (మందులు) కూడ సృష్టించాడు. కానీ ఒక్క రోగానికి మాత్రం మందులేదు. అది ముసలితనం. (దీన్ని అహ్మద్ తిర్మిజీ 1661/2038 సహీ, అబుదావూద్ పేర్కొన్నారు).

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (స్వల్లల్లాహు అలైహివసల్లం) గారు అపవిత్ర వస్తువులు, మలిన వస్తువులు మరియు నిషేధిత వస్తువుల ద్వారా వైద్యం చేయించరాదని తెలిపారు. దీన్ని అహ్మద్, అబూదావూద్ తిర్మిజీ ఇబ్నెమాజా 1667 సహీ, ప్రకటించారు.

హజరత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఉస్మాన్(రఅ) ఇలా తెలిపారు. ఒక వైద్యుడు కప్పను మందులో వాడవచ్చా? అని ప్రవక్తగారిని అడుగగా ఆయన దాన్ని చంపవద్దని (మందు) వాడవద్దని తెలిపారు. (దీన్ని అబుదావూద్ 5269/3871 సహీ, పేర్కొన్నారు).

హజరత్ తారిఖ్ (ర.అ.) అను సహాబీ ప్రవక్త (ﷺ) గారిని సారాయి గురించి ప్రశ్నింగా ఆయన దాన్ని తయారుచేయవద్దని తెలిపారు. ఆ సహాబీ మరల యిలా ప్రశ్నించాడు. నేను వైద్యం కొరకు మాత్రమే సారాయి తయారుచేస్తున్నాను. అప్పుడు ప్రవక్తగారు ఇలా బోధించారు: సారాయి మందు కాదు, మహారోగం. (దీన్ని ముస్లిం 1279/1984 ప్రకటించారు.)

**13వ అంశం :** జ్వరాన్ని చన్నీటి వైద్యంతో నివారించమని ప్రవక్తగారు తెలిపారు.

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలికారు. జ్వరం నరకాగ్ని లోని అగ్ని వంటిది. దాన్ని చల్లని నీటి ద్వారా నివారించండి. (దీన్ని ఇబ్నె మాజా 2799 ప్రకటించారు).

**14వ అంశం :** గుండెకు సంబంధించిన రోగాల నివారణకై గోధుమపిండి జావా వాడమని ప్రవక్తగారు సలహా ఇచ్చారు.

హజరత్ అయిషా (రజి యల్లహు అన్హా) ఇలా తెలిపారు. ప్రవక్తముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా పలుకుతుండగా నేను విన్నాను. గోధమపిండి జావ గుండె వ్యాధుల వల్ల బాధపడే వారికి ఉపశమనం కల్గించి బాధ విచారాలను దూరం చేస్తుంది. (ఇది ముత్తఫఖ్ అలైహి హదీస్ అనగా బుఖారి ముస్లిం ఇద్దరూ దాన్ని పేర్కొన్నారు.)

వివరణ : అరబీలో తల్బీనా అంటే తోక గోధుమల పిండి జల్లెడ పట్టకుండ జావా తయారుచేస్తే అది తల్బినా ఉర్దులో "హరీరా" అనబడుతుంది.

**15వ అంశం :** న్యూమోనియా నివారణకై ఊదును నమలమని ప్రవక్తగారు సలహా ఇచ్చారు.

హజరత్ ఉమ్మెఖైస్ బిన్తి మిహ్సన్, ﷺ ఉల్లేఖన ప్రకారం ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా పలికారు. మీరు మీపిల్లల వైద్యానికై వారి గొంతునెందుకు నొక్కుతున్నారు. మీరు ఊదు (హింది) వాడండి. అది ఏడు విధాల రోగాలను నివారిస్తుంది. అందులో నిమోనియా ఉంటే అది ఒకటి. గొంతులో

https://teluguislam.net



బాధ ఉంటే దాన్ని ముక్కులో వేయాలి. నిమోనియా ఉంటే దాన్ని నోట్లో వేసుకుని నమలాలి. (దీన్ని బుఖారి మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**16వ అంశం :** షఖీఖా బాధ నివారణకై ప్రవక్తగారు పశ్చ చేయించుకున్నారు (అనగా సగం తలనొప్పి వుంటే ఒక ప్రత్యేక ఉపకరణం ద్వారా తలలోని చెడురక్తాన్ని తీయించుకున్నారు.

హజరత్ ఇబ్నె అబ్బాస్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు హజ్‌యొక్క ప్రత్యేక దుస్తులు ధరించి యున్నపుడు తలనొప్పి వస్తే దాని నివారణకై ఆ భాగంలోని చెడురక్తాన్ని తీయించుకున్నారు (దీన్ని బుఖారి పేర్కొన్నారు)

**17వ అంశం :** ఇర్ఖున్నీసా (కీళ్ళనొప్పుల వైద్యం)

హజరత్ (అనస్ రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు. ప్రవక్తగారిలా పలుకుచుండగా నేను విన్నాను. ఎవరికైనా కీళ్ళనొప్పుల వ్యాధి ఉంటే ఈవిధంగా వైద్యం చేయాలి. అటవికా మేక యొక్క తొడ లేదా పిఱ్ఱల మాంసం కోసి దాన్ని బాగా ఉడకబెట్టి కరగించాలి. దాన్ని మూడుభాగాలు చేసి మూడు రోజులుదయం ఏమి తినకముందు దాన్ని త్రాగాలి (దీన్ని ఇబ్నె మాజా 2788 పేర్కొన్నారు)

**18వ అంశం :** గాయాల నుండి రక్తం ప్రవహించకుండా ఆపటానికి ప్రవక్తగారు చాప లేక గోనె యొక్క బూడిదనుపయోగించారు.

హజరత్ సహల్(రఅ) ఇలా అన్నారు. ఉహుద్ యుద్ధంలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారి తల కవచం విరిగియుంది. తలకు గాయమై ముఖం రక్తమయమైంది. ఆయన రెండు దంతాలు కూడా విరిగిపోయినవి. అలీగారు ఒక డాలులో నీరు తెచ్చి పోస్తూఉంటే ఫాతిమా ఆయన ముఖంపై రక్తాన్ని కడుగసాగారు. కాని నీటివల్ల రక్తం ఇంకా ఎక్కువగా కారసాగింది. అప్పుడు ఫాతిమా (రజియల్లహు అన్హు) ఒక చాప లేదా గోనెను కాల్చి దాని బూడిద ప్రవక్తగారి గాయాలపై పూయగానే రక్తప్రవాహం ఆగిపోయింది. (దీన్ని బుఖారి 1905 పేర్కొన్నారు).

**19వ అంశం :** గుండెకు సంబంధించిన వ్యాధుల నివారణకై అజ్వా ఖర్జూరం వాడమని ప్రవక్తగారు సలహా ఇచ్చారు. అజ్వా మదీనాకు చెందిన ఒక ప్రత్యేక ఖర్జూరం. ఇది విష ప్రభావాన్ని మంత్రకట్లు ప్రభావాన్ని కూడ నశింపజేస్తుంది.

హజరత్ సఅద్(రఅ) ఇలా తెలిపారు. నేనొకసారి అస్వస్థతకు గురవగా అప్పుడు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు నన్ను పరామర్శించటానికై వచ్చి నా గుండెపై చేయిపెట్టారు. ఆ చేయి చల్లగా ఉంది. తర్వాత ఆయనిలా పలికారు. నీవు గుండె రోగివి. సఖీఫ్ వంశస్థుడైన వైద్యుడు హారిస్ బిన్ కల్దా దగ్గరకు వెళ్ళు. అతను మదీనాలోని అజ్వా ఖర్జూరాలు ఏడు తీసుకుని వాటిని వాటి బీజాలతో సహా మద్దించి నీకు తినిపించాలి. అప్పుడు నీవు స్వస్థత పొందగలవు. (దీన్ని బుఖారి 5445 పేర్కొన్నారు)

హజరత్ సఅద్ ఇలా పలికారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా తెలుపుతుండగా నేను విన్నాను. ఎవరైతే ఉదయం పూట ఏడు అజ్వా ఖర్జూరాలు తింటాడో

https://teluguislam.net



ఆరోజు విషం మరియు మంత్రకట్లు అతన్నేమీ చేయజాలవు. (దీన్ని బుఖారి పేర్కొన్నారు)

**20వ అంశం :** నల్ల జీలకఱ్ఱ అనేక రోగాలను నివారిస్తుంది.

హజరత్ అబుహురైరా(రఅ) యిలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలుకుతుండగా నేను విన్నాను. నల్లటి గింజలు ప్రతిరోగాన్ని నివారిస్తాయి. ఒక్కసాంను విడిచి, ఇబ్నెషిహోబ్ - సాం అంటే మృత్యువని నల్లటి గింజలంటే నల్ల జీలకఱ్ఱయని వివరించారు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం ప్రకటించారు)

**21వ అంశం :** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు గాయాల మాన్పుకై గోరింటాకు ఉపయోగించేవారు.

ప్రవక్తగారి సేవకురాలు హజరత్ సల్మా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్తగారికి ఎపుడైనా గాయమైనా లేదా దెబ్బ తగిలినా ఆచోట గోరింటాకు పూయమని నన్నాదేశించేవారు. (దీన్ని తిర్మిజీ ఇబ్నెమాజా 2821 హసన్, పేర్కొన్నారు)

**22 వ అంశం :** ప్రవక్తగారికి బెణుకు లేదా ఇతర బాధ ఉంటే దాని నివారణకై చెడురక్తం తీయించి వైద్యం చేయించుకునేవారు.

హజరత్ : జాబిర్ ఇలా తెలిపారు : ప్రవక్తగారికి కాలిలో బాధ ఉంటే ఆ కాలి చెడురక్తం తీయించారు. (దీన్ని అబుదావూద్ 3282 సహి, ప్రకటించారు.)

**23 వ అంశం :** దృష్టిని చురుకుపరచడానికై ప్రవక్తగారు ఎట్టిటి సుర్మా ఉపయోగించేవారు.

హజరత్ ఇబ్నె అబ్బాస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివస్లం) ఇలా పలికారు ఎఱ్ఱ సుర్మానుపయోగించండి. అది దృష్టికి చురుకుదనాన్నిస్తుంది. మరియు వెంట్రుకలను మొలిపిస్తుంది. తర్వాత ఇబ్నె అబ్బాస్ యిలా తెలిపారు: ప్రవక్తగారి వద్ద ఒక సుర్మా పెట్టి ఉండేది. ఆయన ప్రతిరాత్రి సుర్మా పుల్లతో రెండు కళ్ళకు మూడుసార్లు చొప్పున సుర్మా పెట్టుకునేవారు (దీన్ని తిర్మిజీ 1757 సహీ, ఇబ్నెమాజా 3495 సహీహ్ ప్రకటించారు).

**24 వ అంశం :** అల్లాహ్ పుట్టగొడుగులకు దృష్టిరోగనివారణ గుణం ప్రసాదించాడు.

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్తగారియనుచరులు పుట్టగొడుగుల గురించి ప్రస్తావిస్తూ అవి భూమికి స్ఫోటకం వంటివన్నారు. అప్పుడు ప్రవక్తగారిలా తెలిపారు. పుట్టగొడుగులు మన్‌కోవకు చెందినవి. వాటి నీరు కన్నులను స్వస్థపరుస్తుంది. (మన్ అనగా బనీ ఇస్రాయిల్ ఒకప్పుడు ఇవ్వబడిన అద్భుత ఆకాశాహారం) అజ్వా ఖర్జూరం స్వర్గఫలం, అది విష వ్యతిరేకౌషధం. అబూహురైరా యిలా తెలిపారు. నేను మూడు, ఐదు లేక ఏడు పుట్టగొడుగులను పిండి వాటి రసం ఒక సీసాలో ఉంచాను. నా సేవకురాలొకామె తన దృష్టి తగ్గటం వల్ల బాధపడేది. ఆ రసం తన కళ్ళకు పూసుకుని ఆమె కొద్దిరోజుల్లోనే స్వస్థత పొందింది. (దీన్ని తిర్మిజీ 2068 సహీ, ఇబ్నెమాజా 3454 పేర్కొని ఇది సహిహ్ హదీస్ అని తెలిపారు.)

**25వ అంశం :** అల్లహ్ తేనెకు ఆరోగ్యాన్నిచ్చే గుణం ప్రసాదించాడు.

హజ్రత్ అబూ సయీద్ రజి గారి ఉల్లేఖనం ప్రకారం ఒక మనిషి ప్రవక్త (సఅసం) దగ్గరకు

https://teluguislam.net



వచ్చి ఇలా చెప్పాడు. "నా సోదరునికి విరేచనాలవుతున్నాయి. అప్పుడు ప్రవక్త (సఅసం) గారు "తేనె త్రాగించు" అని అన్నారు. అతను తేనె త్రాపించి ప్రవక్త (సఅసం) దగ్గరకు వచ్చి ఇలా అన్నాడు. "నేను నా సోదరునికి తేనె త్రాపించినప్పటికీ ఇంకా విరోచనాలు ఎక్కువయ్యాయి. మళ్ళీ ప్రవక్త (సఅసం) గారు చెప్పారు. "తేనే త్రాపించు" తను తేనె త్రాపించి వచ్చి మళ్ళీ అలాగే అన్నాడు. "ఇంకా విరోచనాలు ఎక్కువయ్యాయి" అప్పుడు ప్రవక్త (సఅసం) గారు". అల్లాహ్ సత్యాన్నే తెలిపాడు మరియు నీ సోదరుని ఉదరము సత్యానికి విరుద్ధంగా ఉంది మళ్ళీ తేనె త్రాపించు అప్పుడతను మళ్ళీ తేనె త్రాపించగా అతనికి బాధ నివారణ అయింది. తిర్మిజీ సహీహ్ 1697/2082 బుఖారీ 5684

**26వ అంశం** : జంజం నీటిలో ఆరోగ్యాన్నిచ్చే గుణముంది.

హజరత్ అబూజర్ (రజయల్లహు అన్హు) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలికారు. జంజం నీరు ఆకలిని తీరుస్తుంది. రోగాలను నివారిస్తుంది. (దీన్ని అల్బానీగారు సహీహుల్ జామెఉస్సగీర్ 3572లో పేర్కొన్నారు).

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా ఇలా (రఅ) ఉల్లేఖించారు. "ప్రవక్త (సఅసం) చెబుతుండగా నేను విన్నాను. ప్రవక్త (సఅసం) గారు ఇలా తెలిపారు "ఏ ఉద్దేశంతో జమ్ జమ్ నీరు త్రాగబడుతుందో ఆ ఉద్దేశం నెరవేరుతుంది". (సహి ఇబ్నెమాజ 2484)

**27వ అంశం** : "సనా" అనే మందు చావు తప్ప అన్ని రోగాలను నయం చేస్తుంది. 'చాలా మంచిదని ప్రవక్తగారు పేర్కొన్నారు.

హజ్రత్ ఉబై ఇబ్నె ఉమ్మెహరామ్ (రఅ) ఉల్లేఖించారు. ప్రవక్త (ﷺ) గారు చెబుతుండగా నేను విన్నాను. ప్రవక్త (సఅసం) గారు ఇలా ఉపదేశించారు. "సనా మరియు "జీలకర్ర"లో మృత్యువు తప్ప అన్ని రోగాలకు నివారణ శక్తి ఉంది" (సహి ఇబ్నెమాజ 2784)

వివరణ "సనోత్" అనే పదం అరబీ భాషలో జీలకర్ర మరియు పన్నీరు కొరకు చెప్పబడుతుంది.

**28వ అంశం** : రోగ నివారణకై కడియాలు ప్రత్యేక ఉంగరాలు తొడగటం నిషేధం.

హజరత్ ఇమ్రాన్ బిన్ హుసేన్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఒకవ్యక్తి చేతిలో ఇత్తడి కడియం చూసి అదేమిటనడిగారు. బలహీనత పోవటానికని అతడు జవాబిచ్చాడు. అప్పుడు ప్రవక్తగారు(ﷺ) ఇలా తెలిపారు. దాన్ని తీసివెయి. అది నీ బలహీనతనింకా ఎక్కువ చేస్తుంది. అది నీ చేతిలో ఉంటే నీకు మృత్యువు వస్తే నీవు మోక్షం పొందజాలవు. (దీన్ని అహ్మద్ 492 పేర్కొన్నారు)

హజ్రత్ ఉఖ్బాబిన్ ఆమిర్ జుహ్ని (రఅ) గారితో ఉల్లేఖించబడింది. ప్రవక్త (ﷺ) దగ్గరకు పదిమంది ఇస్లాం స్వీకరించడానికొచ్చారు. ప్రవక్త (సఅసం) గారు వారిలోని తొమ్మిది మందితో (ఇస్లాం స్వీకరణ) ప్రమాణం తీసుకొన్నారు. పదో వ్యక్తితో ప్రమాణం తీసుకోకుండా తన చేతిని వెనక్కు తీసుకున్నారు. ఉఖ్బాబిన్ ఆమిర్ (రఅ) గారు ప్రవక్త (సఅసం) గారిని ప్రశ్నించారు. "ఏమిటి ప్రవక్తా! (సఅసం) మీరు తొమ్మిది మందితో ప్రమాణం తీసుకొన్నారు. పదో వ్యక్తితో ఎందుకు ప్రమాణం తీసుకోలేదు?" ప్రవక్త (సలిసం) గారు ఇలా సెలవిచ్చారు. "అతను 'తమీమ' (తాయెత్తు, దారము, ఉంగరము, కడియము) కట్టుకొని ఉన్నాడు." కాబట్టి ప్రవక్త (సఅసం) తన చేతిని

https://teluguislam.net



ముందుకు చాచి అతని 'తమీమా'ను త్రెంచిన తర్వాత అతనితో ప్రమాణం తీసుకున్నారు. ఇంకా ప్రవక్త (ﷺ) గారు ఇలా సెలవిచ్చారు. ఎవరైతే తమీమా ధరిస్తాడో అతను షిర్క్ (బహుదైవారాధన) చేసినట్లవుతుంది. (ముస్నదే అహ్మద్‌సహీహా 492)

**29వ అంశం** : యాంత్రిక రోగం (చేతబడి) నివారణ కొరకు, చేతబడి (మంత్రాల) ద్వారా వ్యాధినివారణ చేయడం నిషేధం.

హజరత్ జాబిర్ ఇలా తెలిపారు. మాంత్రిక రోగాల నివారణకై మాంత్రిక విద్యనే ఆశ్రయించవచ్చా అని ప్రశ్నించగా అది షైతాన్ కార్యమని ప్రవక్తగారు జవాబిచ్చారు. (దీన్ని అబుదావూద్ 3277 ప్రకటించారు.)

**30వ అంశం** : షిర్క్ భావం లేని పరిశుద్ధ పదాలుచ్చరించి వాటిని రోగులపై ఊది వైద్యం చేయవచ్చు.

హజరత్ ఔఫ్‌బిన్ మాలిక్ (రజియల్లహు అన్హు) ఇలా తెలిపారు. ఇస్లాంకు మునుపు అజ్ఞాన కాలములో కొన్ని దుఆలు పఠించి రోగులపై ఊదేవారము. వాటిగురించి తమరి అభిప్రాయ మేమిటి? అని ప్రవక్తగారిని ప్రశ్నించగా, ఆ దుఆలు నాకు వినిపించండన్నారు. తర్వాత ఇలా తెలిపారు. ఇటువంటి దుఆలు పరవాలేదు కానీ షిర్క్ పదాలున్న మంత్రం నిషేధం. (దీన్ని ముస్లిం 2200 పేర్కొన్నారు.)

**31వ అంశం** : షిర్క్‌తో కూడిన దుఆలు మంత్రాలు, తాయత్తులు, తావీదులు అన్ని నిషేధం.

**32వ అంశం** : షిర్క్‌తో కూడిన పదాలు, మంత్రాల వల్ల బాధావిముక్తి, రోగ నివారణ కావచ్చు గాని అవి నిషేధం నిషేధమే.

**33వ అంశం** : రోగ నివారణకై ప్రవక్తగారు నేర్పిన దుఆల ద్వారా ప్రార్థించి అవి క్రింద ఇవ్వబడుచున్నవి.

హజరత్ అబ్దులాహ్ బిన్ మస్ ఊద్(రఅ) ఇలా తెలిపారు. నేను ప్రవక్త (సల్లల్లాహు అలయహి వసల్లమ్) ఉపదేశిస్తుండగా విన్నాను. మంత్రకుట్లు, తాయత్తులు, మొదలుగున్నవి షిర్క్‌కార్యాలు అప్పుడు అబ్దుల్లాహ్ గారి భార్య జైనబ్ ఇలా అన్నారు. ఏంటి మీరు ఇలా అంటున్నారు?. నాకు కంటిలో చాలా నొప్పి ఉండేది. అప్పుడు నేనొక యూదుని వద్దకు వెళ్ళాను ఆయన మంత్రం చదివి ఊదాడు నా బాధ తగ్గిపోయింది. అప్పుడు అబ్దుల్లాహ్ ఇలా అన్నారు. నీ కంటిలో బాధ అది షైతాన్ పని వాడు తన చేతితో నీ కంటిని పొడిచేవాడు. ఎప్పుడైతే యూదుడు మంత్రం చదివాడో వాడు బాధించడం మానేశాడు.జైనబ్ దానికి బదులు ప్రవక్తగారు చెప్పిన దుఆ చదివితే అది నీకెంతో మేలు కలిగించేది. ముహమ్మద్ సలల్లాహ్ అలైహివసల్లమ్ మంత్రించడానికి ఈ దుఆ చదివేవారు. **(అజ్‌హిబిల్ బాస రబ్బున్‌నాసి వష్ఫీ అంతష్‌షాఫి లాషిఫాఅ ఇల్లాషిఫాఉక షిఫాఅన్ లాయుఘాదిరు సఖమన్.)** అల్బానీ గారి సహీహ్ అబుదావూద్ 3288)

https://teluguislam.net



**34వ అంశం :** ఎవరైనా అస్వస్థతతో ఉంటే కుడిచేతితో అతన్ని నిమురుతూ అతనికిస్వస్థత ప్రసాదించమని అల్లహ్‌ను ప్రార్థించాలి.

ప్రవక్తగారి భార్య హజరత్ అయిషా ఇలా తెలిపారు. మాలో ఎవరైనా అనారోగ్యంగా ఉంటే ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఆ రోగిని తన కుడిచేత్తో నిమురుతూ దుఆ పఠించేవారు. (దీన్ని బుఖారి మరియు ముస్లిం పేర్కొన్నారు).

**35వ అంశం :** తెల్లమచ్చలు, కుష్టురోగము, పిచ్చి మొదలగు వ్యాధులనుండి రక్షణ కొరకై చేయబడే ప్రార్థన.

హజ్రత్ అనస్ (రఅ) గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త (ﷺ) గారు ఈవిధంగా అల్లాహ్ శరణు కోరేవారు. "అల్లాహ్" నేను పిచ్చి, కుష్టు, తెల్లమచ్చలు మరియు అతిచెడ్డ వ్యాధులనుండి నీ శరణు కోరుచున్నాను" (నసయిూ సహీ - 5068).

**36వ అంశం :** ముఅవ్వజాత్ ఖుర్‌ఆన్‌లోని చివరి రెండు సూరాలు పఠించి ఊదితే మంత్రకట్లు, చేతబడులు యేమి చేయజాలవు.

**37వ అంశం :** దుఆలు పఠించి ఊదుకునే సమయాన శరీరంపై చేత్తో నిమురుకోవటం ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అయిషా (ర.అ.) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు అస్వస్థతగా ఉన్నప్పుడు ముఅవ్వజాత్ పఠించి తన శరీరంపై ఊదుకుంటూ చేత్తో శరీరాన్ని నిమురుకునేవారు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు)

**38వ అంశం :** ఎక్కడైనా బాధ ఉంటే అక్కడ చెయ్యిపెట్టి ఈ క్రింది దుఆలు పఠించాలి.

హజరత్ ఉస్మాన్ బిన్ అబుల్‌ఆస్(రఅ) గారికి శరీరంలో బాధవుంటే ప్రవక్తగారికి తెలిపారు. అప్పుడు ప్రవక్తగారు ఆయనకిలా బోధించారు. నీకు బాధ ఉన్నచో చేయిపెట్టి **"బిస్మిల్లాహ్"** (అల్లాహ్ నామంతో) అని మూడుసార్లు పలుకు. తర్వాత ఏడుసార్లు ఇలా పలుకు : **"అఊజుబిఇజ్జతిల్లాహి వ ఖుద్రతిహీ మిన్‌షర్రి మా అజిదు వ ఉహాజిరు"** (అల్లాహ్ తన ఔన్నత్యం మరియు శక్తి ద్వారా నా బాధలు మరియు భయాల నుండి నన్ను రక్షించాలి అని అల్లహ్ యొక్క శరణు వేడుకొనుచున్నాను) తర్వాత ఉస్మాన్ యిలా అన్నారు. ప్రవక్తగారు తెలిపినట్లే చేస్తే అల్లహ్ నాకు స్వస్థత ప్రసాదించాడు. (దీన్ని ముస్లిం 1447 పేర్కొన్నారు).

**39వ అంశం :** దృష్టికి ప్రభావముంటుంది. (దృష్టి తగలటం అనేది నిజమే)

హజరత్ ఇబ్నె అబ్బాస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. దృష్టి తగలటం అనేది నిజమే. విధివ్రాతను అధిగమించే వస్తువేదైనా ఉండి ఉంటే అది దృష్టియే అయి ఉండేది. (దీన్ని ముస్లిం 2187 పేర్కొన్నారు).

**40వ అంశం :** దిష్టి తగలకుండ ఉండాలంటే ఈ క్రింది హదీస్‌లో తెలిపిన విధంగా పఠించాలి.

https://teluguislam.net



హజరత్ ఇబ్నె అబ్బాస్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు తన ఇద్దరు మనమలు హసన్ మరియు హుసైన్‌కై ఈవిధంగా ప్రార్థించేవారు. **ఉఈజుకుమాబికలిమాతిల్లాహిత్తామ్మతి మిన్‌కుల్లిషైతానిన్ వహామ్మతిన్ వమిన్ కుల్లి అయ్‌నిన్ లామ్మతిన్** (అల్లాహ్ మీ ఇద్దరిని తన సర్వసంపూర్ణ వాక్యాల ద్వారా షైతాన్, బాధలు, దృష్టి తగిలించే కనులు, వీటన్నిటి బారినుండి రక్షించి శరణునిమ్మని వేడుకొనుచున్నాను). తర్వాత అయనిలా తెలిపేవారు. మీ తండ్రి వంటివారైనా ఇబ్రహీం (అలైహిస్సలాం) గారు కూడ తన ఇద్దరు కుమారులు ఇస్మాయిల్ మరియు ఇస్హాఖ్‌కై ఇదేవిధంగా ప్రార్దించేవారు. (దీన్ని బుఖారి పేర్కొన్నారు).

గమనిక : ఎవరైనా స్వయంగా తనకు దిష్టి తగలకుండ ప్రార్థించుకోవాలంటే ఈవిధంగా "అవూజు" పఠించాలి.

**41వ అంశం :** అస్వస్థతలో వైద్యం చేయించుకోకుండా ఏమి ఊదించుకొకుండ సంపూర్తిగా అల్లహ్‌నే నమ్ముకోవడం కూడ గొప్ప పుణ్యకార్యం.

హజరత్ : ఇబ్నె అబ్బాస్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు : నా మతానుచరుల్లో డెబ్బైవేల మంది ఎటువంటి ప్రశ్నాటంకం లేకుండ స్వర్గంలో ప్రవేశిస్తారు. వారెవరంటే ఊదించుకోనివారు (వైద్యం చేయించుకోని వారు), అపశకున విశ్వాసం లేనివారు, ప్రతి విషయంలోనూ పూర్తిగా అల్లాహ్‌నే నమ్ముకునే వారు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు).

**42వ అంశం :** రోగి లేదా బాధితుడిని చూసి ఈవిధంగా పలకటం ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివస్లలం) ఈ విధంగా బోధించుచుండగా నేను విన్నాను : ఎవరైనా రోగిని లేదా బాధితుడిని చూసి ఈ విధంగాపఠిస్తే అదెంత పెద్దరోగం లేదా బాధైనాసరే అల్లాహ్ దాని బారినుండి ఆ పఠించెవారిని రక్షిస్తాడు. **"అల్‌హమ్దు లిల్లాహిల్లజీ అపానీ మిమ్మబ్తలాకభిహి వఫజ్జలనీ ఆలా కసీరిందిమిమ్మన్ ఖలఖ తఫ్‌జీలా"** (సర్వస్తోత్రాలు అల్లహ్‌కేఅంకితం, ఈ బాధితుడు పడుతున్న బాధల నుండి నన్ను అల్లాహ్‌యే రక్షించాడు. అలాగే ఇతనిపై మరియు తన అనేక సృష్టిరాశులపై నాకు ప్రత్యేక గుణాధిక్యం ప్రసాదించాడు. (దీన్ని తిర్మిజీ 3433, 2729 సహీ పేర్కొన్నారు.)

**43వ అంశం :** మరణ సమీపాన ఈ క్రింది హదీసుల్లో పేర్కొన్న దుఆలు పఠించాలి.

హజరత్ అయిషా (రజియల్లహు అన్హా) ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు తన మరణ సమయాన నన్నానుకుని ఇలా పలుకుతుండగా విన్నాను. **అల్లాహుమ్మ ఈగ్ఫిర్‌లీ వర్‌హమ్నీ వఅల్‌హిఖ్‌నీ బిర్‌రఫీకిల్ అలా** ఓ అల్లహ్ నన్ను క్షమింపుము. నన్ను కరుణింపుము, నాకు ఉత్తమ సహవాసం ప్రసాదించుము. అనగా నన్ను నీ సన్నిధికి పిలుచుకొమ్ము. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

https://teluguislam.net



## మరణ - మృతులు

**44వ అంశం :** అల్లాహ్‌ను కలవాలనే కోరిక ఉండాలి.

హజరత్ ఉబాదా బిన్ సామిత్( ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. ఎవరైతే అల్లాహ్‌ను కలవాలని కోరుకుంటాడో అల్లాహ్ కూడా వారిని కలవాలని కోరుకుంటాడు. ఎవరైతే అల్లాహ్‌ను కలవడానికి ఇష్టపడరో అల్లాహ్ కూడ వారిని కలవ డానికిష్టపడడు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**45వ అంశం :** మృత్యుపట్ల అయిష్టంగా నుండరాదు.

హజరత్ మహమూద్ బిన్ లబీద్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. ఆదం కుమారుడు (ప్రతి మానవుడు) రెండు వస్తువుల పట్ల అయిష్టంగా ఉంటాడు. మృత్యువు పట్ల అయిష్టంగా నుంటాడు. కాని విశ్వాసికి (ముస్లింకు) భయంకర పరిస్థితుల కంటె మృత్యు మేలు, అలాగే ధనకొరత పట్ల అయిష్టంగా ఉంటాడు. కాని ధనం తక్కువగా నుంటే ప్రళయదినాన ప్రశ్న సమస్య తేలికవుతుంది. (దీన్ని అహ్మద్, అల్బానీ గారు అస్‌సహీహ్ 813లో ప్రకటించారు.)

**46వ అంశం :** మృత్యువు కావాలని కోరుకోకూడదు.

హజరత్ అబూహురైరా ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. మీలో ఎవరు కూడ మృత్యువు కావాలని కోరుకోకూడదు. ఎందుకంటే ఎవరైనా సజ్జనులుంటే వారి సత్కార్యాలు ఇంకా పెరుగుతాయి, దుర్జనులైతే క్షమాపణ వేడుకునే అవకాశం లభించవచ్చు, (దీన్ని బుఖారి పేర్కొన్నారు.)

**47వ అంశం :** అత్యంత బాధాకర పరిస్థితుల్లో మృత్యును కోరుకునే విధానం.

హజరత్ అనస్ బిన్ మాలిక్(రఅ) ఇలా తెలిపారు : ప్రవక్త ముహమ్మద్ (సల్లలాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. ఎంతటి బాధ, కష్టం వున్నాసరే ఎవరూ మృత్యువు కోరుకోకూడదు. ఒకవేళ మరణమే కావాలనుకుంటే ఇలా పలకాలి.

ఓ అల్లహ్! నా జీవితం నాకొరకు శుభకరంగా ఉన్నంతవరకు నన్ను సజీవంగా ఉంచుము. ఒకవేళ మృత్యువే నాకొరకు మంచిదైతే నాకు మృత్యువు ప్రసాదించుము. (దీన్ని బుఖారి 1958 పేర్కొన్నారు.)

**48వ అంశం :** అల్లాహ్ మార్గంలో వీర మరణం (షహాదత్) పొందటాన్ని కోరుకోవటం మరియు దానికై ప్రార్థించటం ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు నా ప్రాణం ఎవరిచేతిలో ఉందో అతని ప్రమాణం (అల్లాహ్ ప్రమాణం) నేను అల్లహ్ మార్గంలో వీరమరణం పొందాలని మరల తిరిగి జీవితం మరణం పొందాలని కోరుకుంటున్నాను. (దీన్ని బుఖారి మరియు ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ ఉమర్ ఇలా ప్రార్థించేవారు. ఓ అల్లాహ్! నీ ప్రవక్త నగరమైన మదీనాలో నాకు వీరమరణం ప్రసాదించుము. (దీన్ని బుఖారి ప్రకటించారు.)

https://teluguislam.net



**49వ అంశం** : మరణ వేదన వర్ణించ వీలు కానిది.

హజరత్ ఆయిషా (రజియల్లహు అన్హా) ఇలా తెలిపారు : ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు నా ఒడిలో మరణించారు. ప్రవక్తగారి తర్వాత వేరే ఎవరు అంత మరణవేదన పొందినట్లు నేను చూడలేదు. (దీన్ని బుఖారి పేర్కొన్నారు.)

**50వ అంశం** : మృత్యువును ఎల్లవేళలా జ్ఞప్తియందుంచుకోవాలి.

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. మనోకాంక్షలను నిర్మూలించేదియైన మృత్యువును ఎల్లవేళలా జ్ఞప్తియందుంచుకోండి. (దీన్ని తిర్మిజీ 1877 సహీ, నసాయి, ఇబ్నె మాజా పేర్కొన్నారు.)

**51వ అంశం** : ఎవరైనా మరణ సమీపాన ఉంటే వారివద్ద కూర్చుని "లాఇలాహ ఇల్లల్లాహ్" పఠించటం ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అబుసఈద్(రఅ) మరియు అబుహురైరారజియల్లహ్ అన్హుమా ఇలా తెలిపారు : ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివస్లం) గారు ఇలా బోధించారు. మీలో ఎవరైనా మరణ సమీపాన ఉంటే వారివద్ద "లాఇలాహఇల్లల్లాహ్" పలుకుతూ ఉండండి. (దీన్ని ముస్లిం ప్రకటించారు.)

**52వ అంశం** : మరణమాసన్న సమయాన అల్లాహ్ తప్పక క్షమిస్తాడు అని, మన్నిస్తాడని అల్లాహ్ పట్ల సదభిప్రాయం కలిగిఉండాలి.

హజరత్ జాబిర్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు తన మరణానికి మూడురోజుల ముందు పలుకుతుండగా నేను విన్నాను. మీలో ప్రతి ఒక్కడు తన మరణ సమయాన అల్లాహ్ పట్ల సదభిప్రాయం కలిగి ఉండాలి. (దీన్ని ముస్లిం 453 పేర్కొన్నారు.) హజరత్ అనస్(రఅ) ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) మరణావస్థలోనున్న ఒక యువకుని పరామర్శించ వెళ్ళి ఇలా అన్నారు: ఏమిటాలోచిస్తున్నావు? అతనిలా అన్నాడు : అల్లాహ్ దయనాశిస్తున్నాను. మరియు నా తప్పుల గురించి భయపడుతున్నాను. అప్పుడు ప్రవక్తగారిలా తెలిపారు : (దీన్ని తిర్మిజి 785 హసన్, మరియు ఇబ్నె మాజా పేర్కొన్నారు.)

**53వ అంశం** : మరణ సమీపాన 'కలిమా' లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్రసూలుల్లాహ్ పఠించడం వల్ల మోక్షం లభించగలదు.

**54వ అంశం** : ప్రతి ముస్లిం సుఖాంతం కొరకు ప్రార్థిస్తూ ఉండాలి.

హజరత్ ముఆజ్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. ఎవరైతే అంతిమ క్షణాల్లో "లాఇలాహ ఇల్లల్లాహ్" పలుకుతారో వారికి స్వర్గప్రవేశం తప్పక లభించగలదు. (దీన్ని అబుదావూద్ 2673 సహిహ్ అని పేర్కొన్నారు.)

**55వ అంశం** : శుక్రవారం రాత్రి లేదా దినము ఎవరైనా మరణిస్తే వారు సమాధి బాధల నుండి విముక్తి పొందుతారు.

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ﷺ గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ﷺ గారు సెలవిచ్చారు.

https://teluguislam.net



"శుక్రవారము రాత్రి లేదా దినము ఎవరైనా ముస్లిం మరణిస్తే అతనిని సమాధి బాధల నుండి అల్లాహ్ కాపాడుతాడు. (సహిహ్‌తిర్మిజి - 858)

**వివరణ :** మరణించే వ్యక్తి ఏక దైవారాధకుడై ఉండాలి మరియు ప్రవక్త ﷺ గారి ఆచారాలను (సున్నత్) అనుసరించేవాడై ఉండాలి.

**56వ అంశం : మరణ సమయాన నుదుటిపై చెమటపట్టడం విశ్వాసానికి నిదర్శనం.**

హజరత్ బురైదా ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు పలికారు. విశ్వాసులు (ముస్లింలు) నుదుటి చెమటతో మరణిస్తారు. (దీన్ని తిర్మిజి, నసాయి 1724 సహిహ్ ఇబ్నె మాజహ్ పేర్కొన్నారు.)

**57వ అంశం : అల్లాహ్ మార్గంలో వీరమరణం పొందుటం వల్ల ఒక్క అప్పు తప్ప మిగతా పాపాలన్నీ క్షమింపబడతాయి.**

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా తెలిపారు. అల్లహ్ మార్గంలో వీరమరణం పొందినవారి సర్వపాపాలు క్షమింపబడతాయి. కాని అప్పు మాత్రం క్షమింపబడదు. (దీని ముస్లిం 1084 పేర్కొన్నారు.)

**గమనిక :** పై హదీసులో పేర్కొన్న 'అప్పు' ఇహలోక విధులన్నిటికి వర్తిస్తుందని మత విద్యావేత్తల అభిప్రాయం అల్లాహ్‌కే ఎరుక.

**58వ అంశం : ఆకస్మిక మరణం విశ్వాసులకు (ముస్లింలకు) కరుణ వంటిది. అవిశ్వాసులకు భయంకర శిక్ష వంటిది.**

హజరత్ ఉబైదుల్లాహ్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా పలికారు: ఆకస్మిక మరణం అల్లాహ్ కోపానికి నిదర్శనం, ఆకస్మిక మరణం చింతాకారణం. (దీన్ని అబుదావూద్ 3110 ప్రకటించారు.) కాని బైహఖి, షుఅబుల్ ఈమాన్‌లో మరియు రజీన్ తన పుస్తకంలో ప్రవక్తగారి ఈ పలుకులను కూడ పేర్కొన్నారు: ఆకస్మిక మరణం అవిశ్వాసికి, తిరస్కారికి (ముస్లిమేతరునికి) చింతాకారణం అవుతుంది. కాని ముస్లింకు మాత్రం కరుణ వంటిది.

**59వ అంశం : దుర్మరణం రాకుండా కాపాడమని అల్లాహ్‌ను శరణు వేడుకోవటం ప్రవక్తగారి సదాచారం.**

హజరత్ అబుల్ ఎసర్ తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఈవిధంగా ప్రార్థించేవారు. ఓ అల్లహ్! నామీద ఏదైనా కూలిపోయి దానిక్రింద మరణించకుండా, జారిపోయి మునిగిపోయి కాలిపోయి మరణించకుండా మతిపోవునంతటి వృద్ధాప్యం రాకుండ మృత్యు సమయాన షైతాన్ నాపై దాడిచేయకుండ, నీ మార్గంలో ఈ యుద్ధము చేస్తూ వెనుదిరిగిపోతూ మరణించకుండ, మరియు విషకీటకాల కాటువల్ల మరణించకుండ నన్ను రక్షించి శరణం ప్రసాదించుము. (దీన్ని నసాయి 5105 సహిహ్, మరీయు హాకిం పేర్కొన్నారు.)

**60వ అంశం : ఆత్మహత్య చేసుకునే వారికి నరకమే శాశ్విత నివాసం.**

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా హెచ్చరించారు. ఎవరైనా కొండమీద నుండి దూకి ఆత్మహత్య చేసుకుంటే అతను

https://teluguislam.net



నరకాగ్నిలో కూడ అలాగే దూకుతూ శిక్ష పొందుతూ శాశ్వతంగా ఉంటాడు, ఎవరైనా విషం తిని లేదాత్రాగి ఆత్మహత్య చేసుకుంటే నరకాగ్నిలో కూడ అతను విషాన్ని మింగుతూ శిక్ష పొందుతూ అందులోనే శాశ్వతంగా ఉంటాడు. ఎవరైనా ఏదైనా ఆయుధంతో పొడుచుకొని ఆత్మహత్య చేసుకుంటే అతను నరకాగ్నిలో కూడ అదేవిదంగా ఆయుధంతో పొడుచుకొని శిక్ష పొందుతూ అందులోనే శాశ్వతంగా ఉంటాడు. (దీన్ని బుఖారి పేర్కొన్నారు).

**61వ అంశం :** ఎవరి వద్దనైనా మరణ శాసనానికి వీలుగా తనకు సంబంధించిన విషయముంటే దాన్ని తప్పక వ్రాసి ఉంచుకోవాలి.

హజరత్ ఇబ్నె ఉమర్(రఅ) ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. ఏ ముస్లిం వద్దనైనా మరణ శాసనానికి (వీలునామాకు) సంబంధించిన విషయఖేమైన ఉంటే రెండు రాత్రులు గడవకముందే (అనగా వెంటనే) ఆ శాసనాన్ని వ్రాసి ఉంచుకోవాలి. (దీన్ని బుఖారి మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**62వ అంశం :** ఎవరు కూడ తన మరణ సమయాన తన పూర్తి సొమ్ము నుండి 1/3 భాగం (మూడింత ఒకవంతు) కంటే ఎక్కువ దానం చేయమని శాసించకూడదు. అనగా (1/3 భాగం కంటే ఎక్కువభాగం దానం చేయమని వీలునామాలో వ్రాయకూడదు.)

హజరత్ ఇమ్రాన్(రఅ) ఇలా తెలిపారు ఒక వ్యక్తి తన మరణ సమీపాన తన ఆరుగురు బానిసలకు విడుదల చేశాడు. వారు తప్ప అతని వద్ద వేరే ఆస్తి ఏమీలేదు. అప్పుడు ప్రవక్తగారు ఆ అరుగురిని పిలిపించి వారిని ఇద్దరిద్దరు చొప్పున మూడు భాగాలుగా చేశారు. తర్వాత వారిమధ్య ఖురావేశారు (అనగా అనేక వస్తువుల మధ్య కొన్ని వస్తువులను వేరుచేయటానికి ఉపయోగించే ఒక విధానం) అందు ఇద్దరిని విడుదల చేసి మిగతా నలుగురిని ఆ చనిపోయినతని ఆస్తిలోనే (అతనివారసుల కోసం) బానిసలుగా ఉంచారు. అతనలా నాశనం చేసినందుకు కోపం వ్యక్తం చేసి మందలించారు. (దీన్ని ముస్లిం 1194 పేర్కొన్నారు).

**63వ అంశం :** మరణం తర్వాత మృతుని కన్నులు మూసివేయాలి.

**64వ అంశం :** మృతునివద్ద మంచి మాటలు మరిసద్వచనాలే పలకాలి.

హజరత్ షద్దాద్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు మీరు మృతులను చూడటానికి వెళ్ళినప్పుడు ఆ మృతుల కన్నులు మూసివేయాలి. ఆత్మపోతుండగా చూస్తూ కన్నులలాగే తెరుచుకుని ఉండిపోతాయి. మృతుల వద్ద సద్వచనాలే పలకండి మృతుని బంధువులు ఏమైతే పలుకుతారో దానిపై దేవదూతలు ఆమీన్ (ఓ అల్లహ్ ఈ ప్రార్ధనా వచనాలను పూర్తిచేయుము) అంటారు. (దీన్ని అహ్మద్ మరియు ఇబ్నెమాజా 1190 హసన్ అని పేర్కొన్నారు.)

**65వ అంశం :** ఎవరైనా ముస్లిం మరణించినట్లు తెలిస్తే ఈ క్రింది హదీసులో పేర్కొన్నట్లు పలకాలి.

హజరత్ ఉమ్మె సల్మా (రజియల్లహుఅన్హా) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా హితవు చేశారు. ఏ ముస్లింకైనా బాధ లేదా కష్టం కలిగితే అతను అల్లాహ్ ఆదేశం ప్రకారం ఈవిధంగా పలకాలి. "ఇన్నలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్

https://teluguislam.net



**అల్లాహుమ్మ అజిర్నీ ఫీముసీబతి వఖ్లుఫ్లీ ఖైరంమిన్హా"**
(మేమందరం అల్లాహ్ దాసులం, చివరకు మేమందరం ఆయన సమక్షానికే పోవలసి ఉంది. ఓ అల్లాహ్ నా కష్టాల్లో నన్ను రక్షించుము. నా కష్టాలకు బదులుగా మంచి పిరిస్థితి, మంచి మార్గం, మంచి అవకాశం, మంచి వస్తువు ప్రసాదించుము) ఇలా పలికితే అల్లాహ్ అతన్ని రక్షించి ఆ కష్టాలకు బదులుగా అతి మంచి పరిస్థితి లేదా వస్తువు ప్రసాదిస్తాడు. (దీన్ని ముస్లిం 487 ప్రకటించారు.)

**66వ అంశం :** మృతునిపై దుప్పటి లేదా వస్త్రం కప్పాలి.

హజరత్ ఆయిషా (రఅ) ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) మరణించిన తర్వాత ఆయనపై ఒక దుప్పటి కప్పబడింది. (బుఖారి ముస్లిం)

**67వ అంశం :** మృతుడు ఋణగ్రస్తుడై ఉంటే అతని వారసులు వెంటనే ఋణం (అప్పు) తీర్చాలి.

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు: ఎవరైనా ఋణగ్రస్తుడై మరణిస్తే అతని అప్పు తీరేవరకు అతని ఆత్మ స్వర్గంలో పోకుండా మధ్యలోనే (వ్రేలాడుతూ) ఉంటుంది. (దీన్ని అహ్మద్ ఇబ్నెమాజా2413, తిర్మిజి1078 పేర్కొన్నారు.)

**68వ అంశం :** మరణ వార్త ఇతరులకు తెలపటం ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అబూహురైరా(రఅ) ఇలా తెలిపారు. నజ్జాషి అనునొక ముస్లిం మరణించగా అదేరోజున ప్రవక్తగారు ఇతరులకందరికీ ఆ వార్త తెలిపారు. తర్వాత వారందరిని తనవెంటగొని ముసల్లా (నమాజ్ ఆచరించే మైదానం)లో వారిని వరుసగా నిలబెట్టి నమాజ్ జనాజా ఆచరించారు. ఈ నమాజ్ యందు నాలుగుసార్లు తక్బీర్ (అల్లాహు అక్బర్) పలికారు. (బుఖారి, ముస్లిం)

**69వ అంశం :** మరణించే వ్యక్తి యొక్క మంచి గుణాలను వర్ణించాలి కాని అతని చెడులను బయట పెట్టరాదు.

1) హజ్రత్ ఆయిషా (రఅ) గారు ఉల్లేఖించారు. ప్రవక్త (సఅసం) గారి ముందు ఒక మరణించే వ్యక్తి యొక్క చెడులను బయటపెట్టడం జరిగింది. అప్పుడు ప్రవక్త (సఅసం) గారు ఇలా సెలవిచ్చారు. "మరణించిన వారిసద్గుణాలు తప్ప చెడులను బయటపెట్టరాదు" (నసయీసహీహ్ 1935)

2) హజ్రత్ ఆయిషా (రఅ) గారు ఉల్లేఖించారు. ప్రవక్త (సఅసం) గారు సెలవిచ్చారు. "మృతులను తిట్టకండి. ఎందుకంటే వారు చేసిన పనులకు ప్రతిఫలం వారు అనుభవించారు" (నసయీసహీహ్ 1936 బుఖారీ 1396)

**70వ అంశం :** దు:ఖాన్ని అపులో పెట్టకుండా గట్టిగా ఏడ్వటం, అరుస్తూ శోకాలు పెట్టటం, మాతం చేయటం (శోకగీతాలు పాడటం హరాం నిషిద్ధం.)

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలాపలికారు. ముఖాన్ని కొట్టుకునేవారు (నెత్తీ, నోరూ బాదుకునే వారు

https://teluguislam.net



సామాన్యంగా దు:ఖించే సమయంలో, బట్టలు చింపుకునేవారు, అజ్ఞానకాలము నాటి అరుపులు అరిచేవారు మాకు చెందినవారు కాజాలరు. (అనగా ఇస్లాం మతానికి చెందినవారు కాజాలరు. ముస్లింలు కాజాలరు.) (దీన్ని బుఖారి మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**71వ అంశం :** మృతుని సంబంధీకులు గట్టిగా ఏడ్చినా మృతుడు శిక్షించబడును.

**72వ అంశం :** ఏ ఇంటిలో నౌహ (అరుస్తూ శోకాలు), మాతం (శరీరాన్ని గాయపర్చుకుని బాధను వ్యక్తం చేయటం) మొదలగు అలవాట్లుంటే, ఆ ఇంటి వ్యక్తి తన ఇంటివారిని వారించకుండా చనిపోతే, ఆ ఇంటివారు అతనికై నౌహ, మాతం చేస్తే ఆ మృతునికి కూడ శిక్ష ఇవ్వబడుతుంది.

హజరత్ ముగీరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా హెచ్చరించారు. ఎవరైనా ఎవరి కొరకైనా నౌహ, మాతంలు చేస్తే ఆ చేసేవారితో పాటు ఆ మృతునికి కూడ శిక్ష ఇవ్వబడుతుంది. (దీన్ని బుఖారీ, ముస్లిం పేర్కొన్నారు.)

**73వ అంశం :** ఎవరైనా చనిపోతూ తనకొరకు నౌహ, మాతం చేయాలని చెబితే ఆ పాపకార్యాల పాపం ఆ చేసేవారికి, ఆ మృతునికి తగులుతుంది.

హజరత్ ఇబ్నె ఉమర్(రఅ) తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా హెచ్చరించారు. ఎవరైనా మృతుని గురించి నౌహ మాతంలు చేస్తే ఆ చేసేవారితోపాటు ఆ మృతునికి కూడ భయంకర శిక్ష ఇవ్వబడుతుంది.(బుఖారీ, ముస్లిం)

**74వ అంశం :** ఎవరైనా మరణించినపుడు ఓర్పు వహిస్తే ప్రతిఫలంగా స్వర్గం లభిస్తుంది.

**75వ అంశం :** దుఃఖం లేదా బాధ కలిగిన వెంటనే ఓర్పు వహించడం అత్యంత పుణ్యకార్యం.

హజరత్ అబూ ఉమామా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలికారు: అల్లాహ్ తన దాసులకిలా శుభ సందేశమిచ్చుచున్నాడు: ఓ ఆదం కుమారుడా! నీకు బాధ కలిగిన వెంటనే ఓర్పు వహించి నా వద్ద పుణ్యఫలాన్నాశిస్తే నీకు తప్పక స్వర్గం ప్రసాదిస్తాను. (దీన్ని ఇబ్నె మాజా 1298 హసన్ అని పేర్కొన్నారు.)

**76వ అంశం :** మృతదేహాన్ని చుంబించవచ్చు.

**77వ అంశం :** మృతుని గురించి నిశ్శబ్దంగా కన్నీరు కార్చిన పరవాలేదు.

హజరత్ అనస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్తగారి కూతురి ఖనన సమయాన నేను ప్రవక్తగారి చెంతనే ఉన్నాను. ప్రవక్తగారు సమాధి వద్ద కూర్చున్నారు. ఆయన కనులనుండి కన్నీరు కారుచుండగా నేను చూశాను. (దీన్ని బుఖారీ ప్రకటించారు.)

హజరత్ ఆయిషా(రఅ) ఇలా తెలిపారు. అబుబక్ర్ (రజియల్లాహు అన్హు) గారు ప్రవక్తగారి మృతదేహాన్ని (నుదుటి పై) చుంబించారు. (దీన్ని ఇబ్నెమాజా 1192 సహీహ్ అని పేర్కొన్నారు.)

హజరత్ ఆయిషా(రఅ) ఇలా తెలిపారు. సఅద్‌బిన్‌ముఆజ్ (రజియల్లహు అన్హు) గారు మరణించినపుడు ఆయన వద్దకు ప్రవక్తగారు, అబుబక్ర్‌గారు, ఉమర్‌గారు చేరుకున్నారు. అల్లాహ్ ప్రమాణం! నేను నా గదిలో నుండియే బయట అబుబకర్ మరియు ఉమర్ ఏడ్చుచుండగా వారి గొంతులను విడివిడిగా గుర్తుపట్టాను. (దీన్ని అహ్మద్1939 మున్తఖల్ అఖ్బార్)

https://teluguislam.net



హజరత్ ఆయిషా(రఅ) ఇలా తెలిపారు. ఉస్మాన్ బిన్‌మజఉన్ గారి మృతదేహాన్ని ప్రవక్తగారు ఏడుస్తూ చుంబించారు. అప్పుడు ప్రవక్తగారి కన్నీళ్ళు జారి ఉస్మాన్‌గారి ముఖంపై పడినవి. (దీన్ని తిర్మిజి అబుదావూద్, ఇబ్నెమాజా1456 పేర్కొన్నారు.)

**78వ అంశం :** ఓర్పు సహనాల వల్ల నరకం నుండి రక్షణ మరియు స్వర్గంలో గొప్ప స్థానం మరియు గొప్ప గృహం లభిస్తాయి.

హజరత్ అబూసఈద్(రఅ) ఇలా తెలిపారు. కొందరు స్త్రీలు ప్రవక్తగారి వద్ద ఇలా విన్నపించుకున్నారు: మమ్ములను ప్రత్యేకంగా బోధించడానికి నియమించండి. ఆ ప్రకారమే ప్రవక్తగారొకరోజు ప్రసంగిస్తూ ఇలా పలికారు. ఎవరైనా స్త్రీయొక్క ముగ్గురు పిల్లలు మరణిస్తే దానిపై ఆమె ఓర్పు వహిస్తే ఆ పిల్లలు తమ తల్లిని నరకాగ్ని నుండి రక్షిస్తారు. ఒక స్త్రీ యిలా ప్రశ్నించింది: ఎవరికైనా ఇద్దరు పిల్లలు చనిపోతే? ప్రవక్తగారిలా జవాబిచ్చారు. ఇద్దరు పిల్లలు చనిపోయినా సరే వారు తమ తల్లిని నరకాగ్ని నుండి రక్షిస్తారు. (బుఖారీ పేర్కొన్నారు)

హజరత్ అబూమూసా అష్అరీ (రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. ఎవరైనా విశ్వాస ముస్లిం యొక్క పిల్లవాడు (లేదా పిల్ల) చనిపోతే అల్లహ్ తన దూతలనిలా ప్రశ్నిస్తాడు. మీరు నా దాసుని పిల్లవాడిని తీసుకున్నారా (ఆత్మను తీసుకున్నారా?) అవును అని దూతలంటారు. మరల అల్లహ్ ఇలా ప్రశ్నిస్తాడు: మీరతని హృదయభాగాన్ని (అతని ప్రియ సంతానాన్ని) తీసుకున్నారా? మరల అవునని వారు జవాబిస్తారు. అప్పుడు నా దాసుడు ఏమి పలికాడని అల్లాహ్ ప్రశ్నిస్తాడు. దూతలిలా అంటారు. అతను నిన్ను స్తుతించి ఇన్నాలిల్లాహి వఇన్నాఇలైహిరాజిఊన్ (మేమందరం అల్లహ్‌కే సొంతం, మేమందరం అల్లాహ్ సమక్షానికే చేరవలసి వుంది) అని పలికాడు. అప్పుడు అల్లాహ్ ఇలా పలుకుతాడు. నా దాసునికై స్వర్గంలో ఒక గొప్ప గృహం నిర్మించండి. దానికి స్తోత్రపు గృహం అని పేరు పెట్టండి (అహ్మద్ తిర్మిజీ 814).

**79వ అంశం :** బాల్యంలోనే (యవ్వనానికి ముందే) మరణించిన ముస్లిం పిల్లలు స్వర్గవాసులవుతారు.

హజరత్ బరా(రఅ) ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారి కుమారుడు ఇబ్రాహీం చనిపోయినపుడు ప్రవక్తగారిలా పలికారు: స్వర్గంలో అతనికి పాలిచ్చే స్వర్గపు స్త్రీ పాలిచ్చుచున్నది. (దీన్ని బుఖారి పేర్కొన్నారు.)

**80వ అంశం :** బాల్యంలోనే చనిపోయిన ముస్లిమేతరుల పిల్లల అంతిమ నివాసమేమిటో అల్లహ్‌కే తెలుసు.

హజరత్ అబూహుర్రైరా(రఅ) ఇలా తెలిపారు. ముష్రిక్‌ల (బహుదైవారాధికుల) పిల్లల గురించి (వారు బాల్యంలోనే చనిపోతే ఏమవుతుందో) ప్రవక్తగారిని ప్రశ్నించగా ఆయనిలా జవాబిచ్చారు. వారి (కార్యాలు) గురించి అల్లహ్‌కే తెలుసు (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**81వ అంశం :** విశ్వాసులైన (మోమిన్) భార్య భర్తలు మరణించిన తర్వాత కూడా వారి అనుబంధం కొనసాగుతుంది.

హజరత్ ఆయిషా (రఅ)గారు ఉల్లేఖించారు. హజ్రత్ జిబ్రీల్ (అలైహిస్సలాం) గారు పచ్చని

https://teluguislam.net



పట్టువస్త్రములో హ(జ్రత్ ఆయిషా (రజి) గారి చిత్రమును కప్పి ప్రవక్త ﷺ గారి దగ్గరకు వచ్చి "ప్రవక్తా ﷺ ఈమే ఇహపర లోకాల్లో మీ భార్యామణిగానే కొనసాగుతారు. (సహీ తిర్మిజీ 3041)

**మరణం – మృతులు ఈ భాగంలో ప్రవక్తగారి సదాచారాలతో, ఆయన అనుచరుల సదాచారాలతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు.**

1. మృతుని తలవద్ద ఖుర్ఆన్ ఉంచటం.

2. మరణించేవాని వద్ద సూరయే యాసీన్ పఠించటం. (జయీఫ్ అబుదావూద్ 3121)

3. మృతుని గోళ్ళు, వాని క్రింది వెంట్రుకలు తీయటం.

4. శుక్రవారం నాడు మరణించే వానికి ఒకటి రెండు ఘడియలు తప్ప ఇక శిక్ష ఉండదని విశ్వసించటం.

5. మృతుని ముఖాన్ని ఖిబ్లా దిక్కు త్రిప్పటం.

6. మృతుని మంచం చుట్టూ చేరి స్మర్ణం చేయటం.

7. మృతునిపై "ఫాతిహా" అంటూ చేతులెత్తి చదవటం.

8. మరణించిన వారి పేర 'నాత్'లు పద్యాలు, ఖవాలీలు, పాటలు పాడటం, ఆ పాటలపై డబ్బులు వసూలుచేయటం.

9. రాహదారి చేయటం (అనగా మృతుని ఎత్తడానికి ముందు చెంత ధాన్యముంచి ఖననం తర్వాత ఆ ధాన్యాన్ని పేదలకు పంచి పెట్టడం)

10. మృతుని వద్ద సూరయే బఖరా పఠించడం.

11. హీలా చేయటం, అనగా మృతుని ఎత్తడానికి ముందు అతనిపై ఖుర్ఆన్ ఉంచి తర్వాత దానికి సమానంగా ధాన్యం దానం చేయడానికి లేదా ఇమాముకు ఇవ్వటం.

12. ఎవరైనా స్త్రీ చనిపోతే ఆమె భర్తను ఆమెకై నిషిద్ధ పురుషునిగా, అపరిచితునిగా భావించటం.

https://teluguislam.net



## అనుశోకము - ఊరడింపు

**82వ అంశం :** అనుశోకం (మృతుని బంధువులను ఊరడించడం) ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అనస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. ఎవరైనా ముస్లిం తన ముస్లిం సోదరుని కష్టకాలంలో ఊరడిస్తే అల్లాహ్ ప్రళయదినాన అతనికి అతి అందమైన విలువైన ఆకుపచ్చని దుస్తులు ధరింపజేసి ఆనందం ప్రసాదిస్తాడు. ఆ ఆనందం ప్రసాదించటం ఏమిటని ప్రశ్నించగా ఆయనిలా వివరించారు. అందరూ మెచ్చుకునేట్లు చేస్తాడు. (దీన్ని ఖతీబ్ మరియు ఇబ్నె అసాకిర్, అల్బానీగారు అహ్కాముల్ జనాయిజ్ పేజి163లో పేర్కొన్నారు.)

**83వ అంశం :** మృతుని సంబంధితులకు ఈ క్రింది హదీస్‌లో పేర్కొన్నవిధంగా ఊరడింపు కలిగించాలి.

**84వ అంశం :** మృతునికై ప్రార్థించే సమయాన స్వయంగా తనకొరకు కూడా ప్రార్థించుకోవాలి.

**85వ అంశం :** మృతుని వద్ద కూర్చుని మంచి మాటలే పలకాలి.

హజరత్ ఉమ్మెసలమా (రజియలహు అన్హా) ఇలా తెలిపారు అబుసల్మా చనిపోయినప్పుడు ప్రవక్తగారు పరామర్శించడానికి వచ్చారు. అతని కనులు తెరిచివుంటే వాటిని మూసివేసి ఇలా పలికారు. ఆత్మ శరీరం నుండి విడిపోయినప్పుడు కనులు దాన్నే చూస్తూ ఉండిపోతాయి. ఆయన పలుకులు విని అతని బంధువులు దుఃఖం పట్టలేక బిగ్గరగా ఏడ్వసాగారు. అప్పుడు ప్రవక్తగారు ఊరడిస్తూ ఇలా పలికారు. దుఃఖం సమయంలో తప్పుడు పలుకులు తప్పుడు ప్రార్థనలు కాక మీకు మా మృతునికి మంచి జరగాలని పలుకుతూ ప్రార్థించండి. మీ పలుకులపై దైవదూతలు 'ఆమీన్'

اللهمَّ اغْفِرْ لأَبِى سَلَمَةَ وَارْفَعْ دَرَجَتَهُ فِى الْمَهْدِيِّيْنَ وَاخْلُفْهُ فِى عَقْبِهِ فِى الْغَابِرِيْنَ وَاغْفِرْلَنَا وَلَهُ يَا رَبَّ الْعَالَمِيْنَ

وَافْسَحْ لَهُ فِى قَبْرِهِ وَنَوِّرْ لَهُ فِيْهِ رَوَاهُ مُسْلِمٌ.(٢)،

(ఓ అల్లహ్! ఈ ప్రార్థనలను స్వీకరింపుము) అంటారు. తర్వాత ప్రవక్తగారు మృతునికై ఇలా ప్రార్థించారు. ఓ అల్లాహ్! అబూసల్మాను క్షమింపుము, సన్మార్గాన్ని పొందిన సజ్జనుల్లో అతని స్థానాన్ని ఉన్నతపర్చుము. అతని తర్వాత అతని బంధువులకై నీవే అతని ప్రాతినిధ్యం వహించుము. (అనగా అతను లేని లోటు తీర్చి ప్రతిఫలంగా మంచి సదుపాయం కల్పించి వారిని రక్షింపుము) ఓ అల్లాహ్! సర్వలోకాల ప్రభువా! మమ్ము రక్షింపుము. ఈ మృతుని క్షమింపుము. అతని సమాధిని అతనికై విశాలపర్చుము. అతని సమాధిలో అతనికై కాంతి ప్రసాదించుము. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

గమనిక : మృతునికై అరబీలో ఇలా ప్రార్థించాలి. ఉదాహరణకు మృతుని పేరు అహ్మద్ ఐతే ప్రార్థనలో అతని పేరు పేర్కొనాలి. అనగా ఎవరు మరణిస్తే వారి పేరు ఈ క్రింది దూఆలో అహ్మద్ పేరు ఇవ్వబడుతుంది.

**86వ అంశం :** ఎవరైనా చనిపోతే అతనికై మూడు రోజులకంటే ఎక్కువ శోకించరాదు.

https://teluguislam.net



**87వ అంశం :** ఎవరైనా పురుషుడు మరణిస్తే అతని భార్య అతని గురించి నాలుగు నెలల పదిరోజుల కంటె ఎక్కువ శోకించరాదు.

హజరత్ ఉమ్మె హబీబా మరియు జైనబ్(రఅ) ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్ﷺ గారు ఇలా బోధించారు. అల్లాహ్ మరియు అంతిమ దినం పై విశ్వాసమున్న ఏ స్త్రీ కూడ మృతుని గురించి మూడురోజులకు మించి శోకించరాదు. భర్త మరణిస్తే మాత్రం నాలుగు నెలలు పదిరోజుల వరకు శోకించవచ్చు. (బుఖారీ ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ అబ్దుల్లాహ్ బిన్‌జఫర్ (రజియల్లాహు అన్‌హూ) ఇలా తెలిపారు. జఅఫర్‌గారి మరణం తర్వాత వారింటికి పరామర్శా ఊరడింపుకై వచ్చే వారికై మూడురోజుల వరకు అనుమతిచ్చి, తర్వాత స్వయంగా ఆయన వచ్చి ఇలా పలికారు: ఈ రోజు తర్వాత నా సోదరుడైన జఅఫర్ గురించి మీరు శోకించవద్దు.(దీన్ని అబుదావూద్, నసాయి 4823 సహీహ్ అని పేర్కొన్నారు.)

ఇబ్నె సీరీన్ ఇలా తెలిపారు. ఉమ్మె అతియ్య కుమారుడు చనిపోయినపుడు మూడుదినాల తర్వాత ఆమె శోకం విడనాడిందనటానికి నిదర్శనంగా పసుపు పచ్చని రంగు తెప్పించి దాన్ని కొద్దిగా దుస్తులకు పూసుకుని ఇలా తెలిపింది: కానీ భర్త గురించి కాక, (అనగా భర్త గురించి నాలుగు నెలల పదిరోజుల వరకు శోకించవచ్చు.) (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**88వ అంశం :** మరణించినతని ఇంటివారికై భోజనాహారాలు పంపించటం ప్రవక్తగారి సదాచారం.

హజరత్‌అబ్దుల్లహ్‌బిన్ జాఫర్(రఅ) ఇలా తెలిపారు జాఅఫర్ గారి మరణవార్త తెలిసినప్పుడు ప్రవక్తగారు ఇలా తెలిపారు. జాఅఫర్ ఇంటివారికై ఆహార సదుపాయం చేయండి. దుఃఖం కారణాన వారు తమపనులు చేసుకోలేరు. (దీనిని తిర్మిజీ, అబుదావూద్, ఇబ్నెమాజా1306 హసన్ అని పేర్కొన్నారు.

**89వ అంశం :** ఊరడింపు పరామర్శల సమయాన మృతుని సంబోధిస్తూ గట్టిగా ఏడ్వటం, అరుస్తూ శోకించటం, బట్టలు చించుకోవటం, మాతం చేయటం (శరీరాన్ని గాయపర్చుకోవటం, బాదుకోవటం) ఇవన్నీ నిషిద్ధ పనులు మరియు పాపకార్యాలు.

హజరత్ అబుమాలిక్(రఅ) ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. అజ్ఞానకాలం నాటి పనులు తప్పని తెలిసినా తర్వాతి వారు వాటిని విడనాడరు. అందులో నాలుగు ప్రత్యేక పాపకార్యాలు.

1.తన వంశంగొప్పదని గర్వించడం. 2.ఇతరుల వంశాలను, కులాలను నిందిచడం. 3. వర్షాలకై నక్షత్రాలను వేడుకోవటం. 4. మృతునిపై నౌహ చేయటం (అందరు సమావేశమై గట్టిగా ఏడ్వటం) తర్వాత ప్రవక్తగారిలా హెచ్చరించారు. నాయిహా (అనగా అజ్ఞానకాలంలో మృతునిపై ఏడ్వటానికి డబ్బులు తీసుకుని ఏడ్చే ప్రత్యేక కిరాయి స్త్రీ) తన మరణానికి ముందే క్షమాపణ వేడుకోకపోతే ప్రళయదినాన అందరియెదుట నిలబెట్టబడి మండుతున్న గంధకిపుల్లంగా మరియు తీవ్రంగా దురదకలిగించే అంగీక తొడిగింపబడుతుంది.(దీన్ని ముస్లిం463 పేర్కొన్నారు.)

హజరత్ ఉమ్మె అతియ్య(రఅ) ఇలా తెలిపారు. మేము (స్త్రీలు) మృతులపై నౌహ (బిగ్గరగా శోకాలు) చేయకూడదని ప్రవక్తగారు మాచేత వాగ్దానం చేయించారు. (బుఖారి, ముస్లిం)

https://teluguislam.net



**90వ అంశం :** ఊరడింపు, పరామర్శల సమయాన నిశ్శబ్దంగా కన్నీరు కార్చినా ఏడ్చినా పరవాలేదు.

హజరత్ అనస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్తగారి కూతురి ఖనన సమయాన నేను ప్రవక్తగారి చెంతనే ఉన్నాను. ప్రవక్తగారు సమాదివద్ద కూర్చున్నారు. ఆయన కనులనుండి కన్నీరుకారుచుండగా నేను చూశాను.(దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**91వ అంశం :** మృతుని ఇంట చిన్నదినం, పెద్దదినం అంటూ భోజన ఏర్పాట్లు నిషేధం.

హజరత్ జరీర్‌బిన్ అబ్దుల్లాహ్(రఅ) ఇలా తెలిపారు. మృతుని ఖననం తర్వాత మృతుని వారి ఇంట సమావేశం కావటం, వారివద్ద భోజనం చేయటం కూడా 'నౌహ' అనే పరిగణించేవారము. (దీన్ని అహ్మద్, అల్బానీగారు ఇబ్నెమాజాలో1308సహీహ్‌పేర్కొన్నారు.)

**అనుశోకము-ఊరడింపు ఈ విభాగంలో ప్రవక్తగారి సదాచారాలు మరియు అయన అనుచరుల సదాచారంతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు:**

1. ఊరడింపుకై చేతులెత్తి ప్రార్థించటం.

2. ఊరడింపు సమయాన చేతులెత్తి "ఫాతిహా" చదవటం.

3. ఊరడింపుకై వచ్చిన వ్యక్తి తనకంటే ముందు వచ్చిన వారిని సామూహికంగా ప్రార్థించమని కోరటం.

4. మృతుని ఇంట లేదా వేరే ప్రత్యేక ప్రదేశాన ఊరడింపు పేరుతో మూడురోజుల కంటే ఎక్కువ సమావేశం కావటం.

5. మరణం తర్వాత మొదటి షబె బరాత్ (ష అబాన్ పదిహేనవ రాత్రి) లేదా మొదటి పండుగ దినాన మళ్ళీ శో, అనుశోకాలు ప్రారంభించటం.

https://teluguislam.net



## శవశుభ్రత (శవానికి స్నానం చేయించుట)

**92వ అంశం :** శవానికి స్నానం చేయించటానికి మునుపు కాస్త పరిశీలనగా చూసి అతని కడుపులోని మలినాలు బయటపడి వుంటే వాటిని దూరం చేసి శరీరాన్ని శుభ్రపర్చాలి.

**93వ అంశం :** మృతుని అతి సమీప బంధువులు మృతుని ఖనన సమయాన సమాధిలో దిగాలి.

హజరత్ అలి(రజి) ఇలా తెలిపారు నేను ప్రవక్తగారి శరీరానికి స్నానం చేయించాను. ఆయన పరిశుద్ధ శరీరాన్ని పరీక్షించాను, గానీ ఏవిధమైనా మలినమూ కానరాలేదు. ఎందుకంటే ప్రవక్తగారు సజీవస్థితిలో పరిశుద్ధంగా ఉన్నట్లే మరణం తర్వాత కూడా పరిశుద్ధంగానే ఉన్నారు. ఆయన ఖనన సంస్కారాలకై నలుగురుని ప్రత్యేకంగా నియమింపబడినారు. వారు: అలీ (ప్రవక్తగారి అల్లుడు), అబ్బాస్ (ప్రవక్తగారి పినతండ్రి), వారు ప్రవక్తగారి శరీరాన్ని సమాధిలో దించి ఆ తర్వాత ఇటుకలు పేర్చారు. ఫజల్ (ప్రవక్తగారి పినతండ్రిగారి కుమారుడు), సాలిహ్ (ప్రవక్తగారు స్వేచ్ఛ కల్పించిన బానిస లేదా సేవకుడు వారు ప్రవక్త గారి శరీరాన్ని సమాధిలో దించి ఆ తర్వాత ఇటుకలు పేర్చారు. సత్య స్వేచ్ఛ ఆధారాలతో హాకిం మరియు బైహఖీ, అల్బానీగారు అహకాముల్ జనాయిజ్ పేజి148లో పేర్కొన్నారు.)

**94వ అంశం :** శవానికి స్నానం చేయించే ముందు ఆ శవానికి వజూ చేయించాలి.

**95వ అంశం :** శవస్నానానికై వాడే నీటిలో రేగాకులు వేయటం సదాచారం. "నీటిని కొద్దిగా వేడిచేస్తే మంచిది."

**96వ అంశం :** బేసి సంఖ్యలో (మూడు ఐదు లేక ఏడుసార్లు) నీరుపోస్తూ స్నానం చేయించాలి.

**97వ అంశం :** చివరిసారిలో పోసే నీటిలో కర్పూరం వేయటం సదాచారం.

**98వ అంశం :** శవం స్త్రీదైతే స్నానం చేయించిన తర్వాత వెంట్రుకలను మూడు జడలుగా అల్లి వెనుకకు వేయాలి.

హజరత్ ఉమ్మె అతియ్యా(రజి) ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహివసల్లం) గారి పుత్రిక జైనబ్ (రజియల్లాహు అన్హా) యొక్క మృతదేహానికి స్నానం చేయించు సమయాన ప్రవక్తగారు వచ్చి ఇలా పలికారు. ఆమెకు నీరు మూడుసార్లు, ఐదుసార్లు లేదా అవసరమనుకుంటే ఇంకా ఎక్కువసార్లు నీరుపోసి స్నానం చేయించండి. ముందు ఆ నీటిలో రేగాకు వేయండి. చివరిసారి కర్పూరం కలిపిన నీరు పోయండి. పూర్తయిన తర్వాత నాకు తెలపండి: స్నానం పూర్తయిన పిమ్మట ఆయనకు తెలుపగా ఆయన తన వస్త్రం మావైపు విసరి దాన్ని ఆ మృతదేహానికి చుట్టమని తెలిపారు. మరొక హదీస్‌లో అయనిలా పేర్కొన్నట్లు తెలుపబడింది. ఆమెకు బేసి సంఖ్యలో అనగా మూడు, ఐదు లేదా ఏడుసార్లు నీరుపోసి స్నానం చేయించండి. ఆమెను శుభ్రపరచునప్పుడు వజూ చేయించే సమయాన ఆమె కుడిభాగం నుండి ప్రారంభించండి. తర్వాత ఉమ్మె అతియ్యా ఇలా తెలిపారు. ఆమె వెంట్రుకలను మూడు జడలుగా అల్లి ఆమె వెనుకభాగాన వేశాము. (దీన్ని బుఖారి మరియు ముస్లిం పేర్కొన్నారు.)

https://teluguislam.net



**99వ అంశం :** మృతదేహానికి సమీప బంధువు మతాఆదేశాలు తెలిసినవాడు స్నానం చేయించాలి. అటువంటి వారు లేకపోతే దైవభక్తి కలిగిఉన్న ఇస్లాం మత విద్యావేత్త ఎవరైనా స్నానం చేయించాలి.

**100వ అంశం :** మృతుని స్నానం చేయించే వ్యక్తి మృతుని లోపాలను దాచదగిన విషయముంటే కప్పి ఉంచితే అల్లాహ్ అతని పాపాలను క్షమిస్తాడు.

హజ్రత్ అబూ ఉమామ (రఅ) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త (సఅసం) గారు ఇలా సెలవిచ్చారు. ఎవరైతే మృతున్ని స్నానం చేయించినప్పుడు మృతునిలో ఏదైనా లోపాన్ని చూసి బయటపెట్టకుండా దాచితే అల్లాహ్ కూడా స్నానం చేయించే వ్యక్తి పాపాలను దాస్తాడు. ఇంకా ఎవరైనా ఒక ముస్లిం మృతునికి శవవస్త్రాలను కల్పిస్తాడో అలాంటి వారికి (తీర్పుదినం నాడు) అల్లాహ్ "సుందుస్" వస్త్రాలు ధరింపచేస్తాడు.(తిబ్రాని అల్బానీగారి అససహీహ్ 2353)

**101వ అంశం :** మృతుని స్నానం చేయించేటప్పుడు పరదా (తెరబాటు) పెట్టడం తప్పనిసరి.

హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ(రఅ) గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త గారు ﷺ ఇలా సెలవిచ్చారు. "ఏ పురుషుడైనా సరే పరపురుషుల మర్మాంగాలను చూడరాదు. మరియు ఏ స్త్రీ కూడా పర స్త్రీల మర్మాంగాలను చూడరాదు. (ముస్లిం)

**102వ అంశం :** మృతునికి స్నానం చేయించిన వాడు స్వయంగా స్నానం చేస్తే మంచిది. ఒకవేళ చేయకపోయినా పరవాలేదు.

హజరత్ అబుహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహిసల్లం) గారు ఇలా పలికారు. శవానికి స్నానం చేయించిన వారు స్వయంగా స్నానం చేయాలి. శవాన్ని మోసినవారు వజూ చేయాలి. (దీన్ని తిర్మిజీ,993, 791 సహీహ్,నసాయి పేర్కొన్నారు)

హజరత్ ఇబ్నె అబ్బాస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. మీరు మృతులకు స్నానం చేయించి తర్వాత స్వయంగా స్నానం చేయనవసరం లేదు. మృతదేహం అపవిత్రమూ కాదు. మలిన వస్తువు కాదు. మీరు చేతులు కడుక్కుంటే చాలు. (హాకిం బైహఖీ,అల్లామా అల్బానీగారి అహకాముల్ జనాయిజ్ పేజి53)

**103వ అంశం :** షహీదులకు (అల్లాహ్ మార్గంలో వీరమరణం పొంది వీరస్వర్గం పొందిన వారికి) స్నానం చేయించనవసరం లేదు.

హజరత్ జాబిర్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్తగారు ఉహద్ యుద్ధములో వీరమరణం పొందిన మృతులను ఒక్కొక్క వస్త్రంలో ఇద్దరు చొప్పున శవ వస్త్రధారణ చేసి ఆ ఇద్దరిలో ఖుర్ఆన్ ఎక్కువగా ఎవరికి కంఠస్థంగా ఉందో అడిగి జవాబు ప్రకారం సమాధిలో ముందు ఆ ఎక్కువ జ్ఞానం గలవానిని ఉంచేవారు ఆ తర్వాత ఆయనిలా పలికారు. ఈ వీర స్వర్గవాసులందరికి పుణ్యకార్యాల గురించి నేను అంతిమ దినాన అల్లాహ్ సమక్షాన సాక్ష్యమిస్తాను. తర్వాత వారందరినీ వారి రక్తసిక్త శరీరాలు మరియు దుస్తులతో పాటే సమాధుల్లో ఖననం చేయించారు. వారికి స్నానము చేయించలేదు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

https://teluguislam.net



**104వ అంశం :** భర్త భార్యకు, భార్య భర్తకు స్నానం చేయించవచ్చు.

హజరత్ ఆయిషా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) బఖీఅ అను స్మశానంలో ఒక శవం యొక్క ఖనన సంస్కారాలు పూర్తిగావించి నావద్దకు వచ్చారు. అప్పుడు నా తలలో నొప్పిగా ఉంటే ఇలా పలికాను. నా తలలో భరించరాని నొప్పి ఉంది. అప్పుడు ప్రవక్తగారిలా అన్నారు: నా తలలో కూడా భరింపరాని నొప్పి ఉంది. తర్వాత ఇలా పలికారు. అపార్థం చేసుకోవద్దు. నీవు నాకంటే ముందూ చనిపోతే నేనే స్వయంగా నీకు స్నానం చేయించి నీకు శవ వస్త్రాలు చుట్టి తర్వాత నమాజ్ జనాజా ఆచరించి నేనే నిన్ను ఖననం చేస్తాను. (దీన్ని అహ్మద్, ఇబ్నె మాజా1198 హసన్ అని పేర్కొన్నారు.)

హజరత్ ఆయిషా(రఅ) ఇలా పలుకుతున్నారు నాకు తర్వాత తెలిసిన విషయం కాస్తముందుగా తెలిసి ఉంటే ప్రవక్తగారికి స్వయంగా ఆయన భార్యలే స్నానం చేయించి ఉండేవారు. (అహ్మద్, అబుదావూద్ ఇబ్నెమాజహ్. 1196)

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్‌అబూబకర్(రఅ) ఇలా తెలిపారు: అబూబకర్ (రజియల్లహుఅన్హు) గారు మరణించినప్పుడు ఆయన భార్య అస్మా (ఉమైస్ పుత్రిక) ఆయనకు స్నానం చేయించింది. తర్వాత బయటకు వచ్చి అక్కడున్న ముహాజిర్లనిలా ప్రశ్నించింది. ఈరోజు చాలా చలిగా ఉంది. నేను తప్పనిసరిగా స్నానం చేయాలా? స్నానం చేయనవసరం లేదని వారు బదులిచ్చారు. (దీన్ని మాలిక్ తన గ్రంథముముఅత్తాలో పేర్కొన్నారు.)

**105వ అంశం :** శవానికి స్నానం చేయించే సమయాన ఖుర్‌ఆన్ పఠించటం లేదా పెద్ద గొంతులో దుఆలు స్మరించటం నిరాధారం మరియు ప్రవక్తగారి ఆదేశాలకు వ్యతిరేకం.

https://teluguislam.net



# శవవస్త్రధారణ

**106వ అంశం :** ఒక వ్యక్తి సజీవంగా నున్నపుడు ఎవరైతే అతని పోషణ బాధ్యత వహిస్తారో మరణం తర్వాత కూడా వారే ఆ మృతుని వస్త్రధారణ బాధ్యత వహించాలి.

**107వ అంశం :** శవ వస్త్రధారణకై పరిశుభ్రమైన మంచి వస్త్రాలుపయోగించాలి.

హజరత్ అబూఖతాదా(రఅ) ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. ఎవరైతే తన ముస్లిం సోదరుని బాధ్యత వహిస్తాడో అతను అతని శవ వస్త్రధారణకై మంచి వస్త్రాలనుపయోగించాలి. (దీన్ని ఇబ్నెమాజహ్1202 తిర్మిజి పేర్కొన్నారు.)

**108వ అంశం :** మృతదేహం పురుషునిదైతే మూడు వస్త్రాలుపయోగించాలి.

**109వ అంశం :** శవ వస్త్రధారణకై తెల్లని వస్త్రాలుపయోగించటం మంచిది.

హజరత్ ఆయిషా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారి మృతదేహానికి మూడు తెల్లని వస్త్రాలు చుట్టబడినవి. అవి యమన్ దేశంలో సహూల్ ప్రాంతానికి చెందిన దూదితో అల్లబడినవి. కానీ ఆయన శవవస్త్రాల్లో ఆయన ఖమీస్ మరియు తలపాగ లేవు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**110వ అంశం :** ఎవరైనా అనాధ శవాన్ని శవవస్త్రం కల్పిస్తే వారికి అల్లాహ్ పరిణయం రోజున సుందూస్ వస్త్రాలు తొడిగిస్తాడు.

హజ్రత్ అబూ ఉమామ (రఅ) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త (సఅసం) గారు ఇలా సెలవిచ్చారు. ఎవరైతే మృతున్ని స్నానం చేయించినప్పుడు మృతునిలో ఏదైనా లోపాన్ని చూసి బయటపెట్టకుండా దాచితే అల్లాహ్ కూడా స్నానం చేయించే వ్యక్తి పాపాలను దాస్తాడు. ఇంకా ఎవరైనా ఒక ముస్లిం మృతునికి శవవస్త్రాలను కల్పిస్తాడో అలాంటి వారికి (తీర్పుదినం నాడు) అల్లాహ్ "సుందుస్" వస్త్రాలు ధరింపచేస్తాడు.(తిబ్రాని అల్బానీగారి అస్సహీహా 2353)

**111వ అంశం :** మృతదేహం స్త్రీదైతే ఐదు వస్త్రాలుపయోగించాలి.

హజరత్ హసన్ బస్రీ ఇలా తెలిపారు. స్త్రీ మృతదేహానికి చుట్టే ఐదవ వస్త్రం లోపలి భాగాన (పై వస్త్రాల క్రింద) నడుము నుండి మోకాళ్ళవరకు చుట్టబడుతుంది.( దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**112వ అంశం :** అల్లాహ్ మార్గంలో వీరమరణం పొందిన వారికి స్నానం చేయించనవసరం లేదు, వేరే వస్త్రాలు తొడిగింపనవసరం లేదు. అదే స్థితిలో అవే దుస్తుల్లో వారిని ఖననం చేయాలి.

(1) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రఅ) గారి ఉల్లేఖనం ప్రకారం "ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందినవారికి స్నానం చేయించలేదు. శవవస్త్రాలు కట్టలేదు. రక్తసిక్తమైన వస్త్రాల్లోనే వారిని ఖననం చేయడం జరిగింది. వారి నమాజ్ జనాజా కూడా చేయలేదు." (అబూదావూద్ 2688)

(2) హజ్రత్ అబూహురైరా ؓ ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లహు అలైహివసల్లం) ఇలా పలికారు. ఎవరైతే అల్లాహ్ మార్గంలో గాయపడతారో - అల్లాహ్ మార్గంలో గాయపడే

https://teluguislam.net


వారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు. అంతిమ దినాన కూడా వారి గాయాల నుండి రక్తం కారుతుండగా వారు వస్తారు. దాని రంగు రక్తపు రంగువలె, దాని సువాసన కస్తూరి సువాసన వలె ఉంటుంది. (దీన్ని బుఖారి మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**113వ అంశం :** శవాలు ఎక్కువగా, వస్త్రాలు తక్కువగా ఉంటే ఒకే వస్త్రాన్ని ఇద్దరు లేదా ఇంకా ఎక్కువమందికిచుట్టవచ్చు. 162 అంశంలో పేర్కొన్న హదీస్ చూడగలరు.

**114వ అంశం :** హజ్ యాత్రికులు చనిపోతే వారు ధరించియున్న ప్రత్యేక (ఇహ్రాం) దుస్తుల్లోనే వారిని ఖననం చేయాలి.

**115వ అంశం :** హజ్ యాత్రికులు మరియు అల్లాహ్ మార్గంలో వీరమరణం పొందినవారు వీరు తప్ప ఇతర మృతులకు స్నానం చేయించి వస్త్రధారణ చేయించిన తర్వాత సువాసన పూయవచ్చు.

హజరత్ ఇబ్నె అబ్బాస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలికారు. హాజీ ధరించి వుండే రెండు ప్రత్యేక దుస్తుల్లోనే అతనికి స్నానం చేయించండి. అతనికి రేగాకులు నీటితో స్నానం చేయించండి. అతని ప్రత్యేక దుస్తులే అతనికి ధరింపజేసి, అతనికి సువాసన పూయవద్దు. అతని తలపై వస్త్రం కప్పవద్దు. అతను తన హజ్ దుస్తుల్లోనే అంతిమదినాన తిరిగి సజీవుడవుతాడు.(దీన్ని నసాయి,1796 హసన్, బుఖారీ 1265, 1904

**116వ అంశం :** ఏ ప్రవక్తా, వలీ లేదా మహాపురుషుని దుస్తుల శవవస్త్రం చేసి ధరింపజేసిన ఆ వ్యక్తి అల్లాహ్ శిక్షనుండి రక్షింపపడదు.

హజరత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రఅ) ఇలా తెలిపారు. అబ్దుల్లాహ్‌గారి తండ్రి అబ్దుల్లాహ్‌బిన్ ఉబై (మునాఫిఖ్) చనిపోయినప్పుడు, అబ్దుల్లాహ్ ప్రవక్తగారి ముందు వచ్చి "మీ ఖమీస్" నాకు ప్రసాదించండి. దీనికి శవవస్త్రం చేసినాతండ్రికి ధరింపజేయుదును మరియు మరణించిన నా తండ్రియెడల 'దుఅ' చేయుము. మరియు అతని సమాజ్ కూడా ఆచరించుము. ప్రవక్తగారు తన ఖమీసు అబ్దుల్లాహ్ గారికిచ్చి ఇలా పలికారు. శవవస్త్రం తయారుచేసి నన్ను చూపెట్టుము. ఇట్లు ప్రవక్తగారు అబ్దుల్లాహ్ గారి తండ్రియొక్క నమాజ్ జనాజా ఆచరించుటకు సిద్ధమైనప్పుడు ఉమర్‌గారు ఇలా ప్రసంగించారు. ఓ ప్రవక్తా! "మునాఫిఖుల" సమాజ్ జనాజ ఆచరించటం అల్లాహ్ నిషేధించినాడు. అప్పుడు ప్రవక్తగారు ఇలా బోధించారు.నాకు రెండు మాటల అధికారం ఒసంగబడినది. నేను వీరికొరకు దుఆ చేయవచ్చును. లేదా చేయకపోవచ్చును. కాబట్టి ప్రవక్తగారు అబ్దుల్లాహ్ బిన్ ఉబైయొక్క నమాజ్ జనాజా ఆచరించెను. అప్పుడు అల్లాహ్ ఇలా ఆదేశించెను. "ఎప్పుడు ఏ మునాఫిఖ్ మరణించినా అతని నమాజ్ జనాజా ఆచరించరాదు. మరియు అతని సమాధి దగ్గర నిలిచి పాపక్షమార్పణ కొరకు దుఆ కూడా చేయరాదు. ఈ ఆదేశము తర్వాత ప్రవక్తగారు మునాఫిఖుల నమాజ్ జానాజా ఆచరించడం మానివేసిరి.( దీన్ని తిర్మిజీ2474 సహీహ్ అని పేర్కొన్నారు.)

**117వ అంశం :** శవవస్త్రాల ఖర్చులు, సమాధి త్రవ్వటానికయ్యే ఖర్చు మృతుని సొమ్ము నుండి చెల్లించవచ్చు. ఆ తర్వాత అతని అప్పుంటే అది తీర్చాలి. తర్వాత మరణశాసనం (వీలునామా) పూర్తిచేయాలి.

https://teluguislam.net



హజరత్ ఇబ్రహీం(రఅ) ఇలా తెలిపారు. మృతుని సొమ్ము నుండి ముందు శవవస్త్రాల ఏర్పాటు చేయాలి తర్వాత అప్పు తీర్చాలి. తర్వాత మరణ శాసనం పూర్తిచేయాలి. సుఫ్యాన్ ఇలా తెలిపారు. సమాధి త్రవ్వే ఖర్చు స్నానం చేయించే ఖర్చు కఫన్ అనగా(శవవస్త్రాల ఖర్చు) ల క్రిందికే వస్తాయి. ( దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

## "శవవస్త్రధారణ" విభాగంలో ప్రవక్తగారి సదాచారాలతో, ఆయన అనుచరుల సదాచారాలతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు:

1. శవంపై లేదా శవం నుదుటిపై లేదా శవవస్త్రంపై బిస్మిల్లాహిర్రహ్మాన్ నిర్రహీం కలిమా అహద్‌నామా (క్షమాపణ ప్రార్ధన వంటిది.), ఖుర్ ఆన్ వాక్యం లేదా ప్రవక్తగారి పేరు, ఆయన కుటుంబీకుల పేర్లు వ్రాయటం.

2. ఏదైనా వస్త్రం లేదా కాగితంపై "బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం", కలిమా, అహద్‌నామా,'ఖుర్ఆన్' వాక్యం, ప్రవక్తగారి పేరు, లేదా ప్రవక్తగారి కుటుంబీకుల పేర్లు వ్రాసి ఆ వస్త్రాన్ని లేదా కాగితాన్ని మృతుని గుండెపై ఉంచటం.

3. శవవస్త్రాన్ని జంజం నీటితో తడపటం.

4. సజ్జనులు వాడిన దుస్తులను ప్రత్యేకించి శవవస్త్రాలుగా వాడటం.

5. పైన పేర్కొన్న పనులు చేస్తే మృతుని శిక్ష తగ్గుతుందని విశ్వసించటం.

6. చిన్నపిల్లలకు శవవస్త్రాలు కాక కొత్త దుస్తులు ధరింపజేసి ఖననం చేయటం.

7. పెళ్ళికొడుకు లేదా పెళ్ళికూతురు చనిపోతే వారికి శవవస్త్రాలు బదులు పెళ్ళి దుస్తులు మరియు పూవుల మాలలు ధరింపజేసి ఖననం చేయటం.

https://teluguislam.net



## శవపేటిక

**118వ అంశం :** శవాన్ని తొందరగా తీసివేయాలి.

(1) హజరత్ అబూహురైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. శవాన్ని ఖననం చేయటంలో తొందర చేయండి. మృతుడు పుణ్యాత్ముడైతే అతను తన పుణ్యస్థలానికి త్వరగా చేరుకుంటాడు. ఒకవేళ పుణ్యాత్ముడు కాకపోతే అతని పాపభారం నుండి మీరు త్వరగా విముక్తి పొందగలరు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

(2) హజరత్ అబుసఈద్‌ఖుద్రీ(ؓ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా ఉపదేశించారు. శవకార్యాలు పూర్తయి దాన్ని ప్రజలు తమ భుజాలపై ఎత్తుకున్నప్పుడు - ఆ శవం పుణ్యాత్ముడైతే నన్ను త్వరగా తీసుకువెళ్ళండి అంటుంది. ఆ శవం పాపాత్ముడైతే అయ్యో, అయ్యో ఎక్కడికి తీసుకుపోతున్నారు" అని హాహాకారాలు చేస్తుంది. దాని శబ్దాన్ని, అరుపులను మానవుడు తప్ప ఇతర జీవులు, వస్తువులు అన్ని వింటాయి. మానవులు ఆ శవం అరుపులు వింటే స్పృహతప్పి పడిపోతారు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**119వ అంశం :** ముస్లిం యొక్క శవవాహనం(జనాజా)వెంటపోవటం ఇతర ముస్లింలందరూ నెరవేర్చవలసిన బాధ్యత మరియు విధి.

హజరత్ అబూహురైరా ؓ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. ఒక ముస్లిం గురించి ఇతర ముస్లింలందరూ నిర్వహించవలసిన విధులు ఐదు: 1.సలాం చేస్తే జవాబివ్వటం (అస్సలాము అలైకుం - అంటే వ అలైకుముస్సలాం - అనటం) 2. అనారోగ్యంగా వుంటే పరామర్శించటం, 3. శవం (శవపేటిక) వెంట పోవటం, 4. ఆహ్వానిస్తే అంగీకరించటం, 5. ఎవరైనా ముస్లిం తుమ్మి "అల్ హమ్దులిల్లాహ్" అని పలికితే అతనికి జవాబుగా 'యర్హముకల్లాహ్' అని పలకటం. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**120వ అంశం :** స్త్రీలు శవవాహనం వెంట వెళ్ళకపోవటం మంచిది.

హజరత్ ఉమ్మె అతియ్యా (ప్రవక్తగారి శిష్యురాలు) ఇలా తెలిపారు. శవం (శవపేటిక) వెంట మేము (స్త్రీలు) స్మశానమునకు పోకూడదని శాసించబడింది. కాని దాని గురించి అంత కఠినంగా వాదించలేదు. (దీన్ని బుఖారీ 313 పేర్కొన్నారు.)

**121వ అంశం :** ఏదైనా శవం వద్ద లేదా శవవాహనం వెంట ఇస్లాం వ్యతిరేక పనులు జరుగుతుంటే దానివెంట పోరాదు.

హజరత్ ఇబ్నెఉమర్ ؓ ఇలా తెలిపారు. ఏదైనా శవపేటిక వెంట నౌహామాతంలు చేసే స్త్రీలు (గట్టిగా అరుస్తూ, శోకాలు రాగాలు తీస్తూ శరీరాన్ని గాయపర్చుకునేవారు) ఉంటే అటువంటి వారు శవం వెంట పోవలదని ప్రవక్త ﷺ గారు ఆదేశించారు. (దీనిని అహ్మద్ ఇబ్నెమాజహ్1573 అహకాముల్ జనాయిజ్‌లో పేర్కొన్నారు.)

**122వ అంశం :** శవపేటిక వెంట సువాసన అగ్ని మెదలగునవి తీసుకుపోరాదు.

హజరత్ అబూహురైరా ؓ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం)

https://teluguislam.net



ఇలా బోధించారు. శవం వెంట అరుపులుండరాదు. అగ్ని ఉండరాదు. (దీన్ని అహ్మద్ 427, (అబూదావూద్ 2/64) పేర్కొన్నారు.

గమనిక: ఒకవేళ చీకటిగా ఉంటే అవసరానుసారం దీపం తీసుకుపోవచ్చు.

**123వ అంశం :** శవపేటిక వెంట అరవటం, బిగ్గరగా కలిమా చదవటం, ఖుర్ఆన్ వాక్యాలు పఠించటం మొదలగునవి చేయరాదు.

హజరత్ ఖైస్‌బిన్ అబ్బాద్ (రఅ) ఇలా తెలిపారు శవాల వద్ద, శవపేటికల వెంట బిగ్గరగా అరవటాన్ని ప్రవక్తగారి అనుచరులు అసహ్యించుకునేవారు. (దీన్ని బైహఖీ 4/74) అహమ్మద్ 48, అబునుఅయీమ్9/58 పేర్కొన్నారు.)

**124వ అంశం :** శవవాహనం వెంట ముందు, వెనుక, కుడివైపు, ఎడమవైపు నలువైపుల నడవవచ్చు. కాని వెనుక నడవటం మంచిది.

**125వ అంశం :** శవం వెంట వాహనంపై వెళ్ళవచ్చు గాని శవం వెనుక వెళ్ళాలి.

(1) హజరత్ అలి ﷺ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహిసల్లం) ఇలా బోధించారు: శవపేటిక ముందు నడిచేకంటే దానివెనుక నడవటం మంచిది. (దీన్ని అహ్మద్ బైహఖీ, అల్బాని గారు అహకాముల్ జనాయిజ్94లో పేర్కొన్నారు.)

(2) హజరత్ మోగీరా ﷺ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) ఇలా బోధించారు: ఎవరైనా శవం వెంట వాహనంపై ఉంటే దాని వెనుక ఉండాలి. శవపేటిక వెంట నడిచేవారు దాని వెనుక, దాని ముందు, దాని కుడివైపు, దాని ఎడమవైపు నడవవచ్చు. కాని శవపేటికకు కాస్త దగ్గరగా నడవాలి. (దీన్ని అబూదావూద్ 2723 సహిహ్ పేర్కొన్నారు.)

**126వ అంశం :** శవపేటిక భుజాల పై ఉన్నంతవరకు అనగా భుజాలనుండి దించనంతవరకు దానివెంట నడిచేవారు కూర్చోకూడదు.

హజరత్ అబూ సఖీద్ ఖద్రీ ﷺ ఉల్లేఖన ప్రకారము ప్రవక్త సల్లెలాహు ఆలయ్‌హివసల్లమ్. ఇలా ఉపదేశించారు. మీరు జనాజానిచూస్తే నిలబడండి. మరి ఎవరైతే జనాజా వెంట వెల్తారో జనాజా భూమిపై పెట్టేవరకు కూర్చోరాదు. (బుఖారీ, ముస్లిమ్). శవపేటిక వెంట నడిచేవారు ఆ శవపేటిక భూమి పై ఉంచబడేవరకు కూర్చోరాదు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**127వ అంశం :** శవపేటిక ఎత్తినవారు వజూ చేస్తే మంచిది. 102వ అంశంలో పేర్కొన్న హదీసు చూడండి.

https://teluguislam.net



**'శవపేటిక' విభాగంలో ప్రవక్తగారి (సున్నత్) సదాచారాలతో, ఆయన అనుచరుల (సహాబా) సదాచారాలతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు:**

1. శవపేటిక పై పూలువేయటం, లేదా దాన్నలంకరించటం.

2. శవపేటిక పై అలంకరించిన దుప్పటి పర్చటం.

3. కలిమా లాఇలాహ లేదా వేరే ఏదైనా ఖుర్ ఆన్ వాక్యం వ్రాసి ఉన్న ఆకుపచ్చని వస్త్రం లేదా దుప్పటి శవపేటిక పై కప్పటం.

4. శవపేటికను (శవాన్ని) ఎత్తుకుని ఇంటినుండి తీసుకుపోయే సమయాన ప్రత్యేక దానధర్మాలు చేయటం.

5. శవపేటికను (శవాన్ని) ఎత్తుకుని సజ్జనుల సమాధుల ప్రదక్షిణ చేయించటం.

6. సజ్జనుల శవం మరియు శవపేటిక తేలికగా వుంటుందని, దుర్జనుల శవం మరియు శవపేటిక బరువుగా వుంటుందని భావించటం.

7. శవాన్ని తీసుకుపోయే ముందు ఖుర్ఆన్‌లోని రెందున్నర పాఠాలు పఠించటం.

https://teluguislam.net



## నమాజ్ జనాజా

**128వ అంశం :** నమాజ్ జనాజా అత్యంత పుణ్యకార్యం.

హజరత్ అబుహురైరా ﷺ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా బోధించారు: ఎవరైతే శవం వెంట ఉండి దానికై నమాజ్ ఆచరించేవరకు ఉంటారో వారికి ఒక ఖీరాత్ పుణ్యం, ఎవరైతే నమాజ్ జనాజా ఆచరించటమే కాక శవాన్ని ఖననం చేసేవరకు ఉంటారో వారికి రెండు ఖీరాత్‌ల పుణ్యం లభిస్తుంది.రెండు ఖీరాత్‌లంటే ఏమిటని ప్రశ్నించగా రెండు పెద్ద పెద్ద పర్వతాలకు సమానమైన పరిమాణాలని జవాబిచ్చారు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**129వ అంశం :** నమాజ్ జనాజాలో ఖియాం (నిలబడి ప్రార్థించటం) ఉంటుంది- అందులో నాలుగు తక్బీర్లు (అల్లాహు అక్బర్ అని పలకటం) ఉంటాయి- అందు రుకూ (వంగుట) మరియు సజ్దా (సాష్టాంగం) ఉండవు.

**130వ అంశం :** నమాజ్ జనాజా గాయిబానా (పరోక్షంగా) ఆచరించవచ్చు. అనగా ఒక ముస్లిం ఏదైనా ఒక ప్రాంతంలో మరణిస్తే వేరే ప్రాంతంలో అతని శవం లేకుండానే అతనికొరకు నమాజ్ జనాజా ఆచరించవచ్చు.

హజరత్ అబూహురైరా ﷺ ఇలా తెలిపారు. అబిసీనియా దేశానికి రాజైన నజ్జాషీ అను ముస్లిం మరణించగా ప్రవక్తగారు అదేరోజున మదీనా వాసులందరికి ఆవార్త తెలిపారు. తర్వాత ముస్లింలందరిని వెంటగొని ఈ ప్రార్థన మైదానంలో వరుసగా నిలబెట్టి ఆ మృతునికై నమాజ్ జనాజా ఆచరించారు. ఆ నమాజ్‌లో ఆయన నాలుగు తక్బీర్‌లు పలికారు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**131వ అంశం :** మొదటి తక్బీర్ తర్వాత సూరయే ఫాతిహ పఠించాలి.

హజరత్ ఇబ్నె అబ్బాస్ ﷺ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ) నమాజ్ జనాజాలో సూరయే ఫాతిహ పఠించారు. (దీన్ని తిర్మిజీ, అబూదావూద్ 1215 సహీహ్ ఇబ్నెమాజా పేర్కొన్నారు.)

హజరత్ తల్హా ఇలా తెలిపారు: నేను ఇబ్నె అబ్బాస్‌గారి వెనక నమాజ్ జనాజా ఆచరించాను. ఆయన నమాజ్‌లో సూరయె ఫాతిహ పఠించారు. నమాజ్ పూర్తిగావించిన తర్వాత ఇలా పలికారు: గుర్తుంచుకోండి ఇదే ప్రవక్తగారి విధానం. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**132వ అంశం :** నమాజ్ జనాజాలో మొదటి తక్బీర్ తర్వాత సూరయే ఫాతిహ తప్పక పఠించాలి. రెండవ తక్బీర్ తర్వాత దరూద్ చదవాలి. మూడవ తక్బీర్ తర్వాత దుఆ నాల్గవ తక్బీర్ తర్వాత “అస్సలాం అలైకుం వరహ్మాతుల్లా” అని పలుకుతూ నమాజ్‌ను పూర్తిచేయాలి.

**133వ అంశం :** నమాజ్ జనాజాలో సూరయే ఫాతిహ తర్వాత వేరే ఏదైనా సూరా కూడ చదవవచ్చు.

**134వ అంశం :** నమాజ్ జనాజాలో సూరయే ఫాతిహ, తర్వాత వేరే సూరా మరియు

ఇతర దుఆలు బిగ్గరగాను పఠించవచ్చు. మెల్లగాను పఠించవచ్చు.

హజరత్ తల్హా ﷺ ఇలా తెలిపారు: నేనొకసారి ఇబ్నె అబ్బాస్‌గారి వెనుక నమాజ్ జనాజా ఆచరించాను. ఆయన ఆ నమాజ్‌లో మాకు వినిపించేటంత బిగ్గరగా సూరయే ఫాతిహా మరియు వేరే ఒక సూరా పఠించారు. నమాజ్ పూర్తయిన తర్వాత నేనాయన చేయి పట్టుకుని ప్రశ్నించగా ఆయనిలా పలికారు. ఇదే ప్రవక్తగారి సదాచారం మరియు అసలు విధానమని మీరు తెలుసుకోవాలనే నేను బిగ్గరగా పఠించాను. (దీన్ని బుఖారీ 1335, అబుదావూద్, నసాయి1987, తిర్మిజీ పేర్కొన్నారు.)

**135వ అంశం :** దరూద్ పిదప మూడవ తక్బీర్ తర్వాత క్రింది హదీసుల్లో పేర్కొన్నా దూఆలలో ఏదైనా ఒక దుఆ పఠించాలి.

عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ ﷺ إِذَا صَلَّى عَلَى الْجَنَازَةِ قَالَ: اللهمَّ اغْفِرْ لِحَيِّنَا وَمَيِّتِنَا وَشَاهِدِنَا وَغَائِبِنَا وَصَغِيْرِنَا وَكَبِيْرِنَا وَذَكَرِنَا وَأُنْثَانَا اَللّٰهُمَّ مَنْ أَحْيَيْتَهُ مِنَّا فَأَحْيِهِ عَلَى الإِسْلَامِ وَمَنْ تَوَفَّيْتَهُ مِنَّا فَتَوَفَّهُ عَلَى الإِيْمَانِ اَللّٰهُمَّ لَا تَحْرِمْنَا أَجْرَهُ وَلَا تُضِلَّنَا بَعْدَهُ
رَوَاهُ أَحْمَد وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَةَ. (١)

(1) హజరత అబూహురైరా ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) నమాజ్ జనాజాలో ఈదువా పఠించేవారు. ఓ అల్లాహ్: మాయందు జీవించి యున్నవారందరిని మరణించిన వారందరిని ఇచ్చట ఉన్నవారిని, మాలోని చిన్న వారందరిని, పెద్దవారందరిని మాలోని పురుషులనందరిని క్షమింపుము. ఓ అల్లాహ్! నీవు మాలో ఎవరినైతే సజీవంగా ఉంచావో వారందరిని ఇస్లాం పై స్థిరపర్చుము. మాలో ఎవరైతే మృత్యువు ద్వారా ఆహ్వానిస్తావో వారిని ఈమాన్ స్థితిలో ఆహ్వానించుము. ఓ అల్లాహ్! మమ్ము పుణ్యకార్యం నుండి నష్టపర్చకుము. దీని తర్వాత మమ్ము కష్టాలపాలు చేయకుము. (దీన్ని అహ్మద్, అబూదావూద్, తిర్మిజీ1024, ఇబ్నెమాజా1498, పేర్కొన్నారు.)

عَنْ عَوْفِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: صَلَّى رَسُوْلُ اللهِ ﷺ عَلَى جَنَازَةٍ فَحَفِظْتُ مِنْ دُعَائِهِ وَهُوَ يَقُوْلُ: اَللّٰهُمَّ اغْفِرْ لَهُ وَارْحَمْهُ وَعَافِهِ وَاعْفُ عنه وَاكْرِمْ نُزُلَهُ وَوَسِّعْ مُدْخَلَهُ وَاغْسِلْهُ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ وَنَقِّهِ مِنَ الْخَطَايَا كَمَا نَقَّيْتَ الثَّوْبَ الأَبْيَضَ مِنَ الدَّنَسِ وَأَبْدِلْهُ دَارًا خَيْرًا مِنْ دَارِهِ وَأَهْلاً خَيْرًا مِنْ أَهْلِهِ وَزَوْجًا خَيْرًا مِنْ زَوْجِهِ وَأَدْخِلْهُ الْجَنَّةَ وَأَعِذْهُ مِنْ عَذَابِ الْقَبْرِ وَمِنْ عَذَابِ النَّارِ قَالَ: حَتَّى تَمَنَّيْتُ أَنْ أَكُوْنَ أَنَا ذَلِكَ الْمَيِّتَ رَوَاهُ مُسْلِمٌ. (٢)

(2) హజరత్ ఔఫ్ (రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఒకసారి నమాజ్ జనాజా ఆచరించారు. ఆయన ఆ నమాజ్‌లో ఈదువా పఠించుచుండగా నేను కంఠస్తం చేసుకున్నాను. ఓ అల్లాహ్! ఇతన్ని (ఈ మృతున్ని) క్షమింపుము. ఇతనిపై దయచూపుము. ఇతనిని రక్షింపుము. ఇతన్ని మన్నింపుము. ఇతని నివాసమునకు గౌరవము ప్రసాదించుము. ఇతని సమాధిని విశాలపర్చుము. నీరు మంచు మరియు వడగళ్ళతో ఇతన్ని కడిగివేయుము. నీవు తెల్లటి దుస్తులను మురికినుండి ఎలా శుభ్రపర్చావో అలాగే ఇతన్ని పాపముల నుండి మలినముల నుండి పరిశుద్ధపర్చుము. అతని గృహము కంటె మంచి గృహం అతని జతకంటె

https://teluguislam.net



మంచి జత అతనికి ప్రసాదించుము. అతన్ని స్వర్గమునందు ప్రవేశింపజేయుము. సమాధి బాధల నుండి నరక శిక్షల నుండి అతన్ని రక్షించి శరణు ప్రసాదించుము. తర్వాత ఔఫ్ ఇలా పలికారు. ఈ ప్రార్థన విన్న తర్వాత ఆ మృతుని చోటనేనే ఉండి ఉంటే ఎంత బాగుండేదని నేను భావించాను.(దీన్ని ముస్లీం963, పేర్కొన్నారు.)

**136వ అంశం :** చిన్న శిశువు (బాలిక లేదా బాలుడు) చనిపోతే పై ప్రార్థనతోపాటు ఈ క్రింది హదీసులో పేర్కొన్న ప్రార్థలను కూడా పఠించాలి.

హజరత్ హసన్ ؓ గారు ఒక చిన్నపిల్లవాని నమాజ్ జనాజాలో సూరయే ఫాతిహా పఠించి ఈదువా కూడా పఠించారు. **అల్లాహుమ్మజ్ అల్‌హులన సలఫన్ వఫరతన్ వజుఖురన్ వ అజరన్** ఓ అల్లాహ్ ఇతనిని మా ముందువానిగా మాకై కృషి చేయువానిగా మాకు పుణ్యకారణం అవునట్లుగా అనుగ్రహించుము. (బుఖారీ)

**137వ అంశం :** శవం పురుషునిదైతే ఇమాం అతని తల వద్ద, శవం స్త్రీదైతే ఆమె శవపేటికకు మధ్య నిలబడి నమాజ్ ఆచరించాలి.

**138వ అంశం :** నమాజ్ జనాజాలో – శవం పురుషునిదైతే అతని మధ్యభాగాన, శవం స్త్రీదైతే ఆమె గుండె భాగానికి సమానంగా నిలబడటం తప్పు. సహీహ్ హదీస్‌లో లేదు.

హజరత్ అబుగాలిబ్ (రఅ) ఇలా తెలిపారు: నేనొకసారి అనస్‌గారి వెంట ఉన్నాను.ఆయనా ఒక పురుషుని నమాజ్ జనాజా ఆచరించారు. అప్పుడతని తలభాగం వద్ద నిలుచున్నాను. ఆ శవపేటిక తీసివేసిన తర్వాత ఒక స్త్రీ శవం గల పేటిక వచ్చింది. ఆమెకై నమాజ్ జనాజా ఆచరించటానికి ఆయన శవపేటికకు మధ్యభాగాన నిలుచున్నారు. అక్కడ 'అలీగారు' కూడా ఉన్నారు. అనస్‌గారు స్త్రీ పురుషుల నమాజ్ జనాజాకై వేర్వేరుగా నిలిచినందున ఆయనిలా ప్రశ్నించారు: అనస్! నీవు స్త్రీ పురుషుల నమాజ్ జనాజాకై వేర్వేరు స్థానాల్లో నిలుబడినట్లే ప్రవక్తగారు కూడా నిలబడేవారా? దానికి ఆయన 'అవును' అని జవాబిచ్చారు.(దీన్ని అహ్మద్, ఇబ్నె మాజహ్1494, తిర్మిజీ అబూదావూద్1214 సహీహ్, పేర్కొన్నారు.)

**139వ అంశం :** నమాజ్ జనాజాలో ప్రతి తక్బీర్‌తోపాటు చేతులెత్తి మరల కట్టుకోవాలి.

హజరత్ ఇబ్నె ఉమర్ ؓ గారు నమాజ్ జనాజాలోని ప్రతి తక్బీర్‌తోపాటు చేతులెత్తి కట్టుకు నేవారు. (దీన్ని బుఖారీ రఫుల్‌ఎదైన్‌లో నయలుల్‌అవుతార్68, పేర్కొన్నారు.)

**140వ అంశం :** అన్ని నమాజులలో వలెనే నమాజ్ జనాజాలో కూడా రెండు చేతులూ ఛాతీపై కట్టుకుని నిలబడాలి.

హజరత్ తావూస్ (ర.అ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు నమాజ్‌లో తన కుడిచేయి ఎడమచేతిపై ఉంచి రెండు చేతులూ కట్టుకుని తన ఛాతీపై ఉంచుకునేవారు.(దీన్ని అబూదావూద్687సహీహ్, పేర్కొన్నారు.)

**141వ అంశం :** నమాజ్ జనాజాను ఒక సలాముతోను, రెండు సలాములతోను పూర్తిచేయవచ్చు.

https://teluguislam.net



హజరత్ అబుహురైరా (రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారొకసారి నమాజ్ జనాజా ఆచరించారు. అందు నాలుగు తక్బీర్లు పలికారు. తర్వాత ఒకే సలాముతో పూర్తిచేశారు. (దీన్ని దారుఖత్నీ, హాకిం, బైహఖీ అహకాముల్ జనాయిజ్128పేజీలో పేర్కొన్నారు.)

**142వ అంశం :** ప్రజల సంఖ్యను బట్టి పంక్తులను (సఫ్) ఎక్కువ లేదా తక్కువ చేయవచ్చును.

**143వ అంశం :** జనాజా నమాజులో ప్రత్యేకంగా ఇన్ని పంక్తులు కావాలని హదీసులో ఏ విధమైన నిబంధన లేదు.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ؓ గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త(ﷺ)గారు ఇలా సెలవిచ్చారు. "ఈ దినమున అబిసీనియా (సూడాన్)కు చెందిన ఒక సౌశీల వంతుడైన (నజాషి) అస్మహ మరణం సంభవించింది. కాబట్టి రండి! మనమంతా పరోక్షంగా అతని జనాజా నమాజు ఆచరిద్దాం! హజ్రత్ జాబిర్ (రఅ) గారు ఇలా తెలిపారు. మేమంతా పంక్తుల్లో నిల్చున్నాము. ప్రవక్త (ﷺ) గారు జనాజానమాజు ఆచరించారు. నమాజులో మేమంతా అనేక పంక్తుల్లో నిలబడే వాళ్ళం. (బుఖారి).

**144వ అంశం :** ఏ మృతుని జనాజా నమాజులో 40 మంది - పుణ్యాత్ములైన ఏకదైవారాధకులు పాల్గొంటారో ఆ మృతుని పాపాలను అల్లాహ్ క్షమించేస్తాడు.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రఅ) గారి కథనం ప్రకారం ప్రవక్త (సఅసం) గారు ఇలా సెలవిస్తుండగా నేను విన్నాను ముస్లిం మృతుని జనాజా నమాజులో 40 మంది "షిర్క్" (బహుదైవారాధన) చేయనివారు పాల్గున్నప్పుడు మృతుని కోసం వారు చేసిన ప్రార్థనను అల్లాహ్ స్వీకరిస్తాడు. (ముస్లిం948).

**145వ అంశం :** నమాజ్ జనాజా మస్జిద్‌లో కూడా ఆచరించవచ్చు.

**146వ అంశం :** స్త్రీలు కూడా మస్జిద్‌లో నమాజ్ జనాజా ఆచరించవచ్చు.

హజరత్ అబూ సల్మా (రఅ) ఇలా తెలిపారు. హజరత్ సఅద్ బిన్ అబివఖాస్ ؓ గారు మరణించినప్పుడు ఆయిషా ఇలా తెలిపారు. అతని శవాన్ని మస్జిద్‌లో తీసుకురండి. నేను కూడా అతనికై నమాజ్ జనాజా ఆచరించెదను. కాని కొందరికిది (మస్జిద్‌లో నమాజ్ జనాజా ఆచరించటం) నచ్చలేదు. అప్పుడు ఆమె ఇలా పలికారు. అల్లాహ్ మీద ప్రమాణం చేసి చెపుతున్నాను. ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు బైజా యొక్క కుమారులు అయిన సుహీల్ మరియు అతని సోదరుని నమాజ్ జనాజా మస్జిద్‌లోనే ఆచరించారు. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

**147వ అంశం :** స్మశానంలో నమాజ్ జనాజా ఆచరించరాదు.

హజరత్ అనస్ ؓ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు సమాధుల మధ్య అనగా స్మశానంలో నమాజ్ జనాజా ఆచరించకూడదని తెలిపారు. (దీన్ని తిబ్రాణి, అల్‌బాని గారు అహకాముల్ జనాయిజ్ 108లో, పేర్కొన్నారు.)

**148వ అంశం :** శ్మశానంలో లేని ఏదేని ఒక సమాధిపై జనాజానమాజు చేయవచ్చు.

**మా 149వ అంశం :** మృతుని సమాధిలో ఖననం చేసిన తర్వాత కూడా అతనికై నమాజ్ ఆచరించవచ్చు.

https://teluguislam.net



హజరత్ ఇబ్నె అబ్బాస్ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారొకసారి ఒక కొత్త సమాధి వద్దకు చేరుకున్నారు. మృతునికై నమాజ్ ఆచరించ నిశ్చయించుకుని నిలబడినారు. ఆయన వెనుక అందరూ వరుసల్లో నిలబడగా ఆయన నాలుగు తక్బీర్లతో నమాజ్ జనాజా ఆచరించారు. (దీన్ని బుఖారీ1337, మరియు ముస్లిం956, పేర్కొన్నారు.)

గమనిక: మృతుని ఖననం చేయబడిన తర్వాత సమాధి నుండి బయటకు తీసుకుని రావడం అసాధ్యంగా నుండెను. కనుక ప్రవక్తగారు సమాధివద్దనే నిలబడి నమాజ్ జనాజా ఆచరించారు. ఖననం కంటె పూర్వం స్మశానంలో నమాజ్ జనాజా ఆచరించటం నిషిద్ధం. అంశం 147 చూడుము.(దీన్ని తబ్రాని ప్రకటించినది.)

**150వ అంశం :** మృతదేహాలు ఎక్కువగా ఉంటే వాటన్నిటిని కలిపి ఒకేసారి నమాజ్ జనాజా ఆచరిస్తే చాలు.

**151వ అంశం :** స్త్రీ మరియు పురుషుడు ఇద్దరి మృతదేహాలుంటే ఇమాంకు ఎదుట పురుషుని శవపేటిక దాని తర్వాత (ఖిబ్లావైపు) స్త్రీ శవపేటిక ఉండాలి.

హజరత్ ఇమాం మాలిక్ (రఅ) ఇలా తెలిపారు: ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, ఇబ్నె ఉమర్ అబుహురెరా మొదలగు సహాబాలు స్త్రీ పురుషులిద్దరికై నమాజ్ జనాజా ఆచరించే సమయాన పురుషుల శవపేటికను ఇమాంకు దగ్గరగా స్త్రీల శవపేటికను వాటిప్రక్క అనగా ఖిబ్లావైపున ఉంచేవారు. (దీన్ని ఇమాం మాలిక్, కితాబుల్ జనాయిజ్‌లో పేర్కొన్నారు.)

**152వ అంశం :** షహీదుల నమాజ్ జనాజా ఆలస్యంగా కూడా ఆచరించవచ్చు.

హజరత్ జాబిర్ ఇలా తెలిపారు.ప్రవక్తగారు ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందిన మృతులను ఒక్కొక్క వస్త్రంలో ఇద్దరు చొప్పున శవస్త్రధారణ చేసి ఆ ఇద్దరిలో ఖుర్‌ఆన్ ఎక్కువగా ఎవరికి కంఠస్థంగా వుందో అడిగి జవాబు ప్రకారం సమాధిలో ముందు ఆ ఎక్కువ జ్ఞానం గలవానిని ఉంచేవారు. ఆ తర్వాత ఆయనిలా పలికారు."ఈ వీర స్వర్గవాసులందరి పుణ్యకార్యాల గురించి నేను అంతిమ దినాన అల్లాహ్ సమక్షాన సాక్ష్యమిస్తాను" తర్వాత వారందరిని వారి రక్తసిక్త శరీరాలు మరియు దుస్తులతోపాటే సమాధుల్లో ఖననం చేయించారు. వారికి స్నానం చేయించ లేదు. వారికై నమాజ్ జనాజా కూడా ఆచరించలేదు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

హజరత్ ఉఖ్బా ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఒకరోజు ఉహద్ అమరవీరుల సమాధుల వద్దకు వెళ్ళి వారికై నమాజ్ జనాజా ఆచరించారు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**153వ అంశం :** ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికై ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) నమాజ్ జనాజా ఆచరించలేదు.

హజరత్ జాబిర్ ఇలా తెలిపారు. ఒక వ్యక్తి ఒక పదునుగల ఆయుధంతో ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికై ప్రవక్తగారు నమాజ్ జనాజా ఆచరించలేదు.( దీన్ని అహ్మద్, ముస్లిం978, నసయి1964, తిర్మిజీ1068, ఇబ్నెమాజహ్ పేర్కొన్నారు.)

**154వ అంశం :** ప్రవక్తగారు మరణించిన తర్వాత ఆయన నమాజ్ జనాజా మొదట

https://teluguislam.net



పురుషులు, తర్వాత స్త్రీలు, పిదప పిల్లలు, ఇమాం లేకుండానే ఒంటరి ఒంటరిగా ఆచరించారు.

హజరత్ ఇబ్నె అబ్బాస్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు మరణించినప్పుడు ఆయన నమాజ్ జనాజాకై అనేకమంది ముస్లిం పురుషులు ప్రవేశించి నమాజ్ జనాజా ఆచరించారు. తర్వాత స్త్రీలు ప్రవేశించి వారు కూడా నమాజ్ జనాజా ఆచరించారు. తర్వాత పిల్లలు ప్రవేశించి నమాజ్ జనాజా ఆచరించారు. ప్రవక్తగారి నమాజ్ జనాజాలో ఎవరూ ఇమామత్ చేయలేదు. (దీన్ని ఇబ్నె మాజహ1628, పేర్కొన్నారు.)

**155వ అంశం :** మూడు సమయాల్లో నమాజ్ జనాజా ఆచరించరాదు.

హజరత్ ఉఖ్బా ఇలా తెలాపారు. మూడు సమయాల్లో నమాజ్ జనాజా ఆచరించరాదని మరియు మృతదేహాలను ఖననం (పాతి పెట్టడం) చేయరాదని ప్రవక్తగారు తెలిపారు. ఆ మూడు సమయాలు సూర్యోదయ సమయాన - పూర్తిగా ఉదయించే వరకు, మిట్టమధ్యాహ్న సమయాన - సూర్యుడు కొద్దిగా వాలేవరకు, సూర్యాస్తమయ సమయాన - సూర్యుడు పూర్తిగా అస్తమించే వరకు. (దీన్ని ముస్లిం831, అబుదావుద్2192, ఇబ్నీమాజా1919సహిహ్, పేర్కొన్నారు.)

**156వ అంశం :** నమాజ్ జనాజాకై అజాన్, ఇఖామత్ ఉండవు.

**157వ అంశం :** నమాజ్ జనాజా తర్వాత అందరూ గుమిగూడి ప్రార్ధించటం (దుఅ) నిరాధారం, సహిహ్ హదీసులో లేదు. తప్పుదు కార్యం.

https://teluguislam.net



# ఖనన సంస్కారాలు

**158వ అంశం :** నమాజ్ జనాజా తర్వాత ఖనన సంస్కారాలు పూర్తయ్యే వరకు వేచి వుండటం అత్యంత పుణ్యకార్యం.

హదీస్ అంశంలో 128లో చూడండి.

**159వ అంశం :** లహద్ (బగలి) సమాధి ఉత్తమం.

**160వ అంశం :** సమాధిలో పచ్చి ఇటుకలుపయోగించటం ప్రవక్తగారి ఆచారం.

హజరత్ ఆమిర్ ఇలా తెలిపారు. సఆద్‌గారు తన మరణ సమయాన ఇలా తెలిపారు: "ప్రవక్తగారికై చేసినట్లే నాకొరకు కూడ లహద్ సమాధి త్రవ్వండి. మరియు సమాధిలో పచ్చి ఇటుకలు పేర్చండి. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

**161వ అంశం :** సమాధి విశాలంగా, లోతుగా పరిశుభ్రంగా, బాగా ఉండాలి.

**162వ అంశం :** అత్యవసర పరిస్థితుల్లో ఒకే సమాధిలో ఒకటికంటె ఎక్కువ మృతదేహాలను ఖననం చేయవచ్చు.

హజరత్ హిషాం (రఅ) ఇలా పలికారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఉహద్ నాడు ఇలా తెలిపారు: సమాధులను విశాలంగా లోతుగా పరిశుభ్రంగా బాగుగా త్రవ్వండి. ఒక్కొక్క సమాధిలో ఇద్దరు ముగ్గురు చొప్పున ఖననం చేయండి. ఖుర్‌ఆన్ ఎక్కువగా ఎవరికి వచ్చునో అతన్ని ముందు సమాధిలో దించండి. (దీన్ని అహమద్, తిర్మిజీ1713, అబుదావూద్ 3215, నసాయి, ఇబ్నెమాజహ1560, పేర్కొన్నారు.)

**163వ అంశం :** శవాన్ని సమాధియొక్క కాళ్ళభాగం నుండి దించటం ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అబూఇస్హాక్ (రఅ) ఇలా తెలిపారు. హారిస్ తన మరణ సమయాన తన నమాజ్ జనాజా అబ్దుల్లాహ్ ఆచరించాలని కోరుకున్నారు. ఆ ప్రకారం అబ్దుల్లాహ్ నమాజ్ జనాజా ఆచరించి హారిస్ మృతదేహాన్ని సమాధి యొక్క కాళ్ళభాగం నుండి సమాధిలో దించి ఇలా పలికారు. ఇదే సున్నత్ విధానం. (దీన్ని అబూదావూద్3211, సహిహ్ పేర్కొన్నారు.)

**164వ అంశం :** మృతుని అత్యంత సమీప బంధువులు లేదా సన్నిహితులు సమాధిలో దించాలి.

హజరత్ ఆలీ ఇలా తెలిపారు: నేను ప్రవక్తగారికి స్నానం చేయించాను. ఇతర మృతదేహాల వలనే మలినాలుండవచ్చని భావించాను. కాని ఎటువంటి మలినమూ లేదు. ప్రవక్తగారు మరణానికి ముందు, మరణం తర్వాత అత్యంత పరిశుభ్రంగా వున్నారు.ప్రవక్తగారి ఖనన సంస్కారాలకై నలుగురు నియమింపబడ్డారు: వారు ఆలీ (ప్రవక్తగారి అల్లుడు), సాలిహ్ అబ్బాస్ (ప్రవక్తగారి పినతండ్రి), ఫజల్ (ప్రవక్తగారి పినతండ్రి కుమారుడు) వీరు ప్రవక్తగారిని సమాధిలో దించారు. (దీన్ని హాకిం, మరియు బైహఖీ సత్యస్వచ్ఛ ఆధారాలతో పేర్కొన్నారు. అల్బానీ గారి అహకాముల్ జనాయిజ్ 148పేజి.)

https://teluguislam.net



**165వ అంశం :** భర్త తన భార్య మృతదేహాన్ని సమాధిలో దించవచ్చు.

ఈ హదీస్‌కై 104లో చూడండి.(ఇబ్నె మాజా 1198 సహిహ్)

**166వ అంశ :** శవాన్ని సమాధిలో దించునప్పుడు ఈ క్రింది దుఆ పఠించాలి. "బిస్మిల్లాహి వఅలా మిల్లతి రసూలిల్లాహి లేదా – బిస్మిల్లాహి వఅలా సున్నతి రసూలిల్లాహి."

హజరత్ ఇబ్నె ఉమర్ ఇలా తెలిపారు. ప్రవక్తగారు శవాన్ని సమాధిలో ఉంచునప్పుడు ఇలా పలికేవారు: అల్లాహనామంతో సత్యప్రవక్తయొక్క సదాచారం ప్రకారం. (దీన్ని అహ్మద్, తిర్మిజీ, ఇబ్నెమాజా1260సహిహ్, పేర్కొన్నారు.)

**167వ అంశం :** సమాధిలో మూడు పిడికిళ్ళు (దోసిళ్ళు) మట్టి వేయటం ప్రవక్తగారి సదాచారం.

హజరత్ అబూహురైరా ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఒక మృతునికై నమాజ్ జనాజా ఆచరించారు. పిదప సమాధి వద్దకు వచ్చి అతని తలభాగాన మూడు దోసిళ్ళు మట్టి సమాధిపై వేశారు. (దీన్ని ఇబ్నె మాజహ1271 సహిహ్, పేర్కొన్నారు.)

**168వ అంశం :** సమాధిపైభాగం గోపురాకారంలో ఉండాలి.

హజరత్ సుఫ్యాన్ తమ్మార్ తాను ప్రవక్తగారి సమాధి గోపురాకారంలో వున్నట్లు చూశానని పేర్కొన్నారు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**169వ అంశం :** భూమి నుండి సమాధియొక్క ఎత్తు ఒక జానకంటె ఎక్కువ ఉండరాదు.

హజరత్ ఖాసిం ఇలా తెలిపారు. నేను ఆయిషా (రజియల్లహు అన్హ) గారి వద్దకు వెళ్లి సన్నిహితులైన అబూబకర్ మరియు ఉమర్ గారి మరియు ప్రవక్తగారి యొక్క సమాధులు చూపండి.అన్నాను అప్పుడామె మూడు సమాధులు చూపించారు. అవి అతి ఎత్తుగానూ లేవు. భూమికి సరిసమానంగాను లేవు. కొద్దిగా ఎత్తుగా వున్నాయి. వాటి చుట్టూ చిన్న చిన్న ఎఱ్ఱమట్టి రాళ్ళు పేర్చి ఉన్నాయి. (దీన్ని అబుదావూద్ జయిఫ్3220,అని పేర్కొన్నారు.)

(1) హజరత్ స్వాలిహ్ (రఅ) ఇలా తెలిపారు. నేను ప్రవక్తగారి సమాధి చూశాను. అది భూమి నుండి సుమారు ఒక జానెడు వరకు ఎత్తుగా ఉంది. (దీన్ని అబూదావూద్ గారు మారాసీల్421లో సహీహ్ ఇబ్నె హిబ్బాన్ అన్ జాబిర్ 2160, బైహఖీ 3/410 హసన్ అని పేర్కొన్నారు.)

(2) హజరత్ అబుల్ హయ్యాజీ అసది(రఅ) ఇలా తెలిపారు. ఆలీ (రజియల్లాహు అన్హ) ఇలా పలికారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు నన్ను ఏకార్యానికై నియమించి పంపారో నేను అదే కార్యానికై నిన్ను నియమించి పంపదలుచుకున్నాను. అదేమిటంటే ప్రతి చిత్రపటాన్ని చెడిపివేయుము. ప్రతి ఎత్తయిన సమాధిని పడగొట్టి భూమికి సమానంగా చేయుము. (దీన్ని అహ్మద్, ముస్లిం969, అబూదావూద్3218, నసాయి, తిర్మిజీ పేర్కొన్నారు.)

**170వ అంశం :** సమాధిని ఎత్తుగా చేయటం, శాశ్వత నిర్మాణం చేయటం, గట్టిగా (సిమెంట్‌తో) చేయటం, సమాధులపై గోరీలు, గోపురాలు, కట్టడాలు నిర్మించటం నిషేదం మరియు ఘోరపాపం.

https://teluguislam.net



**171వ అంశం :** సమాధిపై పేరు, మరణతేది వగైరాలు వ్రాయటం నిషిద్ధం.

(1) హజరత్ జాబిర్ ఇలా తెలిపారు. సమాధులపై నిర్మాణాలు లేదా గోపురాలు కట్టడం, సమాధులను ఎత్తుగా చేయటం, సమాధులను గట్టిగా నిర్మించటం, సమాధులపై వ్రాయటం వాటన్నింటిని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు నిషేదించారు. (దీన్ని నసాయి1916సహిహ్, పేర్కొన్నారు.)

(2) హజరత్ జాబిర్ (రఅ) ఇలా పలికారు. సమాధులను గట్టి పర్చటం సమాధులపై ఏమైన నిర్మించటం సమాధులపై కూర్చోవటం, సమాధుల వద్ద ముజావిర్లపేరుతో మఖాంచేసి కూర్చోవటం లేదా సమాధుల ద్వార శుభం లభిస్తుందని కూర్చోవటం ఈ పాప కార్యాలన్నింటిని ప్రవక్తగారు నిషేధించారు. (ఇది ముస్లిం పేర్కొన్నారు.)

(3) హజరత్ జాబిర్ (రఅ) ఇలా తెలిపారు. సమాధులను గట్టిగా నిర్మించటం, సమాధులపై వ్రాయటం, సమాధులను త్రొక్కటం – వాటన్నిటిని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు నిషేధించారు.(దీని తిర్మిజీ841సహిహ్, పేర్కొన్నారు.)

**172వ అంశం :** సమాధులను (కొత్తసమాధి అని) గుర్తుపట్టడానికి వాటివద్ద రాళ్ళు వగైరాలుంచవచ్చు.

హజరత్ అనస్ ﷺ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లలాహు అలైహివసల్లం) గారు ఉస్మాన్ బిన్ మజ్ఊన్ గారి సమాధి వద్ద దాన్ని గుర్తుపట్టడానికై ఒక రాతిని పాతి పెట్టారు.

(ఇబ్నిమాజా 1267.)

**173వ అంశం :** సమాధిపై నీళ్ళు జల్లవచ్చు.

హజరత్ జాబిర్ ﷺ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారి సమాధిపై నీళ్ళు చల్లబడినవి. బిలాల్ (రజియల్లహు అన్హు) గారు ఒక తోలు సంచితో ప్రవక్తగారి సమాధిపై తలభాగం నుండి ప్రారంభించి కాళ్ళభాగం వరకు నీళ్ళు జల్లినారు. (దీన్ని బైహఖీ, అల్బానిగారు మిష్కాత్1710లో పేర్కొన్నారు.)

**174వ అంశం :** రాత్రిపూట కూడ ఖననం చేయవచ్చు.

**175వ అంశం :** ఖననం తర్వాత కూడా నమాజ్ జనాజా ఆచరించవచ్చు.

హజరత్ ఇబ్నె అబ్బాస్ ﷺ ఇలా తెలిపారు. ఒక వ్యక్తిని రాత్రిపూట ఖననం చేసిన తర్వాత ప్రవక్తగారతనికై నమాజ్ జనాజా ఆచరించారు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**176వ అంశం :** మూడు సమయాల్లో నమాజ్ జనాజా ఆచరించటం మరియు ఖననం చేయుట నిషిద్ధం. ఆ మూడు సమయాలు: సూర్యోదయ సమయమున, మిట్టమధ్యాహ్న సమయం, సూర్యాస్తమయం.

ఈ హదీస్ కొరకు అంశం 155 లో చూడండి.

**177వ అంశం :** ఖనన సంస్కారాల మధ్య వ్యవధిలో ఎవరైనా గొప్ప ఇస్లాం మత

https://teluguislam.net



విద్వాంసులు పరలోకచింత గురించి ఉపదేశించాలి.

హజరత్ బరాబిన్‌అజిబ్ (రజ) ఇలా తెలిపారు. అన్సార్‌కు చెందిన ఒక వ్యక్తి యొక్క ఖనన సంస్కారాలకై ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారి వెంట మేము కూడా స్మశానానికి వెళ్ళినాం. అప్పుడింకా సమాధి త్రవ్వబడలేదు. నాడు ప్రవక్తగారు కూర్చున్నారు. ఆయన చుట్టూ మేమందరం అత్యంత నిశ్శబ్దంగా కూర్చున్నాం. ఆయనొక చిన్న కర్రతో భూమిలో తవ్వినట్లు చేసెను. తర్వాత తలపై కెత్తి రెండు మూడుసార్లిలా పలికారు. సమాధి శిక్షా బాధల నుండి రక్షించి శరణునిమ్మని అల్లాహ్‌ను ప్రార్థించండి. (దీన్ని అబూదావూద్ నసాఈ, ఇబ్నె మాజా4753 సహిహ్ పేర్కొన్నారు.)

**178వ అంశం : ఖననం తర్వాత మృతుని విచారణ జరుగుతుంది.**

హజరత్ అబుహురైరా ﷺ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు ఇలా ఉపదేశించారు. మృతుని ఖననం చేసిన తర్వాత అతని వద్దకు నలుపు నేల వర్ణాలు గల ఇద్దరు దైవదూతలు వస్తారు. ఈయనను గురించి (ప్రవక్త ముహమ్మద్(ﷺ) గారి గురించి) నీవేమని పలికేవాడవు? అతనిలా జవాబిస్తాడు: ప్రవక్త ముహమ్మద్(ﷺ) గారు అల్లాహ్ యొక్క దాసులు, మరియు అతని ప్రవక్త అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యులెవరు లేరని, ముహమ్మద్(ﷺ) గారు అల్లాహ్ యొక్క దాసులు మరియు అతని ప్రవక్తయని విశ్వసించి సాక్ష్యమిచ్చుచున్నారు. అప్పుడా దేవదూతలు ఇలా పలుకుతారు: నీవిలా పలుకుతావని మాకు ముందే తెలుసు. ఆ తర్వాత అతని సమాధి డెబ్బై చదరపు మూరల వరకు వెడల్పు చేయబడుతుంది. ఇప్పుడు హాయిగా నిద్రపో. అతనిలా పలుకుతాడు నేను నా కుటుంబీకుల వద్దకు వెళ్ళి నా ప్రశాంత పరిస్థితి గురించి తెలుపుతాను. అప్పుడు వారిలా అంటారు (అది కాజాలదు. నీవిప్పుడు క్రొత్తగా పెండ్లియైనవానివలె నిద్రపో. క్రొత్తగా పెండ్లియైన వానిని అతని అత్యంత ప్రియులే నిద్రనుండి లేపుతారు. ఆ తర్వాత ప్రళయ దినాన అల్లాహ్ అతన్ని అదే ప్రాంతం నుండి లేపుతాడు. ఒకవేళ మృతుడు మునాఫిఖ్ ఐతే (కపటిఐతే) అతను దైవదూతల ప్రశ్నలకిలా జవాబిస్తాడు: ముహమ్మద్ గురించి నాకేం తెలుసు, అందరూ ఏదో అనేవారు. నేను కూడా అలాగే అనేవాణ్ణి, నాకేం తెలీదు. అప్పుడు దేవదూత లిలా పలుకుతారు: నీవిలా అంటావని మాకు తెలుసు. తర్వాత భూమికిలా ఆదేశమివ్వబడుతుంది: ఇతన్ని గట్టిగా నలిపివేయుము. అప్పుడు భూమి నలువైపుల నుండి అతని సమీపమై అతన్ని నలిపివేస్తుంది. దానివల్ల అతని ప్రక్కటెముకలు నలిగి అటుప్రక్కవి ఇటు, ఇటుప్రక్కవి అటు అవుతాయి. ప్రళయదినం వరకు అతడదేవిధంగా భయంకర శిక్ష అనుభవిస్తూ ఉంటాడు. ప్రళయ దినాన అల్లాహ్ అతన్ని అతని సమాధి నుండి తిరిగి లేపుతాడు. (దీన్ని తిర్మిజీ856హసన్ అని పేర్కొన్నారు.)

హజరత్ బరా ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం)ఇలా ఉపదేశించారు. ఒక ముస్లిం (మొమిన్) విశ్వాసి సమాధిలో లేపబడిన తర్వాత దైవదూతలు ప్రశ్నించినప్పుడు అతనిలా పలుకుతాడు. "అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లహు వఅన్న ముహమ్మద్రసూలుల్లాహ్" ఇలా పలుకటం ఇహలోకంలోని పరలోకంలోను విశ్వాసులకు కలిమాయే తౌహీద్ ద్వారా స్థిరత్వం ప్రసాదిస్తాడు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**179వ అంశం : మృతుని ఖననం చేసిన తర్వాత సమాధి వద్ద నిలబడి' అతని విచారణ**

https://teluguislam.net



సమయాన స్థిరత్వం ప్రసాదించమని అల్లాహ్‌ను ప్రార్థించాలి.

హజరత్ ఉస్మాన్ ఇలా తెలిపారు : మృతుని ఖననం చేసిన తర్వాత ప్రవక్తగారు సమాధి వద్ద నిలబడి ఇలా పలికేవారు : మీ సోదరుని క్షమించమని మరియు అతనికి స్థిరత్వం ప్రసాదించమని అల్లాహ్‌ను ప్రార్థించండి - ఎందుకంటె ఇప్పుడతని విచారణ జరుగుచున్నది. (దీన్ని అబూదావుద్ 2708సహిహ్, పేర్కొన్నారు.)

**180వ అంశం :** సమాధి శిక్ష యధార్థం

**181వ అంశం :** సమాధి శిక్షల నుండి రక్షించి శరణు ప్రసాదించమని అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉండాలి.

హజరత్ అస్మా ﷺ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారొకనాడు ప్రసంగానికై నిలబడి మానవులకివ్వబడే ఘోర సమాధి శిక్షల గురించి ప్రస్తావించారు. ఆయన సమాధి శిక్షల గురించి పేర్కొన్నపుడు ప్రేక్షక ముస్లింలందరూ బిగ్గర గొంతులతో భయ భ్రాంతులు వ్యక్తపర్చారు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

హజరత్ అబుహురైరా ﷺ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు ఈ విధంగా ప్రార్థించేవారు ఓ అల్లాహ్ సమాధి యొక్క భయంకర శిక్షల నుండి జీవన్మరణ సమస్యలు మరియు బాధల నుండి మరియు మసీహదజ్జాల్ యొక్క సంక్షోభ బాధల నుండి నన్ను రక్షింపుమని శరణు కోరుచున్నాను. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

హజరత్ అబూహురైరా ﷺ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు ఇలా హితవు చేశారు మూత్రం గురించి జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే సమాధి యొక్క భయంకర శిక్ష ఎక్కువగా దానివల్లే అవుతుంది. (సహీహుత్ తర్ఘీబ్155 అహ్మమద్ పేర్కొన్నారు.)

గమనిక : మూత్ర విసర్జన తర్వాత మూత్రాంగాన్ని నీరు వగైరా ద్వారా పరిశుభ్రం చేసుకోవాలి. శరీరానికి దుస్తులకు మూత్రం తగులకుండా జాగ్రత్తగా ఉండాలి.

హజరత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రఅ) గారు సమాధి వద్దకు వెళ్ళినప్పుడు (సమాధి శిక్షను తలచుకొని) ఎంత ఏడ్చేవారంటే వారి కన్నీరుతో పూర్తి గడ్డం తడిసిపోయేది. కొందరు సహచరులు హజ్రత్ ఉస్మాన్ గారితో ఈ విధంగా ప్రశ్నించిరి, తమరు స్వర్గనరకముల ప్రస్తావన వచ్చినప్పుడు ఇంతఎక్కువగా ఏడ్చేవారు కాదు, కాని సమాధి ప్రస్తావన వచ్చినప్పుడు ఇంత ఎక్కువగా ఎందుకు ఏడ్చుచున్నారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ (రజి) గారు ఇలా పలికిరి. నేను ప్రవక్తా మొహ్మద్ (సఅ) గారు ఉపదేశించుచుండగా విన్నాను. సమాధి పరలోక ఘట్టములలో మొదటి ఘట్టము ఇచ్చట ఎవరు సఫలీకృతులు అగుదురో వారు పరలోకములో సఫలీకృతులు అవ్వగలరు. ఇచ్చట ఎవ్వరయితె విఫలం అవ్వుదురో వారికి పరలోకంలో కష్టకాలం తప్పదు. (తిర్మిజి పేజి. 2308.)

హజరత్ అబూసఈద్ (రఅ) ఇలా తెలిపారు. ఒకనాడు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు నమాజ్‌కై బయటకు వచ్చి అనేకమంది గట్టిగా నవ్వుతూ ఉండగా చూసి ఇలా హితవు చేశారు. ప్రజలారా! సర్వభాగ్యాలను, కాంక్షలను అంతం చేసేదియైన మృత్యువును

https://teluguislam.net



ప్రస్తావిస్తూ ఉంటే మీరిలా నిశ్చింతగా ఉండజాలరు. సర్వభాగ్యాలను కాంక్షలను అంతం చేసేదియైన మృత్యువును ఎక్కువగా ప్రస్తావిస్తూ ఉండండి. ఎందుకంటే సమాధి ప్రతిరోజు ఇలా అరుస్తూ ఉంటుంది. నేనొక అపరిచిత ప్రాంతాన్ని, నేనొక ఒంటరి ప్రాంతాన్ని, నేను క్రిమికీటకాలు, పురుగులు గల ప్రాంతాన్ని- ఒక ముస్లిం ఖననం చేయబడినప్పుడు సమాధి ఇలా పలుకుతుంది. స్వాగతం, సుస్వాగతం నీవు నీ జీవితంలో కూడా నాకు అత్యంత ప్రియునిగా ఉండేవాడివి. ఈ రోజు నీవు నాకు అప్పగించబడినావు, నాచెంతకు చేరినావు-నీపట్ల నేనెలా ప్రేమగా వ్యవహరిస్తానో నీవే చూసుకో - అప్పుడా సమాధి అతని కనుచూపుమేరకు వెడల్పవుతుంది. మరియు అతనికై ఒక స్వర్గద్వారం తెరవబడుతుంది. ఎవరైనా పాపాత్ముడు లేదా తిరస్కారి మరణించినప్పుడు అతని సమాధి ఇలా పలుకుతుంది. నీకు స్వాగతమూ లేదు. పాడు లేదు. నీవు జీవించి ఉన్నంతవరకు నాకు నీవంటే అత్యంత అసహ్యంగా వుండేది. ఈరోజు నీవు నాకప్పజెప్పినావు. నాచెంతకు చేరినావు. నీపట్ల నేనెలా భయంకరంగా వ్యవహరిస్తానో నీవే చూసుకో. అప్పుడా సమాధి అన్నివైపుల నుండి అతి సమీపమైన అతన్ని గట్టిగా నలిపివేస్తుంది. దానివల్ల అతని ప్రక్కటెముకలు నలిగి అటుప్రక్కనివి ఇటు, ఇటు ప్రక్కనివి అటు అవుతాయి. ప్రవక్తగారు దాని ఉదాహరణకై తన రెండు చేతుల వ్రేళ్ళను పరస్పరం దూర్చి చూపి మరల ఇలా పలికారు : ఆ తర్వాత అతనిపై డెబ్బై అత్యంత పెద్ద భయంకర విషసర్పాలు వదలబడతాయి. వాటిలోని ఏ ఒక సర్పమైనా భూమండలంపై తన విషాన్ని కక్కితే ఈ భూమియంత విషమయమై ప్రళయదినం వరకు ఒక్క మొక్క కూడ మొలవదు. ఈ విషసర్పాలు ఆ పాపాత్ముడిని కరుస్తూ కాటువేస్తూ ఉంటాయి. ఈ ఘోరశిక్ష ప్రళయదినం వరకు ఇవ్వబడుతూనే వుంటుంది. - మరల ప్రవక్తగారిలా పలికారు : సమాధి ముస్లింలు మరియు సజ్జనులకై నరకాగ్ని నుండి తప్పించి ఒక స్వర్గపు ఉద్యానవనం వంటిది. కాని తిరస్కారులు మరియు దుర్జనులకై నరకాగ్ని గుండం వంటిది. (దీన్ని తిర్మిజి2460 పేర్కొన్నారు.)

**182వ అంశం :** మృతునికి సమాధిలో ఉదయం సాయంత్రం అతని శాశ్వత నివాసం చూపబడుతుంది.

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (رضي الله عنه) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు ఇలా ఉపదేశించారు. మీలో ఎవరైనా సరే మరణించినప్పుడు ఉదయం సాయంత్రం అతనికతని శాశ్వత నివాసం చూపబడుతుంది. తర్వాత అతను స్వర్గవాసియైతే స్వర్గస్థానం నరకవాసియైతే నరకస్థానం చూపబడుతుంది. తర్వాత ఇలా పలుకబడుతుంది. ప్రళయ దినాన అల్లహ్ నిన్ను లేపేవరకు ఇదే నీ నివాసం (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**183వ అంశం :** అనవసరంగా షహీదుల (శవాలు) ఒకచోట నుండి వేరొకచోటుకు తరలించరాదు.

హజరత్ జాబిర్ (رضي الله عنه) ఇలా తెలిపారు. ఉహుద్ యుద్ధము నాడు నా మేనత్త మా నాన్నగారి శవాన్ని మా స్మశానాల్లో ఖననం చేయటానికి తీసుకువచ్చింది. అప్పుడు ప్రవక్తగారి ఆదేశాన్ని ఒక వ్యక్తి ఇలా వినిపించాడు. షహీదులు ఎక్కడైతే మరణించారో వారి మృతదేహాలనక్కడికే చేర్చివేయండి. (దీన్ని అహ్మద్ తిర్మిజీ1401సహీహ్ అబూదావూద్, నసాయి దారిమీ పేర్కొన్నారు.)

https://teluguislam.net



**184వ అంశం :** ముస్లింల స్మశానాన్ని భూచదరం చేయటం మరియు శిథిలం చేయటం నిషేధం

**185వ అంశం :** ముస్లింల మృతదేహాలను శరీర భాగాలను కోయటం మరియు ఎముకలు విఱచటం మొదలగునవన్ని నిషేదం.

హజరత్ ఆయిషా ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) గారు ఇలా పలికారు. మృతుని ఎముకలు విరిచేపాపం అతను సజీవంగా నున్నప్పుడు విరిచే పాపానికి సమానం. (దీన్ని మాలిక్, అబూదావూద్2764,3207, ఇబ్నె మాజహ్1616, పేర్కొన్నారు.)

గమనిక : ప్రయోగశాలలో అవసరానుసారం ముస్లిమేతరుల శవాలనుపయోగించాలి.

https://teluguislam.net



## "ఖనన సంస్కారాలు" ఈ విభాగంలో ప్రవక్తగారి సదాచారాలతో మరియు ఆయన అనుచరుల సదాచారాలతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు :

1. వలీలు, సజ్జనులు మరియు సత్పురుషుల సమాధుల సమీపాన ఖననం చేయటానికై మృతదేహాలను ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి చేర్చటం.
2. ఖనన సంస్కారాలు పూర్తయ్యే వరకు మృతుని బంధువులు ఆహార పానీయాలు మానివేయటం.
3. ఖనన సమయాన మృతుని తల క్రింద తలగడల వంటివి ఉంచటం.
4. ఖనన సమయాన తలవద్ద అతని వంశపరంపర నామాలు వ్రాసి వుంచి దానివల్ల అతని సమాధి శిక్ష తగ్గుతుందని నమ్మటం.
5. ఖనన సమయాన మృతుని తలవద్ద "అహద్ నామా" కలిమా లేదా ఖుర్ఆన్ వాక్యాలేమైనా వ్రాసి వుంచటం
6. ఖనన సమయాన శవంపై గులాబీ నీరు చల్లటం.
7. సమాధిలో మట్టివేయునప్పుడు మొదటిసారి "మిన్హాఖలఖ్నాకుం" రెండవసారి "వఫీహను ఈదుకుం" మూడవసారి "వమిన్హానుఖ్రిజుకుం తారతన్ ఉఖ్రా" అని పఠించటం.
8. ఖననం తర్వాత - ఫాతిహా - సూరయే ఫలఖ్ - సూరయేనాస్ - ఖుల్‌హువల్లాహు అహద్ - సూరయే నస్ర్, సూరయే కాఫిరూన్, ఇన్నా అన్జల్నాహు - ఆ తర్వాత ఇన్నా అస్అలుక, బిస్మికల్ అజీం - మొదలగునవి చదవటం.
9. ఖననం తర్వాత సమాధి తలభాగాన సూరయే ఫాతిహా లేదా సూరయే బఖరా ప్రారంభ వాక్యాలు - కాళ్ళ భాగాన సూరయే బఖరా చివరి వాక్యాలు పఠించటం.
10. ఖననం తర్వాత సమాధి వద్ద శోకానికై కూర్చుండటం.
11. ఖననం తర్వాత సమాధి వద్దకు తినుబండారాలు తీసుకువెళ్ళి పంచిపెట్టటం.
12. ఖననం తర్వాత సమాధి వద్ద దానధర్మాలు చేయటం.
13. శవాన్ని ఒకచోట ఖననం చేసిన తర్వాత తిరిగి త్రవ్వి వేరొకచోటకు చేర్చటం.
14. ఖననం తర్వాత సమాధి వద్ద ఖుర్ఆన్‌ఖానీ చేయటం. (ఖుర్ఆన్ చదవటం లేదా చదివించటం.)
15. మరణానికి ముందే తన సమాధి త్రవ్వి ఉంచుకోవటం.
16. సమాధిని అలంకరించటం లేదా దానిపై పూలు దుప్పట్లు వగైరాలు పర్చటం.
17. ఖననం తర్వాత సమాధి వద్ద అజాన్ పలకటం.
18. సమాధిలో శవంతోపాటు ఖుర్ఆన్ ఉంచటం.
19. మృతుని నాభిక్రింది వెంట్రుకలు తీయించిన క్షురిక కూడా శవంతోపాటే ఉంచి ఖననం చేయటం.

https://teluguislam.net



# సమాధులను సందర్శించుట

**186వ అంశం :** ఇహలోక విరక్తి మరియు పరలోక చింతకై సమాధులను దర్శించవచ్చు.

హజరత్ బురైదా ﷺ ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా పలికారు సమాధులను దర్శించరాదని నేనింతకుముందు మిమ్ములను వారించాను. ఇప్పుడు ముహమ్మద్‌కు (నాకు) తనకు తల్లి (నాతల్లి) సమాధి దర్శించే అనుమతి లభించింది. మీరు కూడా సమాధులను దర్శించండి ఎందుకంటే అవి పరలోకాన్ని గుర్తు చేస్తాయి. (దీన్ని తిర్మిజీ842సహిహ్, హదీస్ అని తెలిపారు.)

హజరత్ అబూసఈద్ ఖుద్‌రీ (రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు : సమాధులను దర్శించవచ్చు దాని వల్ల గుణపాఠం లభిస్తుంది. కాని సమాధి దర్శన సమయాన అల్లాహ్‌కు కోపం కలిగించే మాటలు పలుక వద్దు (దీన్ని అహ్మద్ మరియు హాకిం, అల్బానీ గారి అహకాముల్ జనాయిజ్ 179పేజి. పేర్కొన్నారు.)

**187వ అంశం :** ఏడ్పులు పెడ బొబ్బులు పెట్టని సహన సతియైన స్త్రీ కూడ సమాధుల దర్శనచేయవచ్చు.

హజరత్ అనస్ ﷺ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఒక సమాధి వద్ద ఒక స్త్రీ ఏడుస్తుండగా చూసి ఇలా హితవు చేశారు : అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి యుండుము. మరియు ఓర్పు వహించుము. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**188వ అంశం :** సమాధులను స్మశానాలను అతిగా సందర్శించే స్త్రీలను ప్రవక్తగారు శపించారు.

హజరత్ అబూహురైరా ﷺ ఇలా తెలిపారు సమాధులను, గోరీలను స్మశానాలను అతిగా సందర్శించే స్త్రీలను ప్రవక్తగారు శపించారు. (దీన్ని అహ్మద్ తిర్మిజీ1574, ఇబ్నెమాజహ్843హసన్ పేర్కొన్నారు. ఈ హదీస్ హసన్-సహిహ్ అని తిర్మిజీ తెలిపారు.)

**189వ అంశం :** సమాధుల సందర్శన సమయాన మొదట సమాధి వాసులకు సలాము చేయాలి తర్వాత అల్లాహ్‌ను ప్రార్థించి అల్లాహ్ సమక్షాన క్షమాపణ వేడుకోవాలి.

**190వ అంశం :** సమాధివాసుల క్షమాపణకై అల్లాహ్‌ను ప్రార్థించేటప్పుడు స్వయంగా తనను కూడా క్షమించమని అల్లాహ్‌ను వేడుకోవాలి.

**191వ అంశం :** సమాధులను సందర్శించే సమయాన ఈక్రింది హదీసుల్లో పేర్కొనబడిన దుఆలు పఠించాలి.

عَنْ بُرَيْدَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ كَانَ رَسُوْلُ اللهِ ﷺ يُعَلِّمُهُمْ إِذَا خَرَجُوْا إِلَى الْمَقَابِرِ فَكَانَ
قَائِلُهُمْ يَقُوْلُ : اَلسَّلَامُ عَلَيْكُمْ أَهْلَ الدِّيَارِ مِنَ الْمُؤْمِنِيْنَ وَالْمُسْلِمِيْنَ وَإِنَّا إِنْ شَاءَ اللهُ بِكُمْ لَلَاحِقُوْنَ
نَسْأَلُ اللهَ لَنَا وَلَكُمُ الْعَافِيَةَ رَوَاهُ أَحْمَدُ وَمُسْلِمٌ. (٢)

హజరత్ బురైదా (రఅ) ఇలా తెలిపారు. సమాధులను సందర్శించే సమయాన ఈ విధంగా పలుకమని ప్రవక్తగారు నేర్పేవారు "అస్సలాము అలైకుం అహ్లదియారి మినల్ మూమినీనవల్

**ముస్లిమీన్ - వఇన్నా ఇన్‌షా అల్లాహు బికుం అలాహిఖూన్ నస్ అలుల్లాహలనా వలకుముల్ ఆఫియహ్"** (అస్సలాం అలైకుం ఓ విశ్వాసులు ముస్లింలైనా సమాధి వాసులారా! అల్లాహ్ తలచుకుంటే మేము కూడా మీదరికే చేరనున్నాము. అల్లాహ్ మీకు మరియు మాకు మేలు మరియు శుభం ప్రసాదించు గాక) (దీన్ని అహ్మద్,ముస్లిం, పేర్కొన్నారు)

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ كَانَ رَسُوْلُ اللهِ ﷺ كُلَّمَا كَانَ لَيْلَتُهَا مِنْ رَسُوْلِ اللهِ ﷺ يَخْرُجُ مِنْ آخِرِ اللَّيْلِ إِلَى الْبَقِيْعِ فَيَقُوْلَ : اَلسَّلَامُ عَلَيْكُمْ دَارَ قَوْمٍ مُؤْمِنِيْنَ وَأَتَاكُمْ مَا تُوْعَدُوْنَ غَدًا مُؤَجَّلُوْنَ وَإِنَّا إِنْ شَاءَ اللهُ بِكُمْ لَلَاحِقُوْنَ اَللّٰهُمَّ اغْفِرْ لِأَهْلِ بَقِيْعِ الْغَرْقَدِ, رَوَاهُ مُسْلِمٌ. (٣)

హజరత్ అయిషా (రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు తన భార్య అయిషా వద్ద రాత్రి గడిపినప్పుడు ఆ రాత్రి చివరి భాగానా మదీనాలోని స్మశానమైన గర్ఖద్‌కు వెళ్ళి ఇలాపలికే వారు: అస్సలాము అలైకుం! ముస్లింలైన ఓ సమాధి వాసులారా! వాగ్దానం ప్రకారం మృత్యువు వచ్చింది, ఇక విచారణ జరుగనున్నది. అల్లాహ్ తలచుకుంటే మేము కూడ మీదగ్గరికే చేరనున్నాము. తర్వాత అల్లాహ్‌నిలా ప్రార్థించేవారు ఓ అల్లాహ్ ఈ స్మశానం బఖీగరఖద్‌లోని వారందరినీ క్షమించుము. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

**192వ అంశం** : సమాధి వాసులకై ప్రార్థించునపుడు చేతులెత్తి ఖిబ్లావైపుకు తిరిగి ప్రార్థించాలి.

**193వ అంశం :** ఈ క్రింది హదీస్‌ల్లో తెలిపిన విధంగా సమాధులను సందర్శించాలి.

హజరత్ ఆయిషా (రజియల్లాహ్ అన్హా) ఇలా తెలిపారు. ఒక రాత్రి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైవసల్లం) గారు ఇంటి నుండి బయటకు వెళ్ళినారు. నేనాయనకు వెనుక మా సేవకురాలు బరీరా రజియల్లాహు అన్‌హా ను ఆయనెక్కడికి వెళ్ళుచున్నారో చూడటానికై పంపించాను ఆమె ఇలా తెలిపింది. ప్రవక్తగారు మదినాలోని స్మశానమైన బఖీఎ గర ఖద్ వద్దకు వెళ్ళి దాని సమీపాన నిలబడి తన రెండు చేతులెత్తి ఆ సమాధి వాసులకై అల్లహ్‌ను ప్రార్థించారు తర్వాత ఇంటికి తిరిగి వచ్చారు. బరీరాకూడ తిరిగి వచ్చి నాకు తెలిపింది. తర్వాత ఉదయం పూటనేనిలా ప్రశ్నించాను: ఓ ప్రవక్తగారూ! రాత్రి ఎక్కడికి వెళ్ళారు? ఆయనిలా పలికారు "బఖీ సమాధి వాసులకై ప్రార్థించటానికి వెళ్ళమని అల్లాహ్ వద్ద నుండి నాకాదేశం వచ్చింది. (దీన్ని అహ్మద్, అల్బానీ గారు అస్‌సహిహా1774లో పేర్కొన్నారు.)

**194వ అంశం** : కాఫిర్లు (తిరస్కారులు) మరియు ముష్రికుల బహు దైవారాధకుల సమాధుల వద్దకు వెళ్ళి వారిని క్షమించమనే ప్రార్థనల వల్ల వారికేమీ లాభంచేకూరజాలదు.

216వ అంశం : లో పేర్కొన్న హదీస్‌ను చూడగలరు.

**195వ అంశం :** అల్లాహ్‌ను ప్రార్థించే సమయాన అల్లాహ్ యొక్క సుందరనామాలను, అల్లాహ్ యొక్క అత్యుత్తమ గొప్ప నామాన్ని, అల్లాహ్ యొక్క ఉత్తమ విశేషాలను సత్పురుషుల దుఆలను మరియు తన సత్కార్యాలను 'వసీలాగా' చేసుకుని అల్లాహ్‌ను ప్రార్థించవచ్చు.

https://teluguislam.net



హజరత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా భోధించారు ఎవరికైనా కష్టాలు బాధలు వస్తే ఈ విధంగా ప్రార్థించాలి " ఓ అల్లాహ్" నేను నీదాసుడను, నీదాసుని బిడ్డను నీదాసి బిడ్డను నానుదుటి వెంట్రుకలు నీ చేతిలో ఉన్నాయి నీ ప్రతి అజ్ఞా, నాకు అంగీకారమే నా పట్ల నీ ప్రతి ప్రవర్తనా న్యాయంతో కూడి ఉంది. నేను నీ యొక్క ప్రతి నామం యొక్క వసీలాతో ప్రార్థించుచున్నాను. నీవు నీ గురించి పేర్కొన్ననామాలతో నీవు నీ పవిత్రత గ్రంథమైన ఖుర్ఆన్‌లో పేర్కొన్న నామాలతో నీవు నీదాసులకు నేర్పిన నామాలతో నీవు స్వయంగా-నీకై-అగోచరజ్ఞానంలో ప్రత్యేకపర్చుకున్న నామాలతో నిన్ను ప్రార్థించుచున్నాను. ఓ అల్లహ్ పవిత్రఖుర్ఆన్ ను నామనసుకు వసంతంగా నా హృదయానికి ప్రకాశంగా నా కష్టాలను, బాధలను విచారాలను దూరంచేసేదిగా చేయుము" ఈ విధంగా ప్రార్థిస్తే అల్లాహ్ అతని కష్టాలను బాధలను విచారాలను దూరం చేసి వాటికి బదులు సుఖసంతోషాలు ప్రసాదిస్తాడు. అబ్దుల్లాహ్ ఇలా తెలిపారు కొందరు అనుచరిలిలా ప్రశ్నించారు: ఓ ప్రవక్తగారు! ఈ దుఆనుమేము నేర్చుకోవచ్చా? ప్రవక్తగారిలా తెలిపారు: తప్పకుండ నేర్చుకోవచ్చు. ఈదుఅను ఎవరైతే విన్నారో వారు తప్పకుండ నేర్చుకోవాలి. (దీన్ని అహ్మద్, సహిహ199లో పేర్కొన్నారు.)

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ బురైదా(ర.అ) అస్లమీగారు తన తండ్రిగారిలా పలికారని తెలిపారు: ఒక రోజు ప్రవక్తగారొక వ్యక్తి ఈ విధంగా అల్లాహ్‌ను ప్రార్థించుచుండగా విన్నారు: ఓ అల్లాహ్ నేను నిన్నే ప్రార్థించుచున్నాను. ఎందుకంటే నీవు తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరని. నీవు ఒక్కడివే మా ఆరాధ్యుడవని నీవు అతీతుడవని నీవు మాతాపితా సంతాన సంబంధ బాంధవ్యాలకతీతుడవని, నీకెవరూ సాటి లేరని విశ్వసిస్తూ సాక్ష్యమిచ్చుచున్నాను. తర్వాత బురైదా ఇలా తెలిపారు. ఆ ప్రార్దన పలుకులు విని ప్రవక్తగారిలా పలికారు. అల్లాహ్‌యొక్క ప్రమాణం! ఈ వ్యక్తి అల్లాహ్‌ను అతని అత్యుత్తమ గొప్పనామంతో ప్రార్థించాడు. ఆ నామాంతో ప్రార్థిస్తే అల్లాహ్ తప్పక ఆ ప్రార్థనలను స్వీకరిస్తాడు. ఆ నామం ద్వారా కోరితే, అల్లాహ్ ఆ కోరినవారి కోర్కెలు తప్పక తీరుస్తాడు. (దీన్ని తిర్మిజీ2763 హసన్ పేర్కొన్నారు.)

హజరత్ అనస్(ర.అ) ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) గారి కేమైన కష్టం లేదా బాధ కలిగితే ఈ విధంగా ప్రార్థించేవారు. నిత్య జీవి మరియు సర్వకార్య నిర్వాకుడైన ఓ అల్లహ్! నీ దయా కరుణల ద్వారా నీశరణువేడుకొనుచున్నాను. (దీన్ని తిర్మిజీ2796 హసన్, హాకిం పేర్కొన్నారు.)

హజరత్ అనస్ ఇలా తెలిపారు: అనావృష్టి ఏర్పడినప్పుడు ఉమర్‌గారు అబ్బాస్‌గారి ద్వార వర్షం కొరకు అల్లాహ్‌ను ప్రార్థించెవారు: ఆయన ప్రార్థనా ఇలా ఉండేది. ఓ అల్లాహ్! మేము నీప్రవక్తగారి వసీలాతో నిన్ను ప్రార్థించేవారము (అనగా ప్రవక్తగారు జీవించి ఉన్నంత వరకు మా కొరకు ఆయనే నీ సమక్షాన ప్రార్థించేవారు.) అప్పుడు నీవు మాకై వర్షాన్ని కురిపించేవాడవు. కాని ఇప్పుడు ప్రవక్తగారు చనిపోయారు కాబట్టి ఆయన పినతండ్రి అబ్బాస్‌గారి వసీలాతో ప్రార్థించు చున్నాము (అనగా అబ్బాస్‌గారు మాకై ప్రార్థిస్తారు (అప్పుడు అబ్బాస్‌గారు నిలబడి అల్లాహ్‌ను ప్రార్థించేవారు) హజరత్ అనస్ ఇలా తెలిపారు: అప్పుడు వర్షం కురిసేది.(దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

హజరత్ రబీయా (రజియల్లహు అన్హూ) ఇలా తెలిపారు. నేను ప్రవక్తగారి సేవకై రాత్రి పూట

https://teluguislam.net



ఆయన వద్దనే ఉండే వాడిని, ఆయన వజూకై నీళ్ళు కావాలన్నా లేదా వేరే ఏమైనా పని ఉన్నా నేను సేవ చేసేవాడిని. ఒక రోజు ప్రవక్తగారిలా అన్నారు. నీకేమి కావాలో కోరుకో! అప్పుడు నేనిలా అన్నాను. ఓ ప్రవక్తగారూ నాకు స్వర్గంలో తన సాన్నిహిత్యం కావాలి ప్రవక్తగారిలా అన్నారు: అంతేనా లేక మరిఇంకేమైనా కావాలా? నేనిలా అన్నాను నాకిదేకావాలి. అప్పుడు ప్రవక్తగారిలా పలికారు అలాగైతే నీవు అల్లాహ్‌కు ఎక్కువగా సజ్దాలు చేస్తు నాకు సహకరించు (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి)ఇలా తెలిపారు: ప్రవక్తముహమ్మద్(ﷺ)ఇలా పలికారు: ఒకనాడు ముగ్గురు మిత్రులు కలిసి పోవుచుండగా వర్షం ప్రారంభమైనది. వారు రక్షణకై ఒక కొండ గుహలో దూరినారు వెంటనే ఒక పెద్ద కొండరాయి ఆ గుహ ద్వారంపై పడిదాని దారి మూసుకుపోయింది అప్పుడా ముగ్గురూ పరస్పరం ఇలా చర్చించుకున్నారు మేము చిత్తశుద్ధితో అల్లాహ్‌ను సంతోషపర్చడానికై చేసిన సత్కార్యాలను గుర్తు చేసుకుని వాటిని ప్రస్తావించి అల్లాహ్‌ను ప్రార్థించెదము. అప్పుడు అల్లాహ్ సంతసించి ఈ గండం నుంచి విముక్తి ప్రసాదిస్తాడు. ఆ ముగ్గురిలో ఒక వ్యక్తి ఇలా ప్రార్థించాడు, ఓ అల్లాహ్! నాకు తల్లి తండ్రీ ఇద్దరు ఉండేవారు వారు అతి వృద్ధాప్యానికి చేరుకున్నారు నాకు చిన్న చిన్న పిల్లలుకూడా ఉండేవారు నేనువారందరి పోషణకై మేకలను మేపెవాడిని సాయంత్రం తిరిగి వచ్చి ఆ మేకలపాలు పిండి నా పిల్లల కంటే ముందు నా తల్లిదండ్రులకే ఆ పాలు త్రాగించెవాడిని కానీ ఒకరోజు అడవిలో చాలా దూరంగా వెళ్ళిపోయి ఇంటికి ఆలస్యంగా తిరిగివచ్చాను అప్పటికి నా తల్లిదండ్రులిద్దరూ నిద్రపోయి ఉన్నారు.నేను ప్రతిరోజు వలెనే ఆరోజు కూడా పాలు తీసుకుని వారిద్దరికి సమీపంగా నిలుచుండిపోయాను వారిని నిద్రనుండి లేపటం నాకు నచ్చలేదు. అలాగే తల్లిదండ్రుల కంటే ముందు నా పిల్లలకు పాలు త్రాగించటం కూడా నాకు నచ్చలేదు. కానీ నా పిల్లలు ఆకలి భరించలేక నాకాళ్ళ వద్ద పడి యేడ్చియేడ్చి అలసిపోయినా నేను నా తల్లిదండ్రుల గురించి యోచిస్తూ నా పిల్లలకు పాలు త్రాగించలేదు ఈ విధంగానే తెల్లారిపోయింది-ఓ అల్లాహ్ ఈ సత్కార్యము (తల్లిదండ్రుల సేవ) నేను చిత్తశుద్ధితో నీకొరకె చేశానని నీవు భావిస్తే దయచేసి ఈ బండరాయిని కొద్దిగా తొలగించుము. మేము కనీసం ఆకాశాన్నైనా చూడగలము. అప్పుడు అల్లాహ్ ఆ బండరాయిని కొద్దిగా తొలగించాడు ఆ గుహలోపలి నుండి బయట ఆకాశం కనిపించసాగింది. అప్పుడు రెండవ వ్యక్తి ఇలా ప్రార్థించాడు: ఓ అల్లాహ్ నా పినతండ్రి కుమార్తె ఒకామె ఉండేది నేనామెను అతిగా ప్రేమించే వాడిని నేనామె ఎదుట నాకాంక్షను ప్రస్తావించి ఆమెను కోరగా ఆమెనిరాకలించింది కాని నేను వందదీనారుల ఆశచూపి ఆమెను ఒప్పించాను ఇక ఆ వందదీనారుల సంపాదనకై చాల ప్రయత్నం చేసి చివరకు సంపాదించాను. అవి తీసుకుని ఆమె వద్దకు వెళ్లి వ్యభిచరించటానికై సిద్ధపడ్డాను. కాని ఆమె ఇలా హెచ్చరించింది ఓ మానవుడా! అల్లాహ్ గురించి భయపడు, సురక్షిత భాగాన్ని ఛేదించకు (నన్ను చెరచకు) ఆమె పలుకులు విని నేను ఆమెను విడిచి వెడలిపోయాను-ఓ అల్లాహ్ నేనీ సత్కార్యం (అవకాశం దొరికిన వ్యభిచారం చేయకపోవటం) చిత్తశుద్ధితో నీ కొరకే చేశానని భావిస్తే మమ్ములను ఈ గండం నుండి రక్షించుము! అప్పుడా బండరాయి ఇంకొద్దిగా తొలగింది. ఆ తర్వాత మూడవ వ్యక్తి ఇలా ప్రార్థించాడు. ఓ అల్లాహ్ నేనొక వ్యక్తిని నావద్ద కూలికై నియమించి ఒక ఫరఖ్ (ఎనిమిది కిలోలు) బియ్యం కూలీక్రింద ఇస్తానని వాగ్దానం చేశాను. అతనా పని పూర్తిచేసిన

https://teluguislam.net



తర్వాత తన కూలీ అడిగాడు నేనతనికివ్వబోగా అతను స్వీకరించక వెడలి పోయాడు నేనతని ధాన్యాన్ని భద్రపర్చి ఆ ధాన్యంతో సేద్యం వ్యవసాయం చేసి దాని లాభంతో అనేక ఆవులుకొని వాటికై ఒకకాపరిని కూడా పెట్టాను చాలాకాలం తర్వాత ఆ కూలీ వాడు నాదగ్గరకు వచ్చి ఇలా అన్నాడు అల్లాహ్ గురించి భయపడు, నాపై దౌర్జన్యంచేయకు నాకు రావలసిన సొమ్ము నాకప్పగించు, అప్పుడునేనిలా అన్నాను. ఆవులు, ఆ ఆవుల కాపరి అవన్ని నీవే. వాటన్నిటిని తీసుకుపో అతనిలా అన్నాడు:- అల్లాహ్ గురించి భయపడు నన్ను హేళన చేయవద్దు. నేనిలా అన్నాను: నేను పరిహసించటం లేదు నిజంగానే పలుకుతున్నాను. ఆ ఆవులు, ఆ కాపరి అవన్ని నీవే వాటిని తీసుకుపో అతను వాటన్నిటిని తీసుకుని వెడలిపోయాడు. ఓ అల్లాహ్! నేనీ సత్కార్యము (న్యాయంగా ప్రవర్తించి ఎవరిసొత్తు వారికి) ఇవ్వటం చిత్తశుద్ధితో నీకొరకేచేశానని నీవు భావిస్తే ఆబండరాయిని తొలగించుము. అల్లాహ్ ఆ రాయినిఆ గుహ ద్వారం నుండి పూర్తిగా తొలగించాడు.

(దీన్ని బుఖారి పేర్కొన్నారు.)

**196వ అంశం :** మరణించిన ప్రవక్తల, సత్పురుషుల లేదా ఏగొప్పవారి నుండి దుఆ చేయించడం (షిర్క్) నిషిద్ధం. జీవించి ఉన్న పుణ్య పురుషుల నుండి దుఆ చేయించడం అనుమతించబడింది.

హజరత్ అనస్ (రజి) ఇలా తెలిపారు అనావృష్టి ఏర్పడినప్పుడు ఉమర్‌గారు అబ్బాస్‌గారి ద్వారా వర్షం కొరకు అల్లాహ్‌ను ప్రార్థించేవారు : ఆయన ప్రార్థన ఇలా ఉండేది. ఓ అల్లాహ్! మేము నీ ప్రవక్తగారి వసీలాతో నిన్ను ప్రార్థించే వారము. (అనగా ప్రవక్తగారు జీవించి ఉన్నంత వరకు మా కొరకు ఆయనే నీ సమక్షానా ప్రార్థించేవారు) అప్పుడు నీవు మాకైవర్షాన్ని కురిపించేవాడవు. కాని ఇప్పుడు (ప్రవక్తగారు చనిపోయారు కాబట్టి) ఆయన పిన తండ్రి అబ్బాస్ గారి వసీలతో ప్రార్థించుచున్నాము. (అనగా ఇలా తెలిపారు అప్పుడు వర్షం కురిసేది (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**197వ అంశం :** దుఅ చేసే సమయాన సమాధివైపు కాక ఖిబ్లాదిక్కుకు తిరిగి ప్రార్థించాలి.

హజరత్ ఉమర్ (రజి) ఇలా తెలిపారు : బదర్ యుద్ధం నాడు ప్రవక్త ముహమ్మద్ (ﷺ)గారు బహుదైవారాధకులవైపు దృష్టిసారించారు. వారు వెయ్యి మందికి పైగా ఉన్నారు. కాని ప్రవక్తగారి అనుచరుల సంఖ్య 319 మాత్రమే. అప్పుడు ప్రవక్తగారు ఖిబ్లా దిక్కుకు తిరిగి తన రెండు చేతులు చాచి తన ప్రభువైన అల్లాహ్‌ను బిగ్గరగా ప్రార్థించ సాగారు. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

**198వ అంశం :** ఎవరైనా నబీ, వలీ అవులియా లేదా సజ్జనుల సమాధుల వద్ద ప్రార్థిస్తూ వారి పేరున ప్రమాణాలు చేయటం నిషేధం.

హజరత్ ఉమర్ (రజి) ఇలా తెలిపారు. దైవ ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా బోధించారు : ఎవరైతే అల్లాహ్‌ను విడిచి ఇతరుల పేర ప్రమాణాలు చేస్తారో వారు కాఫిర్లు (తిరస్కారులు) అవుతారు లేదా ముష్రిక్‌లు (బహుదైవారాధికులు) అవుతారు. (దీన్ని తిర్మజ1241సహి పేర్కొన్నారు.)

**199వ అంశం :** ఎవరైనా వలీ లేదా సజ్జనుల సమాధులవద్దకు వెళ్ళి ప్రార్థిస్తూ తమ కష్టాలు దూరం చేయమని వేడుకోవటం, లేదా అల్లాహ్‌కు చెప్పె అవసరాలు తీర్పించమని ఆ వలీలను కోరటం లేదా వారి వద్ద తమ కష్టాలు, బాధలు చెప్పుకుని వాటిని దూరం

https://teluguislam.net



చేయమని వేడుకోవటం, లేదావారివద్ద కోరికలు కోరటం లేదా మ్రొక్కబడులు మ్రొక్కుకోవటం ఇవన్నీ నిషేధం.

హజరత్ ఇబ్నెమస్ఊద్ ఇలా తెలిపారు దైవ ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా హెచ్చరించారు: ఎవరైతే అల్లాహ్‌ను విడిచి ఇతరులను ప్రార్థిస్తూ మరణిస్తాడో అతడు తప్పకనరక వాసియవుతాడు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

హజరత్ ఉబాదా ఇలా తెలిపారు: దైవప్రవక్తగారి(ﷺ)కాలంలో ఒక మునాఫిక్(కపటి ఉండేవాడు) ముస్లింలను బాధిస్తూ ఉండేవాడు ఒకనాడు కొందరు ముస్లింలు ఇలా అన్నారు. పదండి ప్రవక్తగారి వద్దకు వెళ్ళి ఆయన సహాయం వేడుకుని ఈ కపటివాని బాధలనుండి రక్షించమని కోరుకుందాం వారి మాటలు విని ప్రవక్తగారిలా బోధించారు: నన్ను సహాయం కోరరాదు అల్లాహ్ సమక్షాననే సహాయం వేడుకోవాలి. (దీన్ని తబ్రాని పేర్కొన్నారు.)

హజరత్ ఇబ్నె అబ్బాస్ ఇలా పలికారు ఒక వ్యక్తి దైవ ప్రవక్తగారి వద్దకు వచ్చి ఇలా పలికాడు. అల్లాహ్ మరియు మీరు ఏమి తలచుకుంటే అదే జరుగుతుంది, అప్పుడు ప్రవక్తగారిలా అన్నారు: నన్ను అల్లాహ్‌కు సమానునిగా జేశావా? నీవు ముందు పలికినట్లు కాక ఇలా పలుకుము: అల్లాహ్ ఏమి తలచుకుంటే అదే జరుగుతుంది. (దీన్ని అహ్మద్, సహిహా 139లో పేర్కొన్నారు.)

**200వ అంశం :** స్మశానంలో మజార్ల వద్ద సమాధుల వద్ద ఖుర్‌ఆన్ పఠించటం నిషేధం.

హజరత్ అబూహురైరా ఇలా తెలిపారు. సత్య ప్రవక్తముహమ్మద్(ﷺ)ఇలా బోధించారు మీరు మీగృహాలను స్మశానాలుగా చేసుకోకండి. ఖుర్‌ఆన్‌లోని సూరయేబఖ్రా ఏగృహములో స్మరింప బడుతుందో ఆగృహం నుండి షైతాన్ పారిపోతాడు. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

**201వ అంశం :** స్మశానంలో, మజార్ల వద్ద నమాజ్ ఆచరించటం లేదా మస్జిద్‌లో సమాధి లేదా మజారు తయారు చేయుట ఇవన్నీ నిషేధం.

**202వ అంశం :** స్మశానంలో మజార్ల వద్ద మస్జిద్‌లు కట్టడం, లేదా ప్రార్థనలు, ఆరాధనలు, చేయటం ఇవన్నీ నిషేధం.

**203వ అంశం :** ఏదైనా మస్జిద్‌లో సమాధులు లేదా మజార్లు ఉంటే ఆ మస్జిద్‌లో నమాజ్ ఆచరించరాదు.

హజరత్ అనస్ ఇలా తెలిపారు స్మశానంలో మరియు సమాధుల వద్ద నమాజ్ ఆచరించటాన్ని దైవ ప్రవక్తగారు నిషేధించారు. (దీన్ని బజ్జార్, అహకాముల్ జనాయిజ్211, పేర్కొన్నారు.)

హజరత్ అబూసఈద్ ఇలా తెలిపారు: దైవ ప్రవక్తముహమ్మద్(ﷺ)ఇలా పలికారు స్మశానం మరియు స్నానపు గది లేదా మలిన విసర్జన ప్రాంతాన్ని విడిచి వేరే ప్రతి చోటా నమాజ్ ఆచరించవచ్చు. (దీన్ని అబూదావూద్, ఇబ్నెమాజా 606సహిహ్, తిర్మిజీ పేర్కొన్నారు.)

హజరత్ ఇబ్నె ఉమర్ (రఅ) ఇలా తెలిపారు: దైవ ప్రవక్తముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. మీరు మీ గృహాల్లో కూడా కొన్ని నఫిల్ నమాజులు ఆచరిస్తూ ఉండండి. మీ

https://teluguislam.net



గృహాలను స్మశానాలుగా చేసుకోకండి. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ అబుహూహురైరా ﷺ ఇలా తెలిపారు: సత్య ప్రవక్తముహమ్మద్(ﷺ)ఇలా ప్రార్థించారు: ఓ అల్లాహ్ నా సమాధిని విగ్రహంగా చేయకు. (అనగా సమాధిని విగ్రహంగా దైవ సమానంగా చేసి పూజించే అవకాశం ఇవ్వకు) తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగ చేసుకున్నవారిని అల్లాహ్ నాశనం చేయుగాక! (దీన్ని అహ్మద్ అహకాముల్ జనాయిజ్ 216, పేర్కొన్నారు.)

హజరత్ అబుమర్సద్ ﷺ ఇలా తెలిపారు: సత్య ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా బోధించారు: సమాధులపై కూర్చోవద్దు. సమాధులవైపు తిరిగి లేదా సమాధుల యెదుట నమాజ్ ఆచరించవద్దు. (దీన్ని ముస్లిం499, పేర్కొన్నారు.)

హజరత్ ఆయిషా (రజియల్లహుఅన్హా) ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు తన మరణసమయాన ఇలా పలికారు: అల్లాహ్ యూదులను మరియు క్రైస్తవులను నాశనం చేయుగాక! ఎందుకంటే వారు తమ ప్రవక్త సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ అబుహురైరా ఇలాతెలిపారు సత్య ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు ఇలా పలికారు. అల్లాహ్యూదులను సర్వనాశనం చేయు గాక! ఎందుకంటే వారు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు.(దీన్ని అహ్మద్437, బుఖారీ, ముస్లిం530, అబూదావూద్ 3227, అబుయాఅల పేర్కొన్నారు.)

హజరత్ ఆయిషా ﷺ ఇలాతెలిపారు: అల్లాహ్ యొక్క ప్రవక్తయైన ముహమ్మద్(ﷺ)గారు తమ మరణ సమయాన అత్యంతబాధవల్ల తన దుప్పటి ముఖంపై కప్పు కున్నారు. కానీ ఊపిరాడక దాన్ని ముఖం నుండి తొలగించి ఇలా పలికారు అల్లాహ్ యూదులను మరియు క్రైస్తవులను నాశనం చేయుగాక! ఎందుకంటే వారు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగ (మస్జిద్) చేసుకున్నారు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ జుందుబ్గారు (రఅ) ఇలాతెలిపారు. అల్లాహ్ యొక్క ప్రవక్తయైన ముహమ్మద్(ﷺ)గారు తమ మరణానికి ఐదురోజుల ముందు ఇలా పలుకుతుండగా నేను విన్నాను. మీలో ఎవరైన అత్యంత సన్నిహితులుగా చేసుకునేవాడిని. కానీ మీలో ఎవరుకూడా నాకు అత్యంత సన్నిహితులు కాజాలరు ఎందుకంటే అల్లాహ్ నన్ను తమ అత్యంత సన్నిహితునిగా చేసుకున్నాడు. చేసుకోవాలలనుకుంటే అబుబకర్ నే నేను నా అత్యంత సన్నిహితునిగా చేసుకునే వాడిని. జాగ్రత్తగా వినండి! మీకంటే ముందు వారు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా ఆరాధన స్థలాలు చేసుకునేవారు. జాగ్రత్తగా వినండి! సమాధులను ఆరాధనాలయాలుగ చేసుకోకండి. మీరాపని చేయరాదని మిమ్ములను హెచ్చరించుచున్నాను. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ హారిస్ ﷺ ఇలా తెలిపారు: అల్లాహ్ యొక్క ప్రవక్తయైన ముహమ్మద్(ﷺ)గారు తమ మరణానికి ముందు ఇలా పలుకుతుండగా నేను విన్నాను. జాగ్రత్తగా వినండి! మీకంటే ముందువారు తమ ప్రవక్తలు మరియు సజ్జనుల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకునే వారు కానీ మీరు జాగ్రత్తగా ఉండండి! సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకోవద్దు. మీరాపని చేయరాదని నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను. (దీన్ని ఆబీషైబా పేర్కొన్నారు.)

https://teluguislam.net



హజరత్ అబూఉబైదా ఇలా తెలిపారు. అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు తమ మరణ సమయాన ఇలా పలికారు: హిజాజ్ మరియు నజ్రాన్ ప్రాంతాలకు చెందిన యూదులను అరబ్ ప్రాంతాల నుండి బహిష్కరించండి. ఇదిగో ఈ విషయం కూడ తెలుసుకోండి. ఎవరైతే తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారోవారు అతి నీచులు మరియు దుష్టులు (దీన్ని అహ్మద్, సహిహ1132 పేర్కొన్నారు.)

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఇలా తెలిపారు. అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్(ﷺ) గారి లాపలుకుతుండగా నేను విన్నాను. ప్రళయ దినం ఎర్పడునప్పుడు ఎవరైతే సజీవంగా ఉంటారోవారు అతి నీచులు. అలాగేవరైతే సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకుంటారోవారు కూడా అతి నీచులు (దీన్ని ఇబ్నె ఖుజైమా, ఇబ్నెహిబ్బాన్, ఇబ్నె అబీషైభా, అహ్మద్, తబ్రానీ, అబూయలా, అహకాముల్ జనాయిజ్ 217 పేర్కొన్నారు.)

హజరత్ అలీ (రజియల్లహు అన్హు) ఇలా తెలిపారు. అబ్బాస్ (రజియల్లహుఅన్హు) గారు నన్ను కలిసి ఇలా అన్నారు.ఓ అలీ! ప్రవక్త్(ﷺ) గారి వద్దకు వెళ్ళెదము పద! మా గురించి ఏమైనా ప్రత్యేక పలుకులు పలుకవచ్చు. లేదా కనీసం మా గురించి ఇతరులకు శ్రద్ధవహించ చెబుతారు. అలాగేననీ మేమిద్దరం ప్రవక్తగారి వద్దకు వెళ్ళినాము అప్పుడు ప్రవక్త గారు నిస్పృహలో ఉన్నారు. తర్వాత తలఎత్తి ఇలా పలికారు.అల్లాహ్ యూదులను నాశనం చేయుగాక! ఎందుకంటే వారు ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు ఆయనిలా మూడుసార్లు పలికారు ప్రవక్తగారి ఈ పరిస్థితి చూసి మేము అయన్నేమీ కోరుకోకుండానే తిరిగి వెళ్ళి పోయాము. (దీన్ని ఇబ్నెసఅద్ మరియు ఇబ్నె అసాకిర్ తహజీరుస్ సాజిద్ 19 పేర్కొన్నారు.)

హజరత్ ఉమ్మహాతుల్ మూమినీన్ (సర్వ ముస్లింలమాతలు- ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారి భార్యలు) ఇలా తెలిపారు: ప్రవక్తగారి మరణం తర్వాత ఆయన అనుచరులు పరస్పరం ఇలా చర్చించుకున్నారు. ప్రవక్తగారి సమాధి ఎలా తయారు చేద్దాం? దాన్ని మస్జిద్‌గా తయారు చేద్దామా? అప్పుడు అబూబకర్ సిద్దీఖ్ (రజియల్లహు అన్హు) ఇలా తెలిపారు: సత్య ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) ఇలా పలుకతుండగా నేను విన్నాను. అల్లాహ్ యూదులను మరియు క్రైస్తవులను సర్వనాశనము చేయుగాక! ఎందుకంటే వారు తమ ప్రవక్త సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు. (దీన్ని ఇబ్నె జంజువైహ్ అబూబకర్ సిద్దీఖ్ గారి వైశిష్ట్యము అనే పుస్తకములో తహజీర్ సాజిద్20, పేర్కొన్నారు.)

**204వ అంశం :** ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగువారి సమాధుల మరియు మజార్ల వద్ద మొక్కుబడులు చేయటం నోములు నోచుకోవటం కోరికలు కోరటం ప్రార్థించటం ఇవన్నీ నిషేధం.

హజరత్ తారీఖ్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా బోధించారు ఒక చిన్న ఈగ కారణంగా ఒక వ్యక్తి స్వర్గంలో ప్రవేశించాడు. మరొక వ్యక్తి ఒక ఈగ కారణంగా నరకంలో ప్రవేశించాడు. అప్పుడు ప్రవక్తగారి అనుచరులు ఆశ్చర్యంతో ఇలా ప్రశ్నించారు ఓ ప్రవక్తగారూ! అలా ఏలా జరిగింది? అప్పుడు ప్రవక్తగారిలా వివరించారు: ఒక నాడిద్దరు వ్యక్తులు ఒకదారి గుండ పోతూ ఒక బహుదైవారాధిక తెగకు సమీపం నుండి నడిచారు. ఆ తెగవద్ద ఒక విగ్రహం

https://teluguislam.net



ఉండేది. ఈ విగ్రహం పేర ఏమి అర్పించుకోనిదే ఆ తెగవారు ఎవరిని పోనిచ్చేవారు కాదు అలాగే ఆ ఇద్దరు వ్యక్తుల్లో ఒకరికి ఇలా చెప్పారు.

ఈ విగ్రహం పేర ఏమైనా అర్పించు, అతనిలా అన్నాడు అర్పించుకోవటానికి నాదగ్గరేమి లేదు. వారిలా అన్నారు కనీసం ఒక ఈగైనా సరే ఏమైన ఈ విగ్రహం పేర అర్పించు: అతడు వారి మాట ప్రకారమే ఆ విగ్రహం పేర ఒక ఈగను అర్పించాడు అప్పుడు వారతన్ని విడిచి పెట్టారు. అతడు మరణించి నరకంలో వేయబడినాడు. వారు రెండవ వ్యక్తితోఇలా తెలిపారు నీవు కూడ ఏదైనా అర్పించు. అతనిలా జవాబిచ్చాడు. అల్లాహ్‌ను విడిచి వేరే యెవరి పేరా ఏ వస్తూవూ నేను అర్పించజాలను, వారతన్ని చంపి వేశారు ఈ విధంగా అతను ఏకదైవారాధనపై స్థిరంగా ఉండటం వల్ల స్వర్గంలో ప్రవేశించాడు. (దీన్ని అహ్మద్ జుహద్ పేజి నెం. 15,16, అబూనయిన్ హెలీయ 203లో పేర్కొన్నారు.)

**205వ అంశం :** ప్రవక్తలు వలీలు, ఔలియాలు సజ్జనులు మొదలగువారి సమాధుల ముందు తలనువంచి నిలుచుట. లేదా సాష్టాంగాలు చేయుటతప్పు చేతులు కట్టుకొని నిలబడుట లేదా వేరే ఏదైన ప్రార్ధనలు ఆ సమాధులకు వేరే ఏమన్నా చేయటం ఆ సమాధులకు ప్రదక్షిణం వగైరాలు ఇవన్నీ నిషేధం.

హజరత్ అబుహురైరా ؓ ఇలా తెలాపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలికారు ఓ అల్లాహ్ నాసమాధిని విగ్రహంగా చేయకు (అనగా నా సమాధిని విగ్రహంగా లేదా దైవసమానంగా చేసి పూజించే అవకాశమివ్వకు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నవారిని అల్లాహ్ నాశనం చేయుగాక! (దీన్ని అహ్మద్ అహకాముల్ జనాయిజ్ 216, పేర్కొన్నారు.)

హజరత్ ఖైస్ (రజియల్లహు అన్హు) ఇలా తెలిపారు నేను హిరా అను ప్రాంతానికి వెళ్ళాను అక్కడి ప్రజలు తమ పాలకుని ఎదుటసాష్టాంగపడు చుండగా చూచి మనస్సులో ఇలా అనుకున్నాను. ఈ పాలకులకంటే మా ప్రవక్తగారు ఎంతో గొప్పవారు, కావున ఆయనకు తప్పక సాష్టాంగం చేయవచ్చు: తర్వాత నేను ప్రవక్తగారి వద్దకు వచ్చి ఇలా పలికాను: నేను హీరా ప్రాంతం వారిని చూశాను, వారు తమ పాలకునికి సాష్టాంగం చేయుచున్నారు. అతని కంటే తమరెన్నో రెట్లు గొప్పవారు కాబట్టి తమరి యెదుట తప్పక సాష్టాంగం చేయవచ్చు. అప్పుడు ప్రవక్తగారిలా ప్రశ్నించారు. ఇదిగో చూడు! నేను చనిపోయిన తర్వాత సమాధి వద్ద నుండి నీవు పోతూ నాసమాధి యెదుట సాష్టాంగం చేస్తావా? నేను కాదనన్నాను అప్పుడు ప్రవక్తగారిలా అన్నారు; కావున నా యెదుట కూడా సాష్టాంగం చేయవద్దు. (దీన్ని అబూదావూద్ 1783/2140 పేర్కొన్నారు.)

**206వ అంశం :** ప్రవక్తలు వలీలు అవులియాలు, లేదా సజ్జనుల సమాధుల మరియు మజార్లవద్ద ఉరుసులు ఉత్సవాలు, జాతరలు, తీర్ధాలు, తిరునాళ్ళు, చేయటం నిషేదం మరియు, పాపకార్యాలు.

**207వ అంశం :** మస్జిదే నబవీలో ప్రతి నమాజ్ తర్వాత ప్రవక్తగారికై దరూద్

https://teluguislam.net



పఠించటానికై ఆయన సమాధి వద్దకు తప్పక వెళ్ళటం లేదా తప్పక వెళ్ళాలనే సంకల్పంనిరాధారం.

హజరత్ అబూహురైరా ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా బోధించారు. నా సమాధిని ఉత్సవ ప్రాంతంగా చేయకండి మీ గృహాలను స్మశానాలుగచేసుకోకండి, మీరెక్కడున్నా సరే నా కొరకు దరూద్ ద్వారా ప్రార్థించండి. మీ దరూద్ నావద్దకు చేర్చబడుతుంది.(దీన్ని అహ్మద్ అబూదావూద్ 3042 సహీహ్ పేర్కొన్నారు.)

**208వ అంశం :** సమాధుల వద్ద ముజావిర్ల పేర్లు పెట్టుకొని మకాం చేయటం, లేదా శుభం కలుగుతుందని వాటి వద్ద కూర్చోవటం ఇవన్ని నిషేదితాలు మరియు అత్యంతపాపకార్యాలు.

హజరత్ అబుహురైరా ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా హెచ్చరించారు: మీరొక పెద్ద నిప్పు కణికపై కూర్చున్నపుడు అది దుస్తులను కాల్చివేసి శరీరం వరకు చేరుకుని దాన్ని కూడా కాల్చి వేయటం ఎంతభయంకరం మరియు బాధకరమో సమాధిపై కూర్చొవటం అంత కంటే ఎక్కువ భయంకరం మరియు బాధకరం. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

**209వ అంశం :** సమాధి లేదా మజారు వైపు తిరిగి నమాజ్ ఆచరించటం స్మశానంలో నమాజు ఆచరించటం ఇవన్ని నిషేధం.

హజరత్ జాబిర్ (రఅ) ఇలా తెలిపారు: సమాధులపై శాస్విత కట్టడాలు, నిర్మించరాదని వాటిపై కూర్చున రాదని ప్రవక్తగారు బోధించారు. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

**210వ అంశం :** సమాధులు మరియు మజార్ల వద్ద జంతువులు బలివ్వటం వాటిమాంసం తినటం, మరియు మిఠాయి, పాలు, ధాన్యం మొదలగునవి పంచి పెట్టటం ఇవన్ని నిషేధితాలు మరియు పాప కార్యాలు.

హజరత్ అనస్ ఇలా తెలిపారు. అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్ (ﷺ) ఇలా ఉపదేశించారు: సమాధులవద్ద జంతువులు బలివ్వటం ఇస్లాంలో నిషేధం. అనగా అత్యంత పెద్ద పాపకార్యం. దీన్ని అహ్మద్ మరియు అబూదావూద్ 3222, 2759పేర్కొన్నారు. అబ్దుర్రజాఖ్ ఇలా వివరించారు అజ్ఞానకాలంలో ముష్రికులు బహుదైవారాధికులు సమాధుల వద్ద ఆవులను మేకలను బలిఇచ్చే వారు.

**211వ అంశం :** బర్కత్ పేరుతో అనగా శుభం జరగటానికై లేదా సంతానం కలగటానికై, లేదా ఆరోగ్యం పొందటానికై సమాధులు, మరియు మజార్లపై వెంట్రుకలు దారాలు కట్టటం నిషేధం.

హజరత్ అబ్దుల్లాహ్ బిన్ ఉకైం (రజియల్లహు అన్హు) ప్రవక్తగారి హితువునిలా పేర్కొన్నారు. ఎవరైనా సరే ఏదైనా వస్తువును ఎక్కడైనా వ్రేలాడదీస్తే అతని బాధ్యత దానికే అప్పగించబడుతుంది. (దీన్ని అహ్మద్ తిర్మిజీ 2072హసన్ పేర్కొన్నారు.)

https://teluguislam.net



**212వ అంశం :** ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగువారి సమాధులను మజార్లకు (జియారత్) సందర్శించటానికై ప్రయాణంచేయటం నిషేధం అనగా పాపకార్యం.

**213వ అంశం :** మస్జిదెహరాం, మస్జిదె నబవీ మరియు మస్జిదె అఖ్సా, ఈ మూడు మస్జిద్‌లను సందర్శించటానికై, వాటిలో నమాజ్ ఆచరించి ఎక్కువ పుణ్యం సంపాదించే సంకల్పంతో ప్రయాణం చేయవచ్చు.

హజరత్ అబూ సఈద్ ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా బోధించారు. మూడు మస్జిద్‌లకు తప్ప వేరే ఏ ప్రాంతానికి కూడ పుణ్య సంకల్పంతో ప్రయాణం చేయరాదు. ఆ మూడు మస్జిద్‌లు మస్జిదెహరాం (మక్కాలో గల కాబామస్జిద్), మస్జిద్ నబవీ, (మదీనాలోని ప్రవక్త గారి మస్జిద్), మస్జిదె అఖ్సా (బైతుల్ ముఖద్దస్) (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ అబుహురైరా ఇలా తెలిపారు: సత్య ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా బోధించారు: నా మస్జిద్‌లో ఒకసారి నమాజ్ ఆచరిస్తే వేరే మస్జిద్‌లలో వేయి సార్లు నమాజ్ ఆచరించేకంటే ఎక్కువ పుణ్యం లభిస్తుంది. కానీ మస్జిదె హరాం తప్ప (అనగా మస్జిదే హరాంలో ఒకసారి నమాజ్ ఆచరిస్తే వేరే మస్జిద్‌లలో లక్షసార్లు నమాజ్ ఆచరించె కంటే ఎక్కువ పుణ్యం లభిస్తుంది.) (బుఖారీ ముస్లిం.)

హజరత్ ఖుజ్అ (రఅ) ఇలా తెలిపారు: నేను తూర్ అను పర్వతాన్ని సందర్శించటానికై వెళ్ళి సంకల్పించి దాని గురించి అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ గారిని ప్రశ్నించాను, అప్పుడు ఆయనిలా బోధించారు. ప్రవక్తగారు బోధించిన ఈ విషయం నీకు తెలియదా? అదేమిటంటే మస్జిదే హరాం మస్జిదే నబవీ మరియు మస్జిదే అఖ్సా ఈ మూడు మస్జిద్‌లు తప్ప వేరే ఏప్రాంతానికైనా కూడా పుణ్యసంకల్పంతో ప్రయాణం చేయకూడదు. కాబట్టి తూర్‌పర్వతాన్ని సందర్శించే సంకల్పం విడనాడు. అక్కడికి పోనవసరం లేదు. (దీన్ని తబ్రానీ అహకాముల్ జనాయిజ్ 226, పేర్కొన్నారు.)

గమనిక: మదీనా నగరానికి వెళ్ళె సమయానా మస్జిదే నబవీని సందర్శించె సంకల్పంతో వెళ్ళాలి. మదీనాలో ప్రవేశించినతర్వాత ప్రవక్తగారి సమాధిని సందర్శించే సంకల్పం చేసుకోవచ్చు.

**214వ అంశం :** ప్రవక్తగారి సమాధి వద్దకు వెళ్ళి ఈ క్రింది విధంగా సలాము చేయాలి, అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వరహ్మతుల్లాహివబర్కాతుహు.

హజరత్ ఇబ్నె అబ్బాస్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు 'తషహ్హుద్'లో ఈవిధంగా పఠించాలని బోధించారు: సర్వ స్తోత్రాలు ఆరాధనలు, సత్కార్యాలు అల్లాహ్‌కే అంకితం. ఓ ప్రవక్త! (ﷺ) అల్లాహ్ తమరికి శాంతి ప్రసాదించుగాక! మిమ్ము కరుణించుగాక! తమరిని అనుగ్రహించుగాక! అల్లాహ్ మాకు అతని సజ్జన భక్తులందరికి శాంతి ప్రసాదించుగాక! అల్లహ్ తప్ప వేరే ఆరాధ్యులెవరూ లేరని ముహమ్మద్‌గారు అల్లాహ్ యొక్క ప్రవక్తయని విశ్వసించి సాక్ష్యమిచ్చుచున్నాను. (దీన్ని ముస్లిం పేర్కొన్నారు.)

హజరత్ నాఫే (రఅ) ఇలా తెలిపారు. ఉమర్(ర.అ) గారి కుమారుడైనా అబ్దుల్లాహ్‌గారు

https://teluguislam.net



ప్రయాణంనుండి తిరిగి వచ్చినప్పుడు మస్జిద్‌లో ప్రవేశించేవారు. తర్వాత ప్రవక్తగారి సమాధి వద్దకు వెళ్ళి ఇలా పలికే వారు. ఓ దైవ ప్రవక్తగారూ! అస్సలాము అలైకుం! ఓ అబు బకర్ గారూ! అస్సలాం అలైకు, ఓ నాన్నగారూ (ఓ ఉమర్ గారూ!) అస్సలాము అలైకుం! (దీన్ని బైహఖీ సత్య ఆధారాలతో ఫజులుస్‌సలాతిఅలన్‌నబీ100 పేర్కొన్నారు.)

**215వ అంశం :** ప్రవక్తగారికై ఈ క్రింద పేర్కొన్న విధంగా దరూద్ పఠించాలి.

హజరత్ అబ్దుర్రహ్మాన్ ఇలా తెలిపారు. కఅబ్(ర.అ)గారు నన్ను కలిసి ఇలాపలికారు. ప్రవక్తగారు మాకు తెలిపిన ఒక అత్యంత గొప్పకానుక నీకు కావాలా? నేనిలా అన్నాను. తప్పకుండా! ఆ కానుక నా కివ్వండి ఆయనిలా తెలిపారు ఒకసారి మేము ప్రవక్తగారి వద్ద ఇలా విన్నవించుకున్నాము. ఓ! ప్రవక్తగారూ! మీకు మరియు మీ కుటుంబీకులకు సలాం ఎలా చేయాలో అల్లాహ్ మాకు నేర్పినాడు; కానీ మీ కొరకు దరూద్ ఎలా పఠించాలో మాకు తెలీదు, కాస్తదయచేసి నేర్పండి; అప్పుడు ప్రవక్తగారిలా 'పలకమని తెలిపినారు ఓ అల్లాహ్! ప్రవక్త ఇబ్రాహీం ఆయన కుటుంబీకులు మరియు ఆయన సంతతివారిపై నీ కరుణా కృపలు కురిపించుము. నీవు సర్వస్తోత్రాలకర్హుడవు అతి పవిత్రుడవు ఓ అల్లాహ్ ప్రవక్తఇబ్రాహీం ఆయన కుటుంబీకులు మరియు ఆయన సంతతివారిపై నీ శుభాలు కురిపించుము. నీవు సర్వస్తోత్రాలకర్హుడవు. అతి పవిత్రుడవు. (బుఖారీ ముస్లిం)

https://teluguislam.net



# ప్రవక్తగారి సమాధిని సందర్శించటం గురించి పేర్కొనబడె కొన్ని బలహీన అసత్య కల్పిత వచనాలు

1. హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమర్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా పలికారు. ఎవరైతే నా మరణం హజ్ ఆచరించి నా సమాధిని సందర్శిస్తారో వారికి నా జీవితంలో నన్ను సందర్శించిన పుణ్యం లభిస్తుంది. (దీన్ని తబ్రానీ, దార్ని బైహఖీ పేర్కొన్నారు.)

గమనిక: ఈ హదీస్ యొక్క ఉల్లేఖన పరంపరలో పేర్కొన్నబడే ఇద్దరు వ్యక్తులు కాఫ్‌బిన్ సులైమాన్ మరియు లైస్‌బిన్ అబీసలీం; ఇద్దరూ బలహీనులే. హఫ్స్ అబద్ధీకుడని, అతని పలుకులు స్వీకరింపలేనివని, అతను హదీసులు కల్పించి పేర్కొనెవాడని ఇబ్నె మొఈన్ ఇబ్నెహజర్, ఇబ్నెఖరాష్ మొదలగువారు తెలిపారు. పై పేర్కొన్నది వట్టి కల్పిత పలుకని మొహ్మద్‌నాసీరుద్దీన్ అల్బాని తెలిపారు.

2. హజరత్ఇబ్నె ఉమర్ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా పలికారు. ఎవరైతే హజ్ కొరకు వెళ్ళి నన్ను ( నా సమాధిని సందర్శించారోవారు నా పై దౌర్జన్యం చేసిన వారవుతారు. ఇది ముస్నదె ఫిర్దౌ స్‌లో ఉంది. అల్బానీ మొదలగువారు పై హదీసు వట్టి కల్పితమని పేర్కొన్నారు. (సిల్సిలతుల్ అహాదీస్ జఈఫతి వల్ మౌజూఅతి లిల్ అల్బానీ, హదీస్ నంబర్45, మొదటి సంపుటి)

గమనిక: ఇమంజర్కషీ, ఇబ్నెజౌజి, షేఖ్ నాసిరుద్దీన్ అల్బానీ మొదలగు వారు పై హదీస వట్టి కల్పితమని పేర్కొన్నారు. అజజ్ఇఫ47

3. హజరత్ అనస్ ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా పలికారు. ఎవరైతే పుణ్యం సంకల్పంతో మదీనా వచ్చినన్ను (నా సమాధిని) సందర్శిస్తారో వారికై నేను ప్రళయదినాన సాక్ష్యమిచ్చి వారికై సిఫారసు చేస్తాను (బైహఖీ)

గమనిక: నాసిరుద్దీన్ అల్బానీగారు హదీస్ నిరాధారమని తెలిపారు.) జఈపుల్ జామిఇస్సగీర్) లిల్ అల్బానీ-హదీస్ నెంబరు 5619 సంపుటి).

4. హజరత్ ఇబ్నెఉమర్ ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా పలికారు. ఎవరైతే నా సమాధిని సందర్శిస్తారో వారికి నా సిఫారసు తప్పక లభిస్తుంది. (దీన్ని బైహఖీ పేర్కొన్నారు.)

గమనిక: ముహమ్మద్ నాసిరుద్దీన్ అల్బానీగారుఈ హదీస్ వట్టి కల్పితమని తెలిపారు. (జఈపుల్ జామిఇస్సగీర్ లిల్ అల్బానీ), హదీస్ నెంబరు 5618 ఐదవ సంపుటి.

5. హజరత్ ఖతాబ్ వంశానికి చెందిన ఒక వ్యక్తి ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (ﷺ)ఇలా పలికారు: ఎవరైతే ప్రత్యేకంగా నన్ను ( నా సమాధిని) సందర్శిస్తారో ప్రళయ దినాన నారక్షణలో ఉంటారు. ఎవరైతే మదీనాలో నివసిస్తూ అందు వచ్చె కష్టాల పై ఓర్పు వహిస్తారో వారికై నేను ప్రళయదినాన సాక్ష్యమిచ్చి సిఫారసు చేస్తాను. ఎవరైతే ప్రత్యేకంగా పవిత్ర మక్కా లేదాపవిత్ర మదీనాలో మరణిస్తారో వారిని అల్లాహ్ ప్రళయ దినాన నిర్భయంగా ఉండే వారితోపాటు తిరిగి బ్రతికిస్తాడు (బైహఖీ)

https://teluguislam.net



గమనిక: ముహ్మద్ అల్బానీ ఈహదీస్ బలహీనమనీ తెలిపారు (మిష్కాతుల్ ముసాబీహి లిల్ అల్బానీ-బాబుల్ హరమిల్‌మదీనతీ హరస హల్లాహుతాఆల అల్ఫస్లుస్సాలిస్.

6. హజరత్ ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా పలికారు ఎవరైతే ఒకే సంవత్సరంలో నన్ను మరియు నా తండ్రి ఇబ్రాహీం గారి సమాధి సందర్శిస్తారో వారు తప్పక స్వర్గంలో ప్రవేశిస్తారు.

గమనిక : ఇమాంనవవీ, ఇమాంసుయూతీ, ఇమాంజర్కషీ ఇమాం ఇబ్నెతైమియా, షేఖ్ ముహమ్మద్ నాసిరుద్దీన్ అల్బానీ మొదలగువారు ఈ హదీస్ వట్టి కల్పితమని పేర్కొన్నారు. (సిల్సలతుల్ అహాదీస్జిఈఫ్‌తివల్ మౌజూఅతిల్ అల్బాని హదీస్‌నం 46- మొదటి సంపుట)

7. హజరత్ ఇబ్నెమస్ఊద్ (رضي الله عنه) ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్(ﷺ)ఇలా పలికారు ఎవరైతే ఇస్లాంలో విధియైన హజ్ ఆచరించి నాసమాధిని సందర్శించి అల్లాహ్ మార్గంలో ధర్మ యుద్ధము చేసి బైతుల్ మఖ్దిస్‌లో నా కొరకు దరూద్ ద్వారా ప్రార్థిస్తారో వారిని అల్లహ్ ప్రళయ దినాన తాను విధించిన విధుల గురించి ప్రశ్నించడు. (దీన్ని సఖావీ పేర్కొన్నారు.)

గమనిక: ఇబ్నె అబ్దుల్‌హాదీ, ఇమాం సుయూతీ మరియు ముహమ్మద్ నాసిరుద్దీన్ అల్బానీగారు ఈ హదీసు వట్టి కల్పితమని తెలిపారు.-సిల్సిలతుల్ అహాదీసిజ్జఈఫవల్ మౌ జూఅతిలిల్ అల్బానీ-హదీసు నం. 4, మొదటి సంపుటి.

"సమాధులను సందర్శించుట: ఈ విభాగంలో ప్రవక్తగారి సదాచారాలతో మరియు ఆయన అనుచరుల సదాచారాలతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు.

1. సమాధులను సందర్శించటానికై సోమవారాన్ని మరియు గురువారాన్ని ప్రత్యేకించటం.
2. తల్లి తండ్రుల సమాధులను సందర్శించటానికై శుక్రవారాన్ని ప్రత్యేకించటం.
3. ఆషూరా రోజున (ముహర్రం పదవ తేదిన) ప్రత్యేకంగా సమాధులను సందర్శించటం.
4. షాబాన్ పదిహేనవ తేది రాత్రి (షబెబరాత్) నాడు సమాధులపై దీపాలు వెలిగించటం.
5. సమాధులు మజార్లపై కవితలు కావ్యాలు పాఠలు ఖవాలీలు మొదలగు సమావేశాలు ఏర్పాటు చేయటం.
6. సమాధులు మజార్లపై దీపాలు వెలిగించటం కాంతివంతం చేయటం- అగర్‌వత్తులు కాల్చటం.
7. రజబ్, షాబాన్ రంజాన్ పండుగల, బక్రీద్‌పండుగలలో ప్రత్యేకంగ సమాధులను సందర్శించటం.
8. సమాధులను సందర్శించటానికై ప్రత్యేకించి వజూ, తయమ్మం, స్నానం మొదలగునవి చేయటం.
9. సమాధుల సందర్శన సమయాన పదకొండు సార్లు ఖుల్‌హుఅల్లాహు అహద్ పఠించటం.
10. సమాధుల సందర్శన సమయాన రెండు రకాతులు నఫిల్ ఆచరించటం.
11. సమాధుల సందర్శన సమయాన సూరయేయాసీన్ పఠించటం ఫాతిహఖానీ.
12. సమాధుల సందర్శన సమయాన సూరయే ఫాతిహా పఠించటం పాతిహఖానీ చేయటం.

https://teluguislam.net



13. సమాధుల సందర్శన తర్వాత వీపు చూపకూడదని భావించివెనుకడుగులు వేస్తూ తిరిగి పోవటం.

14. స్మశానంలో లేదా మజార్లపై పవిత్ర ఖుర్ఆన్ గ్రంథం ఉంచటం.

15. ప్రవక్తలు, వలీలు, ఔలియాలు, సజ్జనులు, మొదలగు వారి సమాధులపై తమ కష్టాలు బాధలు వ్రాసి ఉంచటం- ఆ సమాధుల వద్ద తమ వెంట్రుకలు కోసి ఉంచటం.

16. మరణించిన ప్రవక్తలు వలీలు, సజ్జనులు మొదలగు వారిని వసీలాగ (మధ్యవర్తులుగా) నియమించుకొని ఇలా పలకటం, ఓ అల్లాహ్‌ఫలానగారి శవం మూలంగ నా ప్రార్థనలు నాలకించుము.

17. తమ శరీరాన్ని సమాధులపై మజార్లకు తాకించటం- చెంపలను సమాధులపై, మజార్లపై రాయటం.

18. స్త్రీలు గర్భవతులు కావటానికై తమ శరీరాలను సమాధులను తాకించటం.

19. ప్రవక్తలు, వలీలు, ఔలియాలు, సజ్జనులు మొదలగువారి సమాధుల వద్ద వెళ్ళి ఇలా పలకటం. ఓ వలీగారూ! నా కొరకు అల్లాహ్‌ను ప్రార్థించండి.

20. సమాధి వాసీల కొరకు దుఆ చేయునప్పుడు తమ ముఖములను సమాధులపై చేయటం.

21. ఎవరైనా సమాధుల సందర్శనకై వెళ్ళుతుంటే వారికి మరణించిన ప్రవక్త వలీలు, సజ్జనులు మొదలగు వారికి తన సలాములు చెప్పమని తెలిపి పంపటం.

22. ప్రవక్త వలీలు, సజ్జనులు మొదలగు వారి సమాధులపై ఇతరుల తరుపునుండి ఫాతిహా చదవటం.

23. ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగు వారి సమాధులను పట్టి ఆరోగ్యం ప్రసాదిస్తుందని భావించటం.

24. ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగు వారి సమాధులపై దుప్పట్లు పర్చటం, పూలు వేయటం, సువాసన పూయటం.

25. ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగు వారి మజార్ల వద్ద ప్రార్థనలు తప్పక స్వీకరింపబడతాయని విశ్వసించటం.

26. ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగు వారి సమాధులు, మజార్లవద్ద హాజరు కావటం వల్ల ఆరోగ్యం లభిస్తుందని గౌరవం పెరుగుతుందని తన స్థానం, మంత్రిత్వం, అధ్యక్షత భద్రంగా ఉంటాయని విశ్వసించటం.

27. ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగు వారి సమాధులు, మజార్ల చుట్టు ప్రక్కలగల చెట్లను, గోడలను రాళ్ళను ముట్టుకుంటే నష్టం కలుగుతుందని భావించి వాటిని ముట్టుకోకుండా ఉండటం.

28. మరణించిన ప్రవక్తలు, వలీలు, సజ్జనులు మొదలగు వారి సమాధుల వద్ద ప్రార్థిస్తూ వారు తమ మరణం తర్వాత కూడా నిజజీవితంలో వలెనే సజీవంగా ఉన్నారని తన విన్నపాలు వింటూన్నారని తన పరిస్థితులు, కార్యాలు, సంకల్పాలు, కోరికలు అన్నీవారికి తెలుసని విశ్వసించటం.

https://teluguislam.net



29. సమాధులను మజార్లను వసీలాగ చేసి ప్రార్ధించటం.

30. ప్రతి శుక్రవారం మదీనా లోని స్మశానమైన బఖీలోని సమాధులను సందర్శించటానికై వెళ్ళటం.

31. ప్రవక్తగారి సమాధిని సందర్శించిన తర్వాత బఖీను కూడా తప్పకసందర్శించటం.

32. శుభం కలగాలనే సంకల్పంతో ప్రవక్తగారి సమాధి చుట్టూ రక్షణకై నిర్మించిన కటకటాలను ముద్దుపెట్టుకోవటం చేతులతోతాకటం, తన శరీరాన్ని తాకించుకోవటం.

33. ప్రవక్తగారి సమాధివద్ద ప్రవక్తగారికై దరూద్ సలాం ద్వారా ప్రార్ధించి, ఖుర్ఆన్‌లోని వాక్యం: "వలౌ అన్నహుం ఇజ్‌జలమూఅన్‌ఫుసహుం" పఠించి తన కొరకు క్షమాపణ వేడుకోమని ప్రవక్తగారిని ప్రార్ధించటం.

34. ప్రవక్తగారి సమాధిని సందర్శించె సమయాన ఈ విధంగా పలకటం. ఓ అల్లాహ్! ప్రవక్తగారి వసీలాతో నాకారోగ్యం ప్రసాదించుము. ఓ అల్లాహ్! ప్రవక్తగారి దర్మంతో ప్రవక్తగారి దయతో, ప్రవక్తగారి వసీలాతో, ప్రవక్తగారి ద్వారా నా ప్రార్ధనలు ఆలకించుము స్వీకరించుమని పలకటం.

35. ప్రవక్తగారి సమాధివద్ద ప్రార్ధిస్తూ " అష్షఫాఅత్ యారసూలల్లాహ్" (ఓ దైవ ప్రవక్తగారూ మాకై సిఫారసు చేయండి) అల్ అమానుయారసూలల్లహ్ ( ఓ దైవ ప్రవక్తగారు రక్షించండి. శరణు నివ్వండి. అభయమివ్వండి) అత్తవస్సులుకయా రసూలుల్లాహ్ (ఓ దైవ ప్రవక్త గారూ! మధ్యవర్తిత్వం నెరవేర్చండి)

36. ప్రవక్తగారి సమాధి వద్ద ఖుర్అన్ ఖఅనీ చేయాలని కవితలు, ఖవ్వాలు, ఖావ్వాలీలు, పాడాలని సంకల్పించి వెళ్ళటం.

37. ప్రవక్తగారి సమాధిని సందర్శించే సమయాన ప్రవక్తగారు తన జీవితంలో తమ యెదుట విన్నవించుకునేవారి విన్నపాలు విన్నట్టే ఇప్పుడు కూడా తమ విన్నపాలు వింటూన్నారని విశ్వసించటం.

38. దైవ ప్రవక్తగారి సమాధిని సందర్శిస్తూ ఆయనకు తనను సందర్శించేవారి పరిస్థితులు, కార్యాలు, సంకల్పాలు కోరికలు అన్ని తెలుసని విశ్వసించటం.

39. మదీనాకు వెళ్ళేవారికి ప్రవక్తగారికి తన సలాము చేర్చమనిచెప్పిపంపటం.

40. ప్రార్ధించే సమయాన కాబాదిక్కైన ఖిబ్లాను విడిచి ప్రవక్తగారి సమాధివైపు తిరిగి ప్రార్ధించటం.

https://teluguislam.net



## మృతులకు పుణ్యం కలగటానికై సత్కార్యాలు చేయుట.

**216వ అంశం :** ఎవరైనా మృతుడు కాఫిర్ లేదా ముష్రిక్ఐతే అతనికి ఏ సత్కార్యం వల్ల కూడా పుణ్యం లభింపజాలదు.

హజరత్ అబ్దుల్లాహ్‌బిన్ ఉమ్ర్ ﷺ ఇలా తెలిపారు: ఆస్ అను వ్యక్తి అజ్ఞాన కాలంలో వంద ఒంటేలు బలి ఇస్తానని మొక్కుకుని ఆ మొక్కును పూర్తి చేయకుండానే చనిపోయాడు. అతనికిద్దరు కుమారులు. ఒక కుమారుడు హిషాం తనవంతుగా తమ తండ్రి తరపు నుండి ఏభై ఒంటేలు బలిచ్చాడు. మరొక కుమారుడు అమ్ర్ దాని గురించి ప్రవక్తగారిని ప్రశ్నించగా ఆయనిలా జవాబిచ్చారు. నీ తండ్రి ఏకదైవారాధకుడై మరణించి ఉంటే ఆ తర్వాత నీవు అతనితరపునుండి ఉపవాసముంచిన దానధర్మాలు చేసినా అతనికివాటి పుణ్యం లభించి ఉండేది. (అహ్మద్484 సహిహ)

**217వ అంశం :** మంచి సంతానం యొక్క ప్రార్థనలు, శాశ్వత ధర్మదానం, ఇస్లాం మత ప్రచార కార్యాలు, మస్జిద్‌లు, ధర్మశాలల నిర్మాణం మొదలగు వాటి పుణ్యం మరణం తర్వాత కూడా లభిస్తూనే ఉంటుంది.

హజరత్ అబూ ఖతాదా ﷺ ఇలా తెలిపారు: దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైవసల్లం) ఇలా బోధించారు. మానవుడు మరణించిన తర్వాత అతని వారసులుగా మూడు వస్తువులు అత్యంతపుణ్యకార్యాలుగా పనికి వస్తాయి. ఆ మూడు అతనికై ప్రార్థించే అతని సజ్జన సంతానం, అతనికి పుణ్యం చేకూర్చిపెట్టే అతని శాశ్వత ధర్మదానం, ఏ విద్యనైతె అతను ప్రజలకు నేర్పిమరణించాడు. ఆ విద్య ప్రకారం ఆచరించటం వల్ల లభిస్తూ ఉండే శాశ్వత పుణ్యం. (దీన్ని ఇబ్నె మాజా, 198సహిహ ఇబ్నెహిబ్బాన్, తబ్రానీ పేర్కొన్నారు.)

హజరత్ అబూహురైరా ﷺ ఇలా తెలిపారు. దైవప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు ఇలా బోధించారు. మానవుడు మరణించిన తర్వాత అతని కార్యాలతో పాటు పుణ్యం కూడా ఆగిపోతుంది. కాని మూడు వస్తువుల పుణ్యం మాత్రం అతనికి చేరుతూనే ఉంటుంది. ఆ మూడు శాశ్వత ధర్మదానం అందరికి ఉపయోగపడునట్లు అతను నేర్పిన విద్య, అతనికై ప్రార్థించే అతని సజ్జన సంతానం. (ముస్లిం)

హజరత్ అబూహురైరా(ర.అ) ﷺ ఇలా తెలిపారు. దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా బోధించారు. ముస్లిం చనిపోయిన తర్వాత కూడా అతని కొన్ని సత్కార్యాల పుణ్యం అతనికి లభిస్తూనే ఉంటుంది. ఆ సత్కార్యాలు, అతను ప్రజలకు నేర్పి ప్రచారం చేసిన మతవిద్య, అతని తర్వాత అతని సజ్జన సంతానం, ఇతరులకు నేర్పిన ఖుర్ఆన్ విద్యా, అతను నిర్మించిన మస్జిద్, అతను నిర్మించిన ధర్మశాల, అతను తన జీవితంలో ఆరోగ్య స్థితిలో తన సొమ్మునుండి చేసిన దానం, వీటన్నిటి పుణ్యం అతను మరణించిన తర్వాత కూడా అతనికి లభిస్తూనే ఉంటుంది. (దీన్ని ఇబ్నెమాజా, 198హసన్ ఇబ్నెఖుజైమా బైహఖీ పేర్కొన్నారు.)

హజరత్ అబుహురైరా ﷺ ఇలా తెలిపారు. ఒక వ్యక్తి దైవప్రవక్త గారినిలా ప్రశ్నించాడు. మా నాన్నగారు మరణించారు కాని మరణం సమయాన ఏ సత్కార్యం గురించి కూడా ఆదేశించలేదు.

https://teluguislam.net



నేనిప్పుడు అతని తరపు నుండి దానం చేస్తే దాని పుణ్యం అతనికి లభించి దానికి జవాబుగా దాని పుణ్యం ఆ మృతునికి లభిస్తుందని దైవప్రవక్తగారు తెలిపారు. (దీన్ని ముస్లిం అహ్మద్, నసాయి3413సహిహ్ ఇబ్నెమాజా పేర్కొన్నారు.)

హజరత్ సఅద్ ఇలా తెలిపారు: ఆయన తల్లి మరణించినప్పుడు ఆయన దైవప్రవక్తగారి వద్దకు వెళ్ళి ఇలా పలికారు: ఓ దైవప్రవక్తగారూ! మా అమ్మగారు మరణించారు. ఆమె పుణ్యానికై నేను దానం చేయవచ్చా? చేయవచ్చని ప్రవక్తగారు జవాబిచ్చారు. ఆయన మరలా ఇలా ప్రశ్నించారు. ఏదానం అన్నిటికంటే గొప్పది? అప్పుడు ప్రవక్తగారు అవసరానుసారం ఇలా జవాబిచ్చారు: నీరు త్రాగించటం అనగా మంచినీటి సౌకర్యం కలిగించటం, మంచినీటి ఏర్పాటు చేయటం. (అహ్మద్, నసాయి హసన్ 3425).

**218వ అంశం :** సంతానం పుణ్యకార్యాలు చేస్తే – వారు ఆ కార్యాల పుణ్యం తల్లిదండ్రులకు చేరాలని సంకల్పించినా సంకల్పించకపోయినా వాటి పుణ్యం పిల్లలతో తల్లిదండ్రులకు కూడా చేరుతూనే ఉంటుంది.

హజరత్ (ఆయిషా రజియల్లహు అన్హా) ఇలా తెలిపారు. దైవ ప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు ఇలా పలికారు: మీరు స్వయంగా కృషి చేసి భుజించే ఆహారమే అత్యంత పరిశుద్ధమైంది. మీ సంతానం కూడా మీ సంపాదనలోని ఒక భాగమే. (దీన్ని అహ్మద్ అబూదావూద్ నసాయి, తిర్మిజీ, ఇబ్నెమాజా1738సహిహ్, హాకిం, తయాలిసీ పేర్కొన్నారు.)

**219వ అంశం :** మృతులకై ప్రార్థించడం వల్ల ఆ మృతులకు పుణ్యం లభిస్తుంది.

**220వ అంశం :** సజీవులు నిర్జీవులకై బహూకరించే అత్యంత గొప్ప కానుక ఏమిటంటే వారికొరకు అల్లాహ్ సమక్షాన క్షమాపణ వేడుకోవటం.

హజరత్ ఆయిషా ఇలా తెలిపారు. దైవప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు మదీనాలోని స్మశానమైన బఖీ వద్దకు వెళ్ళి అచ్చటి మృతులకై ప్రార్థించేవారు. ఆయన భార్య ఆయిషా దాని గురించి ప్రశ్నించగా ఆయనిలా తెలిపారు. ఆ మృతులకై ప్రార్థించమని అల్లాహ్ తరపు నుండి నాకు ఆదేశమివ్వబడింది. (అహ్మద్,అహకాముల్ జానాయిజ్189)

హజరత్ ఇబ్నె అబ్బాస్ ఇలా తెలిపారు. దైవప్రవక్త ముహమ్మద్ (ﷺ) గారు ఇలా బోధించారు. మానవుడు మరణించిన తర్వాత తన సమాధిలో నీటిలో మునుగుతూ రక్షణకై అరిచినవానివలె నుంటాడు. అతని తల్లి తండ్రి సోదరుడు స్నేహితుడు మొదలగు వారు తమకై ప్రార్థిస్తే ఆ ప్రార్థనా ఫలిత పుణ్యం తనకు లభిస్తుందని చూస్తూ ఉంటాడు. ఆ పుణ్యం లభించగానే సర్వలోకాల భోగభాగ్యాలు లభించే కంటే ఎక్కువగా అతను సంతోషపడతాడు. సజీవులు మృతులకై ప్రార్థిస్తే ఆ ప్రార్థన ఫలిత పుణ్యాన్ని పెద్ద పెద్ద పర్వతాల కంటే ఎక్కువగా అల్లాహ్ ఆ మృతులకు ప్రసాదిస్తాడు. సజీవులు నిర్జీవులకై బహుకరించగల అతిగొప్ప కానుక ఏమిటంటే అల్లాహ్ సమక్షాన వారికై క్షమాపణ వేడుకోవటమే. (దీన్ని బైహఖి అల్బానిగారి మిష్కాత్ 2355, పేర్కొన్నారు.)

https://teluguislam.net



హజరత్ అబూహురైరా ﷺ ఇలా తెలిపారు.దైవప్రవక్త ముహమ్మద్(ﷺ)గారు ఇలా పలికారు. ప్రభువైన అల్లాహ్ స్వర్గంలోతన సజ్జన దాసుల స్థానాలను ఉన్నతపరుస్తాడు. ఆ దాసులిలా ప్రశ్నిస్తారు.ఓ మా ప్రభువైన అల్లహ్ నాకీ ఉన్నత స్థానాలు ఎలా లభించాయి?ప్రభువైన అల్లాహ్ ఇలా తెలుపుతాడు: నీ పుత్రులు నీ కొరకు క్షమాపణ వేడుకోవటం వల్ల నీకీ ఉన్నతస్థానాలు ప్రసాదింపబడినవి. (దీన్ని అహ్మద్,అల్బానిగారి మిష్కాత్2354, పేర్కొన్నారు.)

**221వ అంశం :** ఎవరైనా వ్యక్తి తనపై విధియైనా ఉపవాసాలు ఉండకుండానే చనిపోతే, అతని తరపు నుండి అతని వారసులు ఉపవాసులుంటే అతని విధి నెరవేరిపోతుంది.

హజరత్ ఆయిషా (ర.అ)ఇలా తెలిపారు. దైవప్రవక్త ముహమ్మద్(ﷺ) గారు ఇలా బోధించారు. ఎవరైనా వ్యక్తి తనపై విధియైన ఉపవాసాలుండకుండానే మరణిస్తే అతని తరపు నుండి అతని వారసులు ఉపవాసముండాలి. (దీన్ని బుఖారి949, ముస్లిం, అబూదావూద్ పేర్కొన్నారు.)

**222వ అంశం :** ఎవరైనా వ్యక్తి ఇస్లాం ఆచారాల కనుగుణంగా ఉపవాసములుంటానని ముక్కుకుని ఆ మొక్కుబడి పూర్తి చేయకుండానే చనిపోతే అతని వారసులు ఆ మొక్కుబడిని పూర్తిచేస్తే ఆ మృతునికి దాని పుణ్యం తప్పక లభిస్తుంది.

హజరత్ ఇబ్నె అబ్బాస్ ﷺ ఇలా తెలిపారు. సఅద్ ﷺ గారు దైవప్రవక్త గారినిలా ప్రశ్నించారు. మా అమ్మగారు అల్లాహ్‌పేర మొక్కుకుని దాన్ని పూర్తిచేయకుండానే చనిపోయారు........? ప్రవక్తగారిలా జవాబిచ్చారు: ఆమె తరపునుండి నీవా మొక్కుబడిని పూర్తిచేయుము. (దీన్ని బుఖారి2761, ముస్లిం1638, అబూదావూద్1546, నసాయి, తిర్మిజీ పేర్కొన్నారు.)

గమనిక : షరిఅత్‌కు విరుద్ధంగయిన మొక్కుబడి పూర్తి చేయరాదు.

**223వ అంశం :** ఏదైనా వ్యక్తి అప్పుచేసి ఆ అప్పు తీర్చకుండానే మరణిస్తే అతని తరపునుండి అతని వారసులు లేదా వేరే ఎవరైనా సరే అప్పు తీర్చితే ఆ మృతుని బాధ్యత తీరిపోతుంది.

హజ్రత్ అబూఖతాద (రఅ) గారి ఉల్లేఖనం ప్రకారం ఒక అన్సారీ జనాజా తీసుకొని రావడం జరిగింది. ప్రవక్త (సఅసం) గారు సెలవిచ్చారు. మీ మిత్రుని జనాజా మీరు చదవండి. నేను ఆచరించను. ఎందుకంటే అతనిపై అప్పు ఉన్నది. అబూ ఖతాద (రఅ) గారు ఇలా విన్నవించుకున్నారు అతని అప్పు తీర్చడం నా బాధ్యత. ప్రవక్త (సఅసం) గారన్నారు. నీ మాట నిలబెట్టుకుంటావా?" అప్పుడు ప్రవక్త (సఅసం) గారు ఆ అన్సారీ "జనాజా నమాజు ఆచరించారు" (నసయీసహీహ్ 1851)

హజరత్ అబూసఈద్ ఇలా తెలిపారు. దైవప్రవక్తగారి సమక్షానికి ఒక శవం తేబడింది. నమాజ్ జనాజాకై ఆ శవం ఆయన వద్ద ఉంచబడింది. ఆయనిలా ప్రశ్నించారు: ఇతనేదైనా అప్పుచేసి తీర్చకుండానే మరణించాడా? అవును అందరూ జవాబిచ్చారు. అప్పుడు దైవప్రవక్తగారిలా అన్నారు. ఇతనికై నమాజ్ జనాజా మీరే ఆచరించండి. అప్పుడు అలీగారిలా పలికారు. ఓ దైవ

https://teluguislam.net



ప్రవక్తగారూ అతని అప్పు నేను తీరుస్తాను. అప్పుడు దైవప్రవక్తగారు ముందుకు వెళ్ళి ఆ మృతునికై నమాజ్ జనాజా ఆచరించారు. (ఈ హదీస్ షర్హుసున్నహ్‌లో పేర్కొన్నబడింది.)

**224వ అంశం :** ఎవరైనా సజీవులు నిర్జీవులు ఎవరి తరపు నుండియైనా సరే ఇతర వ్యక్తి ఖుర్బానీ చేస్తే (అల్లహ్ పేర జంతువులను బలిఇస్తే) దాని పుణ్యం వారికి తప్పక లభిస్తుంది. మృతుని తరపునుండి ఖుర్బానీ ఇచ్చినా దాని ప్రతిఫలం అతనికి చెందుతుంది.

హజ్రత్ ఆయిషా(ర.అ) మరియు అబూ హురైరా ؓ గారితో ఉల్లేఖించబడింది. ప్రవక్త (సఅసం) ఖుర్బానీ చేయదలచుకున్నప్పుడు ఖసీ చేయబడిన కొమ్ములున్న రెండు లావు మేకపోతులు కొనేవారు. వాటిలో ఒకటిని తన అనుచర సమాజంలో ఉమ్మత్ ఉన్న అల్లాహ్ మరియు ప్రవక్త సాక్ష్యం ఇచ్చేవారి కొరకు రెండవది ముహమ్మద్ (సఅసం) మరియు ముహమ్మద్ వంశం తరపునుండి ఖుర్బానీ ఇచ్చేవారు. (సహిహ్‌ఇబ్నెమాజా 5231)

హజరత్ జాబిర్ ؓ ఇలా తెలిపారు. దైవప్రవక్తగారు బక్రీద్ పండుగరోజున కొమ్ములుగల, తెలుపు నలుపు రంగు గల మంచి బలిసిన రెండు గొఱ్ఱెపోతులను కోశారు. వాటిని కోయటానికి సంసిద్ధులైనప్పుడు ఈ దుఆ పఠించారు. సర్వభూమ్యాకాశాలను సృష్టించిన అల్లాహ్‌వైపు దైవప్రవక్త ఇబ్రాహీంగారి మతాచారం ప్రకారం సంపూర్ణంగా మనో శరీరాల ద్వారా మరలినాను. నేను బహుదైవారాధికుడు కాను. నా నమాజ్ సర్వప్రార్థనలు నా ఖుర్బానీ, నా జీవితం, నా మరణం, సర్వం సర్వలోకాల సత్యపోషకుడైన అల్లాహ్‌కే అంకితం. ఆయనకెవరూ సాటిలేరు. నాకిలాగే ఆదేశమివ్వబడింది. నేను దేవుని విశ్వాసిని మరియు విధేయుడను. ఓ అల్లాహ్! ఈ ఖుర్బానీ పశువు నీవే ప్రసాదించావు మరియు నీకొరకే ఖుర్బానీ చేయబడుచున్నది. ఇది దైవప్రవక్త ముహమ్మద్ మరియు ఆయన మతానుచారుల అందరి తరపునుండి ఖుర్బానీ చేయబడుచున్నది - అల్లాహ్ అందరికంటే గొప్పవాడు. ఇలా పఠించి ఆ గొఱ్ఱెపోతులను కోశారు. (దీన్ని అహ్మద్, అబూదావూద్, ఇబ్నెమాజహ్ దారిమి పేర్కొన్నారు.)

**225వ అంశం :** మరణించిన వాడి మీద హజ్ విధి అయిఉన్న లేక అతను హజ్ చేయ్యాలని మొక్కుకున్న అతని వారసులు హజ్ వెళ్తే మరణించిన వాడికి విధి లేక మొక్కుబడి పూర్తవుతుంది.

**226వ అంశం :** మరణించిన వారి తరపున హజ్‌లేక ఉమ్రా చేస్తే మరణించిన వారికి పున్యం లభిస్తుంది.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ؓ గారి ఉల్లేఖనం ప్రకారం జుహైనా జాతికిచెందిన ఒక మహిళ ప్రవక్త(ﷺ)దగ్గరకు వచ్చి ఈ విధంగా విన్నవించుకుంది. నాతల్లి హజ్ యాత్రకు వెళ్ళాలని మొక్కుకుంది. కానీ హజ్ చేయకుండానే.మరణించింది.నేను ఆమె తరపు నుండి హజ్‌ను చేయవచ్చా అప్పుడు ప్రవక్త(ﷺ)గారు.ఇలా సెలవిచ్చారు. నీ తల్లి తరపు నుండి హజ్ మొక్కుబడిని పూర్తి చెయ్యి (హజ్ పుణ్యం ఆమెకు లభిస్తుంది) ఆమె ఈ విధంగా సమాధాన మిచ్చింది. ఖచ్చితంగా నేను అప్పు తీర్చేదాన్ని అప్పుడు ప్రవక్త గారు (ﷺ) ఈ విధంగా ప్రవచించారు. అల్లాహ్ అప్పు (హజ్‌మొక్కుబడి) తీర్చు ఎందుకంటే అల్లాహ్ అప్పును ఖచ్చితంగా తీర్చాలసిందే.

https://teluguislam.net



## మృతులకు పుణ్యం గలగటానికై సత్కార్యాలు చేయుట ఈ విభాగంలో దైవప్రవక్త గారి సదాచారాలతో మరియు ఆయన అనుచరుల సదచారాలతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు:

1. మృతునికి పుణ్యం చేర్చటానికై మొదటిరోజు మూడవరోజు ఖుల్ ఆచారం, ఏడవరోజు పదవరోజు నలభయ్యోరోజు ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేయటం.
2. ఖుల్ ఆచారంలో సమావేశమయ్యే వారికి బట్టలు పంచి పెట్టటం.
3. మృతునికి పుణ్యం చేర్చటానికై ప్రతి గురువారం నాడు అన్నం తినిపించటం.
4. సంవత్సరం పూర్తియైన తర్వాత భోజనాలు పంచిపెట్టటం.
5. చనిపోవునప్పుడు తన వర్ధంతినాడు అన్నాలు పంచిపెట్టమని, ఖుర్ఆన్ ఖాని చేయించమని ఆదేశించటం.
6. ప్రతిఫలం తీసుకుంటూ లేదా ప్రతిఫలం లేకుండానైనా ఖుర్ఆన్ ఖాని చేయించటం లేదా నఫిల్ నమాజ్ ఆచరింప చేయటం.
7. మరణమాసన్న సమయాన ఖుర్ఆన్ ఖాని లేదా నిరాధార ఆచారాలు నఫిల్ నమాజ్ వగైరాలు చేయించటానికై తన ఆస్తినుండి సొమ్ము ఖర్చు చేయమని ఆదేశించటం.
8. ప్రత్యేకంగా షాబాన్, రజ్జబ్, రంజాన్ మొదలగు సమయాల్లో మృతుని తరపు నుండి ప్రత్యేక దానధర్మాలు చేయటం, భోజనాలు పంచిపెట్టటం.
9. తద్దినం చేయటం, తద్దినం నాడు ఖుర్ఆన్ ఖాని చేయించటం, భోజనాలు, మిఠాయి పంచిపెట్టటం.
10. ఖుర్ఆన్ పఠించి దాని పుణ్యం మృతులకు పంచిపెట్టటం.
11. బిస్మిల్లాహ్ ఖుర్ఆన్ అంటూ పూర్తిచేయటం, పంచవాక్యాల పఠనం శనగలపై డెబ్బైవేలసార్లు కలిమా చదవటం.
12. ఆయతె కరీమా యొక్క ఆచారాన్ని చేయటం - అనగా దుప్పటి పర్చి అందు పిక్కలుంచి వాటిపై లక్షాపాతికవేలసార్లు “బిస్మిల్లాహ్” లేదా “లాఇలాహ ఇల్లల్లాహ్ చదవడం.
13. మృతునికి పుణ్యం చేర్చటానికై “ఖతం” ఇప్పించటం.
14. మృతుని ఖననం చేసిన తర్వాత ఏడు రోజుల వరకు సమాధి వద్దకు వెళ్ళి దాన ధర్మాలు చేయటం. మిఠాయిలు మొదలగునవి పంచి పెట్టటం.
15. నెలాంతం వరకు ఇమాంగారికి అన్నం పంపించటం.
16. మృతుని అభిరుచిగల అన్నం వండి పంచి పెట్టటం.

https://teluguislam.net



# మా ప్రచురణల వివరాలు

1) ఏకదైవారాధన - ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ (ఉర్దూ, ఆంగ్లం, తెలుగు, సింధీ, హిందీ)
2) ఖుర్ఆన్, హదీసుల వెలుగులో ప్రవక్త(స) విధానం ,, (ఉర్దూ, ఆంగ్లం, తెలుగు, హిందీ, సింధీ)
3) పరిశుభ్రతా ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ)
4) నమాజ్ ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు, సింధీ)
5) జనాజా ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ, తెలుగు)
6) దరూద్ శుభాలు ,, (ఉర్దూ, తెలుగు)
7) ప్రార్థనల(దుఆ) పుస్తకం ,, (ఉర్దూ, తెలుగు, సింధీ)
8) జకాత్ ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం)
9) ఉపవాసాల ఆదేశాలు ,, (ఉర్దూ, ఆంగ్లం, సింధీ, తెలుగు)
10) హజ్, ఉమ్రా ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు)
11) నికాహ్ ఆదేశాలు ,, (ఉర్దూ)
12) తలాఖ్ ఆదేశాలు ,, (ఉర్దూ)
13) స్వర్గం సందర్శనం ,, (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
14) నరకం విశేషాలు ,, (ఉర్దూ, తెలుగు)
15) సమాధి సంగతులు ,, (ఉర్దూ, తెలుగు)
16) షిఫాఅత్ ఆదేశాలు ,, (ఉర్దూ, తెలుగు)
17) ఇస్లామియా విశ్వాసాలు - అల్లామా ఇబ్నేతైమియా (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
18) తౌహీద్ ప్రబోధిని - ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
19) ఇస్లాం మూలసూత్రాలు - ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
20) ప్రవక్త విధేయతే పరమావధి - అల్లామా ఇబ్నేబాజ్ (రహ) (ఉర్దూ, తెలుగు, ఆంగ్లం)
21) పరలోకం (ఉర్దూ, తెలుగు)
22) మస్నూన్ నమాజ్ - హెచ్.యం. అబ్దుల్ రవూఫ్ ఉమరి (ఉర్దూ, తెలుగు)

**హదీస్ పబ్లికేషన్స్**
**హైద్రాబాద్**